వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 01, మార్చి 2026 16 పేజీలు

## శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే

## నేషనల్ సైన్స్ డే : వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



16లో



## మేడారం అభివృద్ధికి రెండో మాస్టర్ ప్లాన్ సిద్ధం : మంత్రి సీతక్క

# మహా జాతర విజయానికి సమిష్టి కృషి..

2లో

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

- మిగిలిన పనులు వెంటనే పూర్తి చేయాలి
- అధికారులకు ఆదేశాలు జారీ
- నాణ్యతలో రాజీ పడవద్దని హెచ్చరిక
- 200 సంవత్సరాలు నిలిచేలా నిర్మాణాలు
- జంపన్న వాగుకు శాశ్వత నీటి ప్రణాళిక





ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త. మేడారం మహా జాతర విజయవంతం కావడానికి అందరూ పట్టుదలతో పనిచేయడమే కారణమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మేడారంలో భక్తులకు సౌకర్యాలు కల్పించడం నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. శనివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారానికి హెలికాప్టర్‌లో చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కలను జిల్లా అధికారులు ఘనంగా స్వాగతించారు. అనంతరం మంత్రులు సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు.



2లో

## భూ భారతికాదు

# భూ హారతి..!

### - భూభారతి అవినీతిపై సిట్‌వేయాలి - రైతుల ఉసురు పోసుకుంటున్న సీఎం - మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : ప్రభుత్వం చేస్తున్న స్కాంతో పేదల ప్రజల ఉసురుపోసుకుంటున్నారని, ధరణి మీద అనేక అవాకులు చెవాకులు పేల్చిన కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి తెచ్చారని, రాష్ట్రంలోని 35మండలాల్లో భూ భారతి స్కామ్‌తో భూ భారతి కాస్తా భూ హారతి అయ్యిందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులపట్ల వ్యవహరిస్తున్న పనితీరుపట్ల అసహనం వ్యక్తంచేశారు. రెండుసంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మంత్రులు, ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి అన్నదమ్ముల ఆస్తులు మాత్రం పెరుగుతున్నాయని, రేవంత్‌రెడ్డి ఇసుక, మద్యం, టాక్సులుపెంచి కమీషన్‌లు దండుకుంటున్నారని ఆరోపించారు. ఇందిరమ్మ భరోసా, రాజీవ్ యువవికాసం ఎందుకు అటుకెక్కిందని, వీటి విషయంలో హస్తం చెయ్యి మొండిచెయ్యి అయిపోయిందన్నారు. ఇక ధరణి మీద అనేక అవాకులు చెవాకులు పేల్చిన ప్రభుత్వం భూ భారతి తెచ్చారని, భూ భారతి పేరుతో రాష్ట్రంలో విలువైన భూములు నిషేధిత భూముల జాబితాలో పెట్టి అనేక స్కాములు చేస్తున్నారని ఆరోపించారు.

## ఆమడ దూరంలో ఆరోగ్య కేంద్రం




2లో

- అభివృద్ధిలో కుంటు పడుతున్న విలీన గ్రామం..
- హెల్త్ సెంటర్ భవనం కూడా లేకపోవడం బాధాకరం
- ప్రతీ నెల చికిత్స కోసం అంబేద్కర్ భవనమే దిక్కు
- అత్యవసర చికిత్సకోసం ఆమడ దూరం వెళ్ళాల్సిందే..
- గర్భిణీ స్త్రీలకు,పిల్లలకు అందని ద్రాక్షగా వైద్య సేవలు..
- ఆపదొస్తే బాధితులకు ప్రైవేటు ఆసుపత్రులే శరణ్యం..
- పాలకులు అధికారుల నిర్లక్ష్యంతో పేదలపై ఆర్థిక భారం..

వరంగల్ సిటి ప్రభాతవార్త : తెలంగాణ సిద్ధించిన తర్వాత ప్రజలకు ఆరోగ్య పరమైన సమస్యలు తీరి, ఆర్థిక పరంగా అభివృద్ధి చెందుతారని ఆశించిన స్థాయిలో సామాన్యులు నోచుకోవడం లేదు. గ్రేటర్ వరంగల్ లోని 17,43 డివిజన్ కేంద్రాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో లేకపోవడం అందుకు నిదర్శనం అన్నారు.



## మహా జాతర విజయానికి సమిష్టి కృషి

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

మిగిలిన పనులు వెంటనే పూర్తి చేయాలి

అధికారులకు ఆదేశాలు జారీ

నాణ్యతలో రాజీ పడవద్దని హెచ్చరిక

200 సంవత్సరాలు నిలిచేలా నిర్మాణాలు

జంపన్న వాగుకు శాశ్వత నీటి ప్రణాళిక

మేడారం అభివృద్ధికి రెండో మాస్టర్ ప్లాన్ సిద్ధం : మంత్రి సీతక్క

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త. మేడారం మహా జాతర విజయవంతం కావడానికి అందరూ పట్టుదలతో పనిచేయడమే కారణమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మేడారంలో భక్తులకు సౌకర్యాలు కల్పించడం నిరంతర ప్రక్రియ అని పేర్కొన్నారు. శనివారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారానికి హెలికాప్టర్‌లో చేరుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో పాటు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కలను జిల్లా అధికారులు ఘనంగా స్వాగతించారు. అనంతరం మంత్రులు సమ్మక్క-సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు.

### 200 సంవత్సరాలు నిలిచేలా నిర్మాణాలు

మంత్రులు ఆలయ ప్రాంగణంలో చేపట్టిన రాతి నిర్మాణాలు, గద్దెల ప్రాంతం, ప్రహరీ గోడలు, ప్రధాన ద్వారం, డ్రైనేజీ వ్యవస్థ, మీడియా టవర్, ఫ్లోరింగ్ తదితర పనులను కూలంకషంగా పరిశీలించారు. జంపన్న వాగు, హరిత, చిలకలగుట్ట, ఆర్టీసీ జంక్షన్ ప్రాంతాలను కూడా పరిశీలించారు. హరిత హోటల్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖల వారీగా పనుల పురోగతిని అధికారులు వివరించారు. మంత్రి మాట్లాడుతూ జాతరకు ముందే 95 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన ఐదు శాతం పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. చేపట్టిన నిర్మాణాలు 200 సంవత్సరాలు నిలిచేలా నాణ్యతతో చేపట్టినట్లు తెలిపారు.



భక్తులకు నిరంతర సౌకర్యాలు

మేడారం ప్రాంతానికి నిత్యం భక్తులు చేరుకుంటున్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు కొనసాగించాలని మంత్రి సూచించారు. ముఖ్యంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. జాతర విజయవంతానికి ప్రభుత్వం రూ.251 కోట్లు కేటాయించిందని, ప్రధాన ద్వారం, గద్దెల ప్రాంతం చరిత్రలో నిలిచేలా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. త్రాగునీరు, నివాస వసతులు కల్పించడం ద్వారా భక్తులకు ఇబ్బందులు లేకుండా చేశామని అధికారులను అభినందించారు.

### జంపన్న వాగుకు శాశ్వత నీటి ప్రణాళిక.

జంపన్న వాగులో నిరంతరం నీరు ప్రవహించేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు. రహదారుల ఇరువైపులా మొక్కలు నాటాలని ఆదేశించారు. భక్తులు అధికంగా వచ్చే ప్రాంతాల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, మౌలిక వసతులు శాశ్వతంగా కల్పించాలని సూచించారు. ఆలయ ఫ్లోరింగ్, డ్రైనేజీ వంటి చిన్నపాటి లోపాలను వెంటనే సరిచేయాలని ఆదేశించారు.

### మేడారం అభివృద్ధికి రెండో మాస్టర్ ప్లాన్ సిద్ధం.

మంత్రి సీతక్క మాట్లాడుతూ జాతర అనంతరం అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించడం ఇదే మొదటిసారి అని తెలిపారు. మిగిలిన పనులను బాధ్యతగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. మేడారం అభివృద్ధికి రెండో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని, చెరువుల అభివృద్ధి, గెస్ట్ హౌస్, మీడియా భవనం వంటి నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు. వనదేవతల సన్నిధిలో కోటిన్నర మంది భక్తుల సందడి. మహా జాతరకు సుమారు 1.55 కోట్ల మంది భక్తులు హాజరైనట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఆలయ పునర్నిర్మాణం భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా చేపట్టినట్లు చెప్పారు. జంపన్న వాగులో ఏడాది పొడవునా నీరు ఉండేలా గోదావరి జలాలను మళ్లించే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

### బాసర నుంచి భద్రాచలం వరకు అభివృద్ధి.

గోదావరి పరివాహక ప్రాంతంలోని దేవాలయాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని మంత్రి తెలిపారు. బాసర నుంచి భద్రాచలం వరకు ఆలయాలను సమగ్రంగా అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమడ దూరంలో

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

అభివృద్ధిలో కుంటు పడుతున్న విలీన గ్రామం..

హెల్త్ సెంటర్ భవనం కూడా లేకపోవడం బాధాకరం

ప్రతీ నెల చికిత్స కోసం అంబేద్కర్ భవనమే దిక్కు

అత్యవసర చికిత్స కోసం ఆమడ దూరం వెళ్ళాల్సిందే..

గర్భిణీ స్త్రీలకు,పిల్లలకు అందని ద్రాక్షగా వైద్య సేవలు..

ఆపదొస్తే బాధితులకు ప్రైవేటు ఆసుపత్రులే శరణ్యం..

పాలకులు అధికారుల నిర్లక్ష్యంతో పేదలపై ఆర్థిక భారం..

వరంగల్ సిటి ప్రభాతవార్త : తెలంగాణ సిద్ధించిన తర్వాత ప్రజలకు ఆరోగ్య పరమైన సమస్యలు తీరి, ఆర్థిక పరంగా అభివృద్ధి చెందుతారని ఆశించిన స్థాయిలో సామాన్యులు నోచుకోవడం లేదు. గ్రేటర్ వరంగల్ లోని 17,43 డివిజన్ కేంద్రాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో లేకపోవడం అందుకు నిదర్శనం అన్నారు. దాని వలన 24గంటల వైద్యం, అత్యవసర,మెరుగైన చికిత్స సేవలు అందడం లేదని డివిజన్ కేంద్రాల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఉప కేంద్రాలతోనే దాదాపు 15 నుంచి 20 గ్రామాలకు అరకొర వైద్య సేవలతో సరిపెడుతున్నారని మండిపడుతున్నారు. ప్రజలకు అందించాల్సిన 24గంటల వైద్య సేవలకు మామూనూరు, బొల్లి కుంట ప్రాంతాలకు 15నుంచి 20 కిలో మీటర్ల దూరంలో పైడిపెల్లి కేంద్రంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడంతో ఆరోగ్య పరమైన సమస్యలు డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రజలు మెరుగైన 24 గంటల చికిత్స సేవలకు నోచుకోవడం లేదని, డివిజన్ కేంద్రంలోని గ్రామాలను ఉప కేంద్రలతో నెట్టుకొస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మామునూరు గ్రామంలో ఉన్న ఉప కేంద్రానికి సొంత భవనం లేక నెల నెలా భవనం అద్దుక్కొని ఆరోగ్య సేవలు కొనసాగిస్తున్నారు. గ్రేటర్ లో విలీనం చెందిన తర్వాత అభివృద్ధి చెందుతుందని భావించిన మామునూరు ప్రాంత ప్రజలకు




ఆరోగ్య సమస్యల పరిష్కారానికి సరైన వెసులుబాటు లేక పడకేస్తుందని నిరాశ చెందుతున్నారు. గతంలో 17,43 లో డివిజన్ లోని మామునూరు, తిమ్మాపూర్,అల్లి పూర్, పెన్షన్ పూర్,లక్ష్మి పురం, బొల్లికుంట, వసంతపూర్, గాడిపెల్లి, దూపకుంట, స్తంభం పెల్లి, ఆదర్శనగర్, జానీ పీరీలు, ఆమ్లెట్ గ్రామాలు, కాలనీలతో కలిపి మొత్తం 15నుంచి 20 గ్రామాలకు కొండపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా అరకొర సేవలతో సరిపెట్టారు. ఇప్పుడు పైడిపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంగా మళ్ళీ అదే పరిస్థితులను కొనసాగిస్తున్నారు. దీనితో మామునూరు, దాని చుట్టు ప్రక్కల గ్రామాలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అందనంత దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ కేంద్రంలో మామునూరు ఉప కేంద్రానికి కనీసం సొంత భవనంలేని విషయాన్ని గతంలో పలువురు అధికారులకు తెలియపరచిన ఫలితం లేదని వ్యక్త పరిచారు. నెలనెల అంబెడ్కర్ కమ్యూనిటి భవనం దిక్కుగా చేసుకొని వైద్య సేవలు అందిస్తున్నారు. ఒక వేళ ఆ భవనం లేకుంటే ప్రజలకు, గర్భిణీలకు, చిన్న పిల్లలకు కనీస సౌకర్యాలతో కూడిన వైద్యం ఎక్కడ అందించునో అని ప్రశ్నిస్తున్నారు. ప్రజలు మెరుగైన చికిత్సకు మామునూరు ఆ చుట్టు ప్రాంతాలు నోచుకోవడం లేదని నిరాశ చెందుతున్నారు. 24గంటల వైద్య సదుపాయాలు ప్రభుత్వం కల్పించలేక పోవడంతో, అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులే గర్భిణీలకు, కాన్పులకు, చిన్న పిల్లలకు శరణ్యం మవుతున్నాయి. దాని వలన ప్రజలు ఆర్థిక భారాలకు గురౌతున్నారు. దీనితో పేదలు మరింత దుర్భర జీవితాల్లోకి నెట్టి వేసినట్టుగా వైద్య శాఖ తీరు కనిపిస్తున్నాయి. అందుకు అనుగుణంగా పైడిపెల్లి కేంద్రంగా కాకుండా మామునూరు దాని చుట్టూ ఉన్న గ్రామాలను కలిపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## ప్రతి కేసును నాణ్యమైన దర్యాప్తుతో పూర్తి చేయాలి...

విసిబుల్ పోలిసింగ్‌తో నేరాల నియంత్రణ..

విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు..

నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ఎస్పీ సిరిశెట్టి

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో శనివారం నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ, మిస్సింగ్ కేసుల వివరాలను సమగ్రంగా సమీక్షించారు. ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరగాలని, బాధితులకు న్యాయం అందించడంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని స్పష్టం చేశారు. అత్యాచార, పోక్సో కేసులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసి నింది తులను కోర్టు ముందు నిలపాలని ఆదేశించారు. జిల్లాలో లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేసి అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలని, సీసీ కెమెరాల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విధుల్లో అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని, సమయానుకూలంగా స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

## భూ భారతి భూ హారతి అయ్యింది..!

మొదటిపేజీ తరువాయి

పేలని బాంబుల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మంత్రిశాఖలో నిషేధిత భూముల జాబితా ఒక కోటి ఎకరాలకు చేరిందని ఆరోపించారు. ప్రజలకు తెలియాలంటే ఇది ఆన్‌లైన్‌లో పెట్టడంలేదన్నారు. కాగా, భూభారతిలోని అవినీతిని జనగామ జర్నలిస్ట్ మిత్రులు బయటపెట్టారని వెల్లడించారు. ఐతే భూ భారతి పోర్టల్ ఎడిట్‌చేసే అవకాశం ఒక ఆర్డీవో, ఎమ్మార్వోలకు మాత్రమే ఉంటుంది కానీ ఒక ఆపరేటర్ ఇలా ఎలా చేస్తాడని సందేహాన్ని వ్యక్తంచేశారు. రాష్ట్రంలో 35మండలాల్లో ఈ భూభారతి స్కామ్ జరిగిందని, బీఆర్ఎస్ నాయకులపై సిట్‌లు, సీఐడీలు వేస్తారు కానీ భూ భారతిలో జరిగిన అవినీతిపై ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. 35మందిపై కేసుపెట్టి కేసును నీరుగార్చారన్నారు. భూ భారతి స్కామ్‌లో అనేకమంది అధికారులు, నాయకులు ఉన్నారని, దీనిపై మంత్రిని సిట్‌వేయాలని డిమాండ్‌చేస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు గండిపడితే సీఎం ఎందుకు రివ్యూ చేయలేదన్నారు. ఎందుకు పొంగులేటి అంటే ముఖ్యమంత్రికి భయమా అని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అందాల పోటీలు పెట్టడానికి, ఫ్యూచర్ సిటీలో వేలకోట్లు పెట్టడానికి డబ్బులు ఉంటాయి కానీ రైతులకు ఇవ్వడానికి మాత్రం డబ్బులు ఉండవా అని ప్రశ్నించారు. సీఎం రైతుబంధు ఇవ్వకుండా రైతుల ఉసురుపోసుకుంటున్నాడని, 8లక్షల 92వేలమంది సాదాబైనామాకు దరఖాస్తు చేస్తే ఒక్కరికి కూడా చేయలేదన్నారు. కేసీఆర్ హయాంలో రెండు పంటలకు నీళ్లు ఇచ్చాడని, మీరు మూడు పంటలకు ఇవ్వాలి కానీ ఒక్కపంటకు కూడా ఇవ్వడంలేదని, కాంగ్రెస్ వచ్చినప్పటి నుంచి ఐదు రైతుబంధులకు రెండు ఇచ్చి మూడు ఎగనామం పెట్టాడన్నారు. నాట్లకు కేసీఆర్ రైతు బంధు వేస్తే సీఎం రేవంత్‌రెడ్డి మాత్రం ఓట్లకు మాత్రమే ఇస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతిపై సిట్‌వేయాలని, సాదా బైనమాపై పెట్టిన అఫిడవిట్ ఆంక్షలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

## రైతులకు ఇచ్చిన నోటీసులు వెంటనే వెనక్కితీసుకోవాలి..:

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా హరీష్ అన్న ముందుంటారని, వరంగల్‌కు మూడుసార్లు వచ్చారని, దేవాదుల ప్రాజెక్టు విషయంలో మొద్దునిద్ర పోతున్న ప్రభుత్వాన్ని నిద్రలేపింది హరీష్ అన్న అని, దానికి అనుగుణంగానే సీఎం దేవాదులకు రావడం జరిగిందన్నారు. ధరణిని బంగాళఖాతంలో వేస్తాం అనిచెప్పి భూ భారతి తీసుకుని వచ్చి మీ సేవా నిర్వాహకులు, అధికారులతో కుమ్మక్కై రెండేళ్లుగా అవినీతి జరిపారని ఆరోపించారు. తూతూ మంత్రంగా కేసులు చేశారని, జనగామ ఎమ్మార్వో దరఖాస్తుపై మొట్టమొదటి ఎఫ్ఐఆర్ చేశారు కానీ చర్యలు ఏవీ అన్నారు. రైతులకు డబ్బులు కట్టాలని నోటీసులు ఇచ్చారని, వారిని ఇక్కడికి తీసుకవస్తాం అంటే ప్రభుత్వం వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కిందిస్థాయి అధికారి నుంచి మంత్రివరకు అవినీతి జరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారని, భూభారతిని వెంటనే రద్దుచేయాలని, అదేవిధంగా రైతులకు ఇచ్చిన నోటీసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌చేశారు. సమావేశంలో స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెఎస్ఆర్ పాఠశాలలో సైన్స్ డే సంబరాలు

నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రముఖ పాఠశాలలో సివి రామన్ జన్మదిన పురస్కరించుకొని ఘనంగా సైన్స్ డే సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మీరామానంద్ విచ్చేసి విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన రకరకాల నమూనాలను చూసి వాటి పనితీరును అడిగి తెలుసుకుని అభినందించారు. అందులో ముఖ్యంగా అందులు ఉపయోగించే ఎలక్ట్రానిక్ పరికరం అమర్చిన చేతి కర్ర యొక్క పనితీరును చూసి అది తయారు చేసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. తదనంతరం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారు ప్రసంగిస్తూ సి.వి.రామన్ గారు సైన్స్ లో చేసిన పరిశోధనల గొప్పతనం ఆవిష్కరణల గూర్చి ప్రసంగించడం జరిగింది అలాగే పాఠశాల చైర్మన్ నరహరి రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ సివి రామన్ జీవిత చరిత్రను తెలియజేస్తూ ఇలాంటి మహానుభావులను ఆదర్శంగా తీసుకొని సైన్స్ లో కొత్త కొత్త ఆవిష్కరణలు చేసి దేశానికి సేవ చేయాలని విద్యార్థిని విద్యార్థులకు ప్రేరణ కలిగించారు అలాగే పట్టణంలోని ప్రముఖ జనరల్ ఫిజీషియన్ బండి సుమన్ మాట్లాడుతూ నిత్యజీవితంలో సైన్స్ ఆవశ్యకతను తెలియజేశారు. తదనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల చైర్మన్ నర రాజేందర్ రెడ్డి, క రెస్పాండెంట్ నరహరి స్వాతి రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ రాకేష్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా సైన్స్ డే వేడుకలు



చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీవిరామన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రతీ యేట సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా స్థానిక సిద్దార్థ గురుకుల విద్యాలయంలో సీవీరామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్‌రెడ్డి, గురుకులం కరస్పాండెంట్‌లు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం కర్ణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు దామెర గణేష్, బొజ్జ విజయ్, వైనాల రాజు, నామాల సృజన, మేడి రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

-ఉప్పరపల్లిలో....

కాగా మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని హెచ్ఎం జయ అధ్యక్షతన సైన్స్ ఉపాధ్యాయులు రాగి శశిధర్, పిన్నింటి బాలాజీరావు, గజవెల్లి సుందర్‌ల ఆధ్వర్యంలో వివిధ రకాల శాస్త్రీయ పోటీలు, ప్రదర్శనలు నిర్వహించారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఉట్టిపడేలా రూపొందించిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. నిత జీవితంలో సైన్స్‌కు ఎంత ప్రాధాన్యత ఉందో వారు వివరించారు. అనంతరం ఈ పోటీల్లో నిలిచిన విజేతలకు బహుమతులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

-బోజర్వులో...

అలాగే మండలంలోని బోజర్వు ప్రభుత్వ పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం ఎర్ర రవీందర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పరమేశ్వర్, రమేష్, రాజు, వెంకటేశ్వర్లు, విజేందర్, శ్వేతశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గురుకులాన్ని సందర్శించిన తనిఖీ బృందం

చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



చెన్నారావుపేటలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని జిల్లా ప్యానల్ ఇన్‌స్పెక్షన్ తనిఖీ బృందం శనివారం సందర్శించారు. నోడల్ అధికారి గాయపు లింగారెడ్డి ఆధ్వర్యంలో రెండు బృందాలుగా విడిపోయి తనిఖీలు కొనసాగించారు. రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. తరగతి గదిల్లోకి వెల్లి ఉపాధ్యాయినీల బోధల సరళి ఎలా ఉందో తెలుసుకున్నారు. అలాగే విద్య, విజ్ఞానం అభ్యాసన సమార్థ్యం వంటి అంశాలను విద్యార్థులతో మాట్లాడారు. లెర్నింగ్ ఇంప్రూమెంట్ కంటిన్యూ కంప్రహెన్సివ్ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తున్నారో తెలుసుకున్నారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులు ఎలా సిద్దం అవుతున్నారో తెలుసుకొని వారికి పలు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి, బృందం సభ్యులు కే.ఆనందమోహన్‌రావు, శ్రీనివాసరావు, రామసంతోష్, డా. భాస్కర్, మంద రాజు, నాగార్జున రావు, సంపత్, ఉన్నారు.

## మాంటిస్సోరీలో వైభవంగా జాతీయ సైన్స్ డే

నెక్కొండ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని మాంటిస్సోరి హైస్కూల్లో శనివారం జాతీయ సైన్స్ డే వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. ఆధునిక యుగంలో శాస్త్ర విజ్ఞానం మానవ జీవితాన్ని అన్ని రంగాల్లో ప్రభావితం చేస్తూ జీవన విధానాన్నే మార్చిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్త మధుకర్ రెడ్డి పేర్కొన్నారు. పోటీ కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులు అందజేశారు. కరస్పాండెంట్ తాటిపర్తి అంజన్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశంలో శాస్త్ర విజ్ఞానం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడానికి సి.వి. రామన్ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. విద్యుత్, సమాచార సాంకేతికత, వైద్య రంగం, అంతరిక్ష పరిశోధనల వంటి కీలక రంగాలన్నీ శాస్త్ర విజ్ఞానం ఫలితాలేనని తెలిపారు. శాస్త్రం ప్రశ్నించే మనస్తత్వాన్ని పెంపొందించి, తార్కిక ఆలోచనలకు దోహదపడుతుందని అన్నారు. సమాజ ప్రయోజనాల కోసం వినియోగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. శాస్త్రం ఉన్నచోటే ప్రగతి, శాస్త్రం ఉన్నచోటే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరీ డాక్టర్ ఆర్. ఆనంద రావు, సీనియర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ వేడుకలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలంలోని కోనాపురం గ్రామంలోని గుట్టపై ఉన్నటువంటి శ్రీ నర్సింహస్వామి కళ్యాణ వేడుకలు శుక్రవారం రాత్రి కన్నుల పండుగగా జరిగాయి. ఆలయం 12వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నర్సింహస్వామి, చెంచులక్ష్మి, ఆదిలక్ష్మీల కళ్యాణ మహోత్సవం కడు రమణీయంగా కొనసాగింది. ఆలయ అర్చకులు కశివోజ్జులు శివకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి కోనాపురం, కాల్‌నాయక్‌తండాల గ్రామాల సర్పంచ్‌లు మైదం రాకేష్ హారతి, లావుడ్య తిరుపతి మమత దంపతులు స్వామివారికి తలంబ్రాలు పట్టు వస్త్రాలు సమర్పించారు. ముందుగా ఆలయంపైకి ఊరేగింపుగా తరళి వెళ్లారు. డప్పు చప్పుళ్ల బ్యాండు మేళాలతో ఆలయ ప్రాంగణం పండుగ వాతావరణం నెలకొంది. కళ్యాణ వేడుకలకు వివిధ గ్రామాల నుండి భక్తులు తరళి వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. కాగా ఆయా గ్రామాల గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు, సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## నిబంధనలను పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనలను పాటించని ఉపాధ్యాయులపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని ఏబిఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముందు నిరసన చేపట్టారు ఉదయం7:55 నుండి 9 గంటల వరకు సాయంత్రం4:15నుండి 5:15 వరకు ప్రతిరోజు 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ దానికి భిన్నంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు వ్యవహరించడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వంతోపాటు జిల్లా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంచాలని చెప్పినప్పటికీ ఆ ఆదేశాలను పక్కనపెట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉపాధ్యాయులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వీరి వెంట ప్రశాంత్, ప్రమోద్, తేజ, శివా పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కారు ఢీకొని బైకర్ మృతి,మహిళకు తీవ్ర గాయాలు.

మల్లంపల్లి, ప్రభాతవార్త:



ములుగు జిల్లా మల్లంపల్లి మండలం మహ్మద్ గౌస్‌పల్లి సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మహ్మద్ గౌస్ పల్లి వద్ద బైక్‌పై వెళ్తున్న వారిని ఎదురుగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నందిగామ గ్రామం కు చెందిన పోరిక బాలు (45) అక్కడికక్కడే మృతి చెందాడు. అదే ప్రమాదంలో ఆయనతో పాటు బైక్‌పై ప్రయాణిస్తున్న పోరిక సునీత (42) తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ ఘటన స్థలానికి చేరుకుని గాయపడిన సునీతను ఎంజీఎం హాస్పిటల్ కు తరలించారు. ప్రస్తుతం ఆమెకు అక్కడ చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి కారణమైన కారు వివరాలను గుర్తించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ ఘటనతో పోరిక బాలు స్వగ్రామమైన నందిగామలో విషాద వాతావరణం నెలకొంది.

## పాపయ్యపేటలో స్వయంపాలన దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులుగా ఒకరోజు వ్యవహరించి పాటాలు బోదించడం ఎంతగానో ఆకట్టుకుంది. హెచ్ఎంగా ఈశ్వర్, డీఈవోగా మోక్షానంద్‌తో పాటు వివిధ సబ్జెక్టులకు ఉపాధ్యాయులుగా విద్యార్థులు వ్యవహరించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా నిర్వహించిన విధుల పట్ల వారు సంతృప్తిని వ్యక్తం చేశారు. వృత్తిలో ఉన్నటువంటి ఆప్యాయతను, పనిపట్ల నిబద్దతత వంటి వాటిని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రభాకర్‌రావు, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, వెంకటరమణారావు, హరి, బిక్షపతి, శ్రీనివాస్, షాహేదా, మధుబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు రాము పాల్గొన్నారు.

## ఈర్యతండాలో వీదిలైట్ల ఏర్పాటు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్యతండాలో శనివారం వీదిలైట్లను ఏర్పాటు చేశారు. తండాలో గత కొద్ది రోజులుగా పలు చోట్ల వీది లైట్లు వెలగకుండా పోయాయి. దీంతో గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్యరెడ్డి ఆధ్వర్యంలో వార్డు సభ్యుడు మూడు రమేష్‌నాయక్ సమక్షంలో వీదిలైట్లను ఏర్పాటు చేయించారు. రానున్న రోజుల్లో తండాలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది భూక్య లింగం నాయక్, మంగ సాంబయ్య, కిట్టు స్థానికులు, గుగులోతు పీరమ్మ, దరంసోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అధ్యక్షుడిని పరామర్శించిన టీపీసీసీ సభ్యులు

నెక్కొండ,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త

ఇటీవల ప్రమాదవశాత్తు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ కాలుకీ గాయం కాగా వారిని టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి పరామర్శించారు.ఈ పరామర్శలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్న కేశవులు, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి, సుధాకర్ రెడ్డి,కోశాధికారి కొల్లి సుబ్బారెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి, రవీందర్ రెడ్డి,ఆంధ్ర జ్యోతి సీనియర్ పత్రిక విలేకరి గిరగానిశ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, కొత్తపల్లి రత్నం, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ, వార్డ్ సభ్యులు మధుకర్ రెడ్డి, తొపనపల్లి కాంగ్రెస్ నాయకులు జానీ, వర్రే సూరయ్య, బండారు రమేష్, కక్కెర్ల రాజు, ఎస్కె పాషా తదితరులు పాల్గొన్నారు.




# మహదేవపూర్‌ను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

## సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్

**మహదేవపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష   ్యమని స్థానిక సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్ అన్నారు. శనివారం ఆమె గ్రామంలోని 7వ వార్డులో పర్యటించి, స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

**ప్రజల చెంతకే పాలన.. సమస్యల పరిష్కారమే ప్రథమ లక్ష   ్యం...**

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వార్డు వార్డునా పర్యటించి ప్రజల కష్టసుఖాలను



తెలుసుకోవడం, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించడం తన మొదటి బాధ్యత అని పేర్కొన్నారు. తాగునీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో కొత్తగా బోర్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా, అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, ఇప్పటికే నిర్మాణం అవుతున్న ఇళ్లను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట...**

గ్రామంలో ఎక్కడా రోడ్ల సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో, అవసరమైన చోట సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు సర్పంచ్ తెలిపారు. గత 15 రోజులుగా జేసీబీ సహాయంతో గ్రామంలోని ప్రతి వీధిలో మురికి కాలువలను శుభ్రం చేయిస్తున్నామని, పారిశుధ్య పనులను తానే స్వయంగా దగ్గరుండి పర్యవేక్షి   స్తున్నానని ఆమె వివరించారు. సర్పంచ్ వెంట ఉపసర్పంచ్ శ్రీజ సంతోష్, వార్డు సభ్యులు గడ్డం స్వామి, చీర్లవంచ చంద్రశేఖర్, అస్రార్ ఖురేషి, నల్ల బుగ్గ సమ్మయ్య మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ముద్దులపల్లిలో ప్రజా సమస్య పరిష్కారం

## చేతిపంపుకు మరమ్మతులు

## మూడవ వార్డులో నీటి కష్టాలు తీర్చిన ఉప సర్పంచ్ పాడి రమేష్

**కాటారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



గ్రామాల్లోని మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ముద్దులపల్లి గ్రామ పంచాయతీ పాలకవర్గం చురుగ్గా వ్యవహరిస్తోంది. మండల పరిధిలోని ముద్దులపల్లి గ్రామపంచాయతీ మూడవ వార్డులో గత కొంతకాలంగా నిరుపయోగంగా ఉన్న చేతిపంపును శనివారం ఉప సర్పంచ్ పాడి రమేష్ ఆధ్వర్యంలో మరమ్మతులు చేయించారు. వివరాల్లోకి వెళ్తే..మూడవ వార్డులోని ప్రధాన కూడలి వద్ద ఉన్న చేతిపంపు చెడిపోవడంతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు ఉప సర్పంచ్ దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై తక్షణమే స్పందించిన ఉప సర్పంచ్ పాడి రమేష్, పంచాయతీ నిధులతో నిపుణులైన మెకానిక్‌లను పిలిపించి చేతిపంపును పునరుద్ధరించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ...గ్రామ ప్రజలకు తాగునీటి ఎద్దడి కలగకుండా చూడటమే తమ ప్రాధాన్యత అని, ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, వార్డు సభ్యులు మరియు స్థానిక గ్రామస్థులు రాజయ్య, మల్లయ్య, భీమయ్య, స్వామి తదితరులు పాల్గొన్నారు. సమస్యను వేగంగా పరిష్కరించినందుకు వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఉప సర్పంచ్‌కు మరియు పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంకుసాపూర్ గ్రామంలో ఘనంగా ఇఫ్తార్ విందు

## మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన వేడుక

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన సర్పంచ్ సోదరి కల్పన దేవయ్య

**కాటారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



కాటారం మండలం అంకుసాపూర్ గ్రామంలో రంజాన్ మాస పవిత్రతను చాటుతూ మత సామరస్య వేడుక ఘనంగా జరిగింది. గ్రామ మసీదులో స్థానిక సర్పంచ్ సోదరి కల్పన దేవయ్య, ఉప సర్పంచ్ కర్కా ఉమాశంకర్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ మాసం క్రమశిక్షణకు, దాతృత్వానికి నిలువుటద్దమని ఈ సందర్భంగా నిర్వాహకులు పేర్కొన్నారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులందరికీ వారు స్వయంగా పలహారాలు, పండ్లు అందజేశారు. గ్రామంలోని హిందూ ముస్లింలు సోదరభావంతో కలిసి ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షి   ంచారు. ముస్లిం పెద్దలు మాట్లాడుతూ.. పవిత్ర మాసంలో తమకు విందు ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, మసీదు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# నాగేపల్లిలో పౌర హక్కుల దినోత్సవం విజయవంతం

**మహదేవపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**




శనివారం ఉదయం 11.00 గంటలకు నాగేపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం షెడ్యూల్డ్ తెగలు, కులాలపై గ్రామంలో ఎలాంటి అంటరానితనం, అస్పృశ్యత లేదా వివక్షత ఉంటే వాటి గురించి చర్చించి, నిర్మూలణకు చట్టపరమైన చర్యలు తీసుకోవాలనే అవగాహన కల్పించడానికి నిర్వహించబడింది. కార్యక్రమంలో ప్రధాన అతిథిగా నాయబ్ తహసీల్దార్ మొహమ్మద్ యూసఫ్ పాల్గొన్నారు. గిర్దావర్ రఘు, జూనియర్ అసిస్టెంట్ బాలరాజు, గ్రామ పాలన అధికారి రఘుపతి, నాగేపల్లి సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతి కార్యదర్శి, సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారి, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు భారీగా హాజరయ్యారు. నాయబ్ తహసీల్దార్ మొహమ్మద్ యూసఫ్ మాట్లాడుతూ..పౌర హక్కుల రక్షణకు అందరూ కట్టుబడి ఉండాలని, వివక్షత గుర్తించబడితే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమం ద్వారా చట్టాల గురించి మరింత అవగాహన పొందారు.

# కాళేశ్వరంలో ఘనంగా శివరాత్రి 16 రోజుల పండుగ

## -రేపు స్వామివారి కళ్యాణ మహోత్సవం

**మహాదేవపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించే 16 రోజుల పండుగ వేడుకలకు ముహూర్తం ఖరారైంది. మహాశివరాత్రి ముగిసి 16 రోజులు పూర్తవుతున్న సందర్భంగా, వచ్చే సోమవారం (మార్చి 2, 2026) నాడు ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈఓ) శనివారం ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10:30 గంటలకు ఆలయ ప్రాంగణంలో ప్రధాన ఉత్సవ మూర్తులైన శ్రీ శుభానంద దేవి సమేత ముక్తీశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. లోక కల్యాణార్థం నిర్వహించే ఈ వేడుకలో అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించనున్నారు. ఈ 16 రోజుల పండుగ ముగింపు వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, స్వామివారి కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు.

# అనారోగ్యంతో ఉన్న కార్యకర్త కుటుంబ సభ్యురాలిని పరామర్శించిన పుట్ట మధూకర్

## మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచన

**కాటారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శనివారం హన్మకొండలోని అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ ఆసుపత్రిని సందర్శించారు. కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన జక్కుల లక్ష్మీ   ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఈ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న పుట్ట మధూకర్ నేరుగా ఆసుపత్రికి చేరుకుని, లక్ష్మీ   ్మని పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. అనంతరం చికిత్స అందిస్తున్న వైద్యులతో మాట్లాడి, ఆమెకు అందుతున్న వైద్య సేవలను సమీక్షి   ంచారు. బాధితురాలికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా, అత్యుత్తమ మరియు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన వైద్యులను కోరారు. ఈ పరామర్శలో పుట్ట మధూకర్ వెంట స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలికల పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

**మహదేవపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పిహెచ్ఎస్ మహదేవపూర్ బాలికల పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమం విద్యార్థినులలో శాస్త్రీయ ఆసక్తిని పెంపొందించేందుకు నిర్వహించబడింది. సైన్స్ ఉపాధ్యాయులు మడక మధు, జి. శ్రీనివాస్ వసుదప్రియ, లీలారాణి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. విద్యార్థినులకు క్విజ్, రంగోలి, డ్రాయింగ్, ఉపన్యాస పోటీలు ఏర్పాటు చేసి, గెలుపొందినవారికి బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... దైనందిన జీవితంలో సైన్స్ పాత్ర ఎనలేనిదని తెలిపారు. విద్యార్థినీలు శాస్త్రీయ దృక్పథంతో ఎదిగి దేశాభివృద్ధికి తోడ్పడాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరిక



నల్లబెల్లి,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముగ్గురు వార్డు సభ్యులు బిజెపి మండల అధ్యక్షుడు తడక వినయ్ గౌడ్ అధ్యక్షతన రంగాపూర్ గ్రామ సర్పంచ్ ఒరుగంటి మాధురి రాజు ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో శనివారం చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రెండవ వార్డు సభ్యుడు రాపర్తి రాజు,నాలుగో వార్డు సభ్యులు మచ్చిక నరసింహస్వామి, ఏడవ వార్డు సభ్యుడు బలభద్ర రాజులు ఉన్నట్లు వారు తెలిపారు. దేశంలో సుస్థిర ప్రభుత్వం సమర్థ పాలన కేవలం భారతీయ జనతా పార్టీతోనే అదేవిధంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ద్వారానే లభిస్తుందని గ్రహించిన వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు బిజెపిలో చేరుతున్నారని రాణా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్,జిల్లా నాయకులు వల్ల పర్వతాలు, ఓబీసీ మోర్చా మండల నాయకులు ముల్క రాజేష్, యువమోర్చా నాయకులు తిమ్మాపురం శివ రాపర్తి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్‌పై పట్టు సాధించాలి

నల్లబెల్లి,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



విద్యార్థులు సైన్స్ పై ఎప్పటికప్పుడు పట్టు సాధించాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు సబ్జెక్టు ఉపాధ్యాయులు సూచించారు.శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా సైన్స్ డేను నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు ప్రయోగాత్మకంగా తయారు చేసిన వివిధ పరికరాలు పలువురిని ఆకర్షించాయి.మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో స్ఫూర్తి ప్రోగ్రాం లైఫ్ స్కిల్స్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ చంద్రకళ మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల భాష పై పట్టు సాధించి డెవలప్మెంట్ చేసుకోవాలని ఆమె సూచించారు. రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో కష్టపడి ఇష్టంగా చదువుకొని ఎలాంటి వర్రీలకు లోను కాకుండా ప్రశాంత వాతావరణంలో పాల్గొని అధిక ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలన్నారు.ఈ నేపధ్యంలో మండలంలోని ఆయా ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమాజంలో దళితుల పట్ల వివక్ష తగదు

చెన్నారావుపేట,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త

సమాజంలో దళితుల పట్ల ఎప్పటికైనా వివక్షత చూపడం తగదని తహసిల్దార్ దిలావర్ మొహమ్మద్ అబిద్ అలీ అన్నారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న దళితులను మిగతా కులాలకు చెందిన వారు అంటరాని వారిగా చూడవద్దన్నారు.సమాజంలో ప్రతి ఒక్కరు సమానమేనని ఒకవేళ చిన్న చూపు చూసినట్లయితే వెంటనే సమాచారం అందించాలన్నారు.వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అలాగే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిని సరోజ, సిహెచ్ఓ భద్రయ్య, హెచ్‌డబ్ల్యూ మల్లమ్మ,బియు ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ, గిర్దావర్ రషీద్, జిపిఓ నరసింహస్వామి,పంచాయతీ కార్యదర్శి చేరాలు, వార్డు సభ్యుడు ఒంటరి రాజు, జూనియర్ సహాయకులు అంజాద్ ఖాన్, కాంగ్రెస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గోపాల్ నాయక్,సురేష్ నాయక్,గ్రామ పార్టీ అధ్యక్షుడు పులిచెరు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్‌మేళా కార్యక్రమం



నర్మెట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

నర్మెట మండలంలోని ఎంపీ పిఎస్ బొమ్మకూర్ పాఠశాలలో సైన్స్ మేళా కార్యక్రమం శనివారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఎంఈఓ ఐలయ్య, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ కీర్తి రమేష్ సంయుక్తంగా ప్రారంభించారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, పరిశోధనా ఆసక్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మెరుగు రామరాజు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి రాజకిరణ్ విద్యార్థులకు మార్గనిర్దేశనం చేసి సైన్స్‌మేళాను విజయవంతంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సుజాత, తిరుపతయ్య, చందర్, తల్లిదండ్రులు హాజరై ప్రదర్శనలను ఆసక్తిగా వీక్షించి విద్యార్థులను అభినందించారు.

## ప్రభుత్వ క్రీడా పాఠశాలల్లో ప్రవేశాలకు ఆహ్వానం

తరిగొప్పుల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

తల్లితండ్రులు తమ పిల్లలను క్రీడా పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తరిగొప్పుల మండల విద్యాధికారిణి నెల్లుట్ల జానకి తెలిపారు. రాష్ట్రం లోని ప్రభుత్వ క్రీడా పాఠశాలలు హాకింపేట, కరీంనగర్, ఆదిలాబాద్, హన్మకొండ లలో విద్యార్థిని, విద్యార్థులకు 2026 -27 విద్యా సంవత్సరానికి గాను 4వ తరగతిలో ప్రవేశాల కోసం దరఖాస్తులను ప్రభుత్వం ఆహ్వానిస్తుందన్నారు. 2017 సెప్టెంబర్ 1నుండి 2018 ఆగష్టు 31 మధ్య జన్మించిన వారు(8 -9 సం.రాలు) అర్హులని, ఆన్లైన్ లో వివరాల నమోదుకు మార్చి 4చివరి తేదీ అని, మూడు దశలల్లో ఎంపిక పోటీలు ఉంటాయని, ప్రతిభ కనబరిచిన వారికి అడ్మిషన్లు ఉంటాయని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## వెల్ది మోడల్‌స్కూల్‌కి ఇన్నోవేషన్ చాంపియన్‌షిప్ అవార్డ్

రఘునాథపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



హైదరాబాదు, ఉప్పల్ మినీ శిల్పారామంలో సోహం అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన 5వ వార్షిక రోబోటిక్స్ ఎగ్జిబిషన్‌లో వెల్ది తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఇన్నోవేషన్ ఛాంపియన్ అవార్డు కైవసం చేసుకున్నారు. రోబోటిక్స్ ఇన్ అకడమిక్స్ ప్రోగ్రామ్ (202526)లో భాగంగా నిర్వహించిన మొత్తం 7 స్థాయిల ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లను విజయవంతంగా పూర్తి చేసినందుకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. ఈ ప్రదర్శనలో పాఠశాలకు చెందిన విద్యార్థినులు రాసమల్ల శాలిని, ఆరూరి సాక్షిత తమ నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో రోబోటిక్స్ ఇన్‌చార్జ్ ఉపాధ్యాయులు సౌజన్యప్రియ, పార్వతి, ఎస్కార్ట్ టీచర్ బాలరాజుల కృషిని అందరూ కొనియాడారు. విద్యార్థుల విజయంపట్ల ఉపాధ్యాయులు జయశ్రీ, గణేష్ కందగట్ల, మల్లం శ్రీధర్, రుద్రమదేవి, శ్రీను, రాజు,వసంతమాధురి, లలిత, శశికుమారి, వినీల, మాలతి, మోహన్ రావు, రవి, సురేఖ, తదితరులు హర్షంవ్యక్తం చేస్తూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## విద్యార్థులకు క్రీడాదుస్తులు పంపిణీ

నర్మెట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

నర్మెట మండలంలోని హన్మంతాపూర్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు కమల తమ్ముడు ప్రవీణ్ సామల పాఠశాలలో 103మంది విద్యార్థిని విద్యార్థులకు క్రీడాదుస్తులు అందచేశారు. ఈ కార్యక్రమ ప్రధానోపాధ్యాయులు కీర్తిరమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కమల, శివరాం ఆగయ్య, శ్రీనివాస్, అనిత, స్వప్న, సంగీత, మాదురి పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

రఘునాథపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని గొప్పల కోసం ప్రవేట్ పాఠశాలకు పంపి ఆర్థికంగా నష్టపోవద్దని ప్రభుత్వ పాఠశాలకు పిల్లలు పంపి విద్యను మెరుగుపరుచుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారజోడు రాంబాబు అన్నారు. శనివారం మండలంలోని గబ్బెట గ్రామంలోని ప్రైమరీస్కూల్ యాన్యువల్ డే ఘనంగా నిర్వహించారు. అనంతరం స్కూలుకు కావలసిన గ్రంథాలయం నుండి బుక్స్‌ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో తో రెండు అదనపు గదులు నిర్మించడానికి రెండు నెలలు వర్క్ ప్రొసీడింగ్స్ను ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమం లో ఎంఈఓ రఘునందన్ రెడ్డి, గ్రామసర్పంచ్ కాటికంటి ఉపేంద్ర అనిల్, స్కూల్ ప్రదాత ఎలిషాల కృష్ణ, హై స్కూల్ హెడ్మాస్టర్ ఇబ్రహీం, వార్డు మెంబర్లు, స్కూల్ చైర్మన్ యాదలక్ష్మీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు ఆర్థికభరోసా సీఎం సహాయనిధి

రఘునాథపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండలం కోమల్ల గ్రామానికి చెందిన బొల్లపల్లి చంద్రమౌళికి 5లక్షల రూపాయల విలువల ఎల్ఓసీని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హైదరాబాద్ లో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృష్టికి రావడంతో వెంటనే స్పందించి అత్యవసర చికిత్స కోసం 5లక్షల రూపాయలను ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసీ ద్వారా అందించిన ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నల్లబెల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలంలోని రుద్రగూడెం కాకతీయ బ్రిలియంట్ స్టార్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారం ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకున్నారు.విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తూ పలువురిని ఆకట్టుకున్నారు.జిల్లా విద్యాధికారిగా కే యోగి. మండల విద్యాధికారిగా పి సాయి ప్రసన్న, పాఠశాల ప్రిన్సిపాల్‌గా టి సుచన్, కే మహేష్. వైస్ ప్రిన్సిపల్ గా బి అంజలి, పి హన్సిక హుందాగా వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ గాదె రణధీర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కరస్పాండెంట్ వనప్రేమి అవార్డు గ్రహీత మేడవరపు కమలాకర్ రావు,డైరెక్టర్లు పానుగోటి రామారావు గాదె, రాజిరెడ్డిలు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు వారి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేశారని వారు పేర్కొన్నారు. విద్యార్థులు రాబోయే కాలంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి లక్ష్యసాధన వైపు అడుగులు వేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరె కుల సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి

దుగ్గొండి,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త

ఆరె కుల సంక్షేమ సంఘం అభివృద్ధి కోసం నిరంతం పాటుపడాలని ఆరె సంక్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపల్లి శివాజీ,రాష్ట్ర కన్వీనర్ జెండా రాజేష్ అన్నారు.మండలంలోని గిర్నిబావి వందన గార్డెన్‌లో శనివారం ఆరె సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరె కులస్తులు హక్కుల సాధన కోసం చేయిచేయి కలిపి అహర్నిశలు పాటుపడాలన్నారు.ఓబీసీ సాధన కోసం సైనికుడిలా పాటుపడాలన్నారు.సంఘ అభివృద్ధి ఒకతాటి మీదికి వచ్చే విధంగా కృషిచేయాలన్నారు.ఆరెకులస్తులు అన్ని రంగాలలో ముందుండాలన్నారు.అనంతరం వరంగల్ జిల్లా ఆరె సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నుకున్నారు.ఆరె సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా ఉలిగే నర్సింగరావును ఎన్నుకున్నారు.జిల్లా గౌరవాధ్యక్షుడిగా గుండేకాడి రవికుమార్, దుగ్గొండి మండల అధ్యక్షుడిగా మడతలపాటి కుమారస్వాములను ఎన్నుకున్నారు.రాష్ట్ర ఆరె కుల సంక్షేమ సంఘ ఉపాధ్యక్షుడిగా సుకినె రాజేశ్వరరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంగ్లీ శివాజీలను ఎనుకున్నారు.ఈ సందర్భంగా నా ఎన్నికకు సహకరించాలని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా అధ్యక్షులు ఉలిగే నర్సింగరావు మాట్లాడుతూ ఆరె కుల సంఘం అభివృద్ధి కోసం పాటుపడుతానన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు మోర్తాల చందర్‌రావు, ఉద్యమ కమిటీ సామిడి అంజన్‌రావు, బిల్డింగ్ కమిటీ చైర్మన్ కౌడగాని నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూజంగరావు, రాష్ట్ర కార్యదర్శి దుమాల సుధాకర్, ప్రధాన కార్యదర్శులు ప్రభాకర్, చిన్ని, మండల అధ్యక్షుడు రమేష్, రాజీరు, మలహార్ రావు, కిరణ్, సర్పంచులు ప్రభు, నాగరాజు, సుజాత సుధాకర్, ఉపసర్పంచులు ఆనంద్, మహేష్, రాధిక, చిరంజీవి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఫిర్యాదులకు ఒక్క కాల్ చాలు

## ఎస్ఈ ఏ.ఆనందం.

### టోల్ ఫ్రీ 1912 సేవలు విస్తరణ.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**ఎన్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు టోల్ ఫ్రీ సేవలను మరింత విస్తరించినట్లు ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎ. ఆనందం తెలిపారు. వినియోగదారులు 24 గంటలపాటు టోల్ ఫ్రీ నంబర్ 1912 ద్వారా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని సూచించారు.

**24 గంటలు అందుబాటులో సేవలు.**

సంస్థ పరిధిలోని 17 సర్కిళ్లలో విద్యుత్ వినియోగదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సాంకేతికతను అనుసంధానం చేయడంతో పాటు అదనపు సిబ్బందిని నియమించడం ద్వారా సేవలను మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేసే ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌పై టోల్ ఫ్రీ నంబర్ 1912 ముద్రించనున్నట్లు ఎస్ఈ ఏ.ఆనందం చెప్పారు.

**వివిధ సమస్యలకు పరిష్కారం.**

ట్రాన్స్‌ఫార్మర్ లోపాలు, విద్యుత్ సరఫరా అంతరాయాలు, బిల్లుల సమస్యలు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, మీటర్ మార్పు, కొత్త కనెక్షన్లు, పేరు మార్పు, కేటగిరీ మార్పు, లోడ్ మార్పు వంటి సమస్యల పరిష్కారానికి 1912ను సంప్రదించవచ్చని ఎస్ఈ ఏ.ఆనందం. తెలిపారు.

**సాంకేతికతతో సత్వర పరిష్కారం.**

1912కు ఫోన్ చేసిన వెంటనే ఫిర్యాదు నమోదు అవుతుందని, వివరాలు సంబంధిత అధికారులకు వెంటనే చేరుతాయని తెలిపారు. ఫిర్యాదు నమోదు వివరాలు వినియోగదారులకు ఎస్ఎంఎస్ ద్వారా అందుతాయని,ఫిర్యాదులపై ఉన్నతాధికారులు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ త్వరిత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వినియోగదారుల అభిప్రాయాలను సేకరిస్తూ సేవలను మరింత మెరుగుపరుస్తున్నామని తెలిపారు.

# గద్దెల నిర్మాణంలో ఆదివాసీ చరిత్ర ప్రతిబింబం

## మంత్రుల చేత పుస్తకావిష్కరణ.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** మేడారం సమ్మక్క,సారలమ్మ నూతన ఆలయ నిర్మాణంలో ప్రతిబింబించిన ఆదివాసీ చరిత్రపై రూపొందించిన గ్రంథాన్ని మంత్రులు ఆవిష్కరించారు.మేడారం గద్దెల ప్రాంగణంలో సమ్మక్క తల్లి ప్రధాన ద్వారం వద్ద నిర్వహించిన కార్య క్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. సమ్మక్క-సారలమ్మ నూతన గద్దెల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా నిర్మించిన శిల్పాల్లో ప్రతిబింబించిన ఆదివాసీ సంస్కృతి, చరిత్రపై సమ్మక్క సారలమ్మ ఆర్కియాలజీ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ పరిశోధకులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ రూపొందించిన గ్రంథాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, పూజారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.7 వేల శిల్పాలకు వివరణ.నూతన ఆలయ నిర్మాణంలో భాగంగా ఏర్పాటు చేసిన శిల్పాలకు సంబంధించిన అర్థాలను గ్రంథంలో వివరించారు. ఆలయ ప్రాంగణంలోని తొమ్మిది ద్వారాలు, సమ్మక్క-సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలపై ఉన్న నాగులమ్మ ఆలయ శిల్పాలు, సుమారు 70 ప్యానెల్స్‌పై చెక్కిన దాదాపు 7 వేల బొమ్మల వివరాలను సమగ్రంగా పొందుపరిచారు.ఆదివాసీ జీవన విధానంపై అధ్యయనం.కోయల పూర్వ చరిత్రతో పాటు మధ్య భారతదేశంలోని ఆదివాసీల జీవన విధానాన్ని శాస్త్రీయ ఆధారాలతో గ్రంథంలో పొందుపరిచినట్లు పరిశోధన సంస్థ వ్యవ స్థాపకుడు డా. అరుణ్‌కుమార్ తెలిపారు. పరిశోధన ఆధారాలతో రూపొం దించిన డాక్యుమెంటేషన్ గ్రంథమని వివరించారు.పరిశోధకులకు అభినందనలు. ఆలయ నిర్మాణంతో పాటు గ్రంథ రచనకు కృషి చేసిన పరిశోధకుడు మైపతి అరుణ్ కుమార్ ను మంత్రులు అభినందించారు. ఆదివాసీ చరిత్ర పరిరక్షణకు ఈ గ్రంథం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పరిశోధన కార్యక్రమాలకు సహకరించిన జిల్లా అధికారులకు పరిశోధన బృందం కృతజ్ఞతలు తెలిపింది.

# విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

## మంగపేట మండల విద్యాశాఖ అధికారి పొదెం మేనక.



**మంగపేట ఫిబ్రవరి28, ప్రభాతవార్త.** జడ్పిహెచ్ఎస్ మంగపేట ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహణ జరిగింది.

జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా జడ్పిహెచ్ఎస్ మంగపేట ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పొదెం మేనక ఆధ్వర్యంలో సైన్స్ డే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు మాధురీ దేవి, క్రాంతి, వెంకటేశ్వర్ రెడ్డి, నాగేందర్ ల మార్గదర్శకత్వంలో విద్యార్థులు పలు శాస్త్రీయ నమూనాలను రూపొందించి ప్రదర్శించారు. విద్యుత్ ఉత్పత్తి విధానాలు, పర్యావరణ పరిరక్షణ, సౌరశక్తి వినియోగం, జల సంరక్షణ తదితర అంశాలకు సంబంధించిన నమూనాలు సందర్శకులను ఆకట్టు కున్నాయి. విద్యార్థులు ప్రత్యక్ష శాస్త్ర ప్రయోగాలను చూపిస్తూ శాస్త్రం మన దైనందిన జీవితంలో ఉన్న ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఉపన్యాస పోటీలు ,సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరిగింది. ఉత్తమ ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసి వారి ప్రతిభను ప్రధానోపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యా యులు నాగేశ్వర రావు, అనంతరావు, చంద్రశేఖర్, అనసూయ, సునీత, సతీష్, నాగేందర్, రాజు,రమేష్ మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పదు

## ఆర్టీసీ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్



**ఫిబ్రవరి 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :** ప్రతి ఉద్యోగి వయసు రీత్యా పదవీ విరమణ తప్పదని ఆర్టీసీ వరంగల్ డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్ అన్నారు. స్థానిక హనుమకొండలోని వరంగల్ 2 డిపోలో శనివారం ఎం శంకరయ్య ఎల్ హెచ్, టి. ఐలయ్య ఎడిసి లు పదవీ విరమణ చేసిన సందర్భంగా వారిని డిప్యూటీ రీజినల్ మేనేజర్ పి. మహేష్ శాలువాలు, పుష్పగుచ్ఛలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పి. మహేష్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి వయస్సు రీత్యా శ్రమ చేయలేని స్థితిలో ప్రభుత్వ జీవో ప్రకారం పదవీ విరమణ తప్పదని అన్నారు. శనివారం రిటైర్డ్ అయిన ఎం. శంకరయ్య ఎల్ హెచ్, టి ఐలయ్య ఎడిసిలు ఆర్టీసీకి మంచి సేవలు అందించారని, వారిని స్ఫూర్తిగా ప్రతి ఒక్కరు తీసుకోవాలని అన్నారు. వారు మిగిలిన శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని అన్నారు. వారు ఆర్టీసీకి ఎనలేని సేవలు చేశారని ఒక్కొక్కలు 35 సంవత్సరాల పాటు ఆర్టీసీకి మంచి సేవలు అందించారని వారి సేవలను ఎప్పుడు మర్చిపోమని అన్నారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన ఎం శంకర్రావు, టీ ఐలయ్యలు మాట్లాడుతూ ఆర్టీసీలో 35 సంవత్సరాలు సర్వీసు చేయడం అత్యంత ఆనందదాయకమని, అవకాశం కల్పించిన ఆర్టీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భవాని, ఆర్ఎం ఆఫీస్ ఎం.ఎఫ్ గోపాల్ రెడ్డి, డిఎం ఆఫీస్ సూపర్డెంట్ సురేష్, డి ఎం అఫ్ సిబ్బంది, గ్యారేజీ సిబ్బంది, ట్రాఫిక్ సిబ్బంది, ఎడిసిలు, కంట్రోలర్లు, సెక్యూరిటీ సిబ్బంది, కండక్టర్లు, డ్రైవర్లు ఆర్ రమణ, గట్ల శ్రీనివాస్ తో పాటు ఎం. శంకరయ్య, టీ. ఐలయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

**ములుగు వార్త**

# కాంగ్రెస్ యువ నాయకుడు నగేష్ మృతి బాధాకరం

## పాలడుగు వెంకటకృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** సోమలగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బద్దుల నాగేష్ మృతి బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. శనివారం సోమలగడ్డ గ్రామంలో నగేష్ భౌతికాయానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ నగేష్ పార్టీ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. అనంతరం నగేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగమణి భీమయ్య,జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ గుండెబోయిన నాగలక్ష్మి అనిల్ యాదవ్, బీసీ సెల్ నాయకులు జంపాల చంద్రశేఖర్,మాజీ సర్పంచ్ మంగ నరసింహ, నరిగే సమ్మయ్య, ముద్దసాని పాణి,ఏదుల రవీందర్, మహేష్ యాదవ్,ఆకుల వేణు గోపాల్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నేడు మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకోనున్న మంత్రులు



**మంగపేట ఫిబ్రవరి28, ప్రభాతవార్త.** మంగపేట మండలం లోని మంత్రుల మల్లూరు గుడికి వస్తున్న సందర్భంగా వారి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చి నమంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ ఆదేశాల మేరకు రేపు ఉదయం మంగపేట మండలం లోని మల్లూరు గ్రామం లో స్వయంభూగా వెలసిన శ్రీ హేమచల లక్ష్మి నరసింహ స్వామి వారి దర్శనం కు ఆలయం వద్ద కు తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క రానున్న సందర్భంగా మంగపేట మండలం లోని జిల్లా, నియోజకవర్గం, బ్లాక్ కాంగ్రెస్, మండల, గ్రామ నాయకులు తదితరులు హాజరు కావాలని కోరారు.

# విద్యుత్ శాఖ ప్రజా బాట

**శాయంపేట,ఫిబ్రవరి 28,(ప్రభాతవార్త):** క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్య లను పరిష్కరించేందుకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమాన్ని మండలంలోని ఆరేపల్లి గ్రామంలో పరకాల ఏడిఈ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏ డి ఈ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరూ విద్యుత్ వినియోగంపై బాధ్యతతో వ్యవహరించాలని, విద్యుత్తును సక్రమంగా వినియోగిస్తూ బిల్లులను పెండింగ్లో ఉంచకుండా సకాలంలో చెల్లించి విద్యుత్ శాఖకు సహకరించాలని సూచించారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైతే అధికారుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ జి రమేష్, సబ్ ఇంజనీర్ చొక్కారావు, గ్రామ సర్పంచ్ దోరనాల రమ బాబురావు, వార్డు సభ్యులు రాజు,ఏఎల్ఎం సాగర్, స్పాట్ బిల్లర్ చిరంజీవి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జవాబుదారీ గా ఉండలిసిన పాలకవర్గం, మోనం వెనుక ఆంతర్యం ఏంటి?






గ్రామసభ పేరిట ప్రజలను పిలిచి అవమానించటం ఏంటి?
ప్రజాధనాన్ని ప్రజల, సమయాన్ని వృధా చేస్తారా?
..ప్రజా ప్రమేయం లేకుండా ఏకాగ్రీవంగా ఎన్నుకున్నందుకు
ప్రజలంటే చిన్న చూపు

పసులాది ముఖేష్ గ్రామ యువకుడు



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** చల్వాయి గ్రామంలో గ్రామసభ పేరిట శుక్రవారం సాయంత్రం మైకు ద్వారా ఒక రోజు ముందు మాత్రమే తెలియపరిచారు. పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం గ్రామసభ నిర్వహణకు ఏడు రోజులు ముందుగా నోటీసులు గోడలపై అతికించి అదే విధంగా మైకు ద్వారా లేదా చాటింపు ద్వారా ప్రజలకు తెలియపరచాలి కానీ ఒకరోజు ముందు గ్రామస్తులు అందరూ లేని వాట్సాప్ గ్రూపులో సమాచారం ఇచ్చి అదే విధముగా శుక్రవారం సాయంత్రం మైకు ద్వారా సమాచారం ఇచ్చినారు శనివారం ఉదయం సుమారు 10 గంటల సమయానికి గ్రామస్తులు గ్రామసభ కి వెళ్ళినప్పుడు పాలకవర్గం మరియు పంచాయతీ కార్యదర్శి ప్రజలందరూ బయట ఉండగా గ్రామపంచాయతీ లోపటికి వెళ్లి తలుపు వేసుకొని బాడీ మీటింగ్ పెట్టుకుంటున్నారు. మమ్మలను పిలిచి మీరు మీటింగ్ పెట్టుకోవడం ఏమి అని గ్రామ యువత అడగగా అనావర్య కారణాలవల్ల సభను వాయిదా వేస్తున్నాం తదుపరి సమయాన్ని మా మీటింగ్ అనంతరం తెలియపరుస్తాం అని,అనడం విడ్డూరంగా ఉంది కొంతమంది వార్డు మెంబర్లకు గ్రామసభ ఉన్నది అన్న విషయం తెలియదు అని అంటున్నారు గుమ్మడికాయల దొంగ ఎవరు అని అడిగితే భుజాలు తడుముకున్నట్టుగా పాలకవర్గానిది పంచాయతీ కార్యదర్శి తీరు ఉన్నది చల్వాయి గ్రామపంచాయతీలో ప్రతిపక్షం లేనందున గ్రామ యువతమైన మేము గ్రామ అభివృద్ధికై ప్రతిపక్షంగా మా హక్కుల కోసం ఉద్యమిస్తామని పశులాది ముఖేష్ అన్నారు అదేవిధంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా చల్వాయి గ్రామంలో ఎలక్షన్ జరగనందుకు ప్రజల పైన సానుకూలంగా ప్రజా ప్రతినిధులు లేరని ప్రజలు అంటే వారికి ఏ మాత్రం గౌరవం లేదని వారి మోనాన్ని బట్టి అర్థమవుతుంది అసలు ఏం జరుగుతుందని అడగగా ఎవరి నుండి సమాధానం రాకుండా నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని పసులాది ముఖేష్ అన్నారు.అన్ని పార్టీలు మాత్రమే ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ప్రజల తీర్పుకు స్థానం లేనందునే ప్రజలను చిన్నచూపు చూస్తున్న పాలకవర్గాన్ని ప్రశ్నించడానికి మా యువత ప్రతిపక్షంగా ఏర్పాటై కార్యచరణ చేసుకున్నామని త్వరలోనే అధికారకంగా ప్రజల ముందుకు వస్తామని పసులది ముఖేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో తల్లా సతీష్, గణపక సుధాకర్ నామ్ పూర్ణ ,అలుగం మహేష్,రెడ్డ్ సతీష్,గొల్లపూడి రాజేష్,గంగారపు రాజు, మోటం సాంబయ్య,కన్నోజు సదయ్య, గ్రామ యువత,ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# మోట్లగూడెంలో పౌర హక్కుల దినోత్సవం

గోవిందరావుపేట ప్రభాతవార్త.



మండలంలోని మోట్లగూడెం గ్రామంలో ఆర్. ఐ. సునీల్ ఆధ్వర్యంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక తహసిల్దార్ సృజన్ కుమార్ హాజరై గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో రెవెన్యూ మరియు ఫారెస్ట్ విభాగాల మధ్య సమస్యలు తలెత్తుతున్నాయని రెవెన్యూ ఫారెస్ట్ శాఖల సంయుక్త సర్వే నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. ఇండ్ల స్థలాల పట్టాలు ఉంటే ఆర్డిటి స్వచ్ఛంద సేవా సంస్థ ఇల్లు నిర్మించి ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని దయచేసి ఇళ్ల పట్టాలు ఇప్పించాలని కోరారు. గ్రామంలో ఎప్పటినుండవు ఉన్న సర్కారు బాయిని పునరుద్ధరించి నీటి కొరతను తీర్చాలని సూచించారు. పాఠశాలకు ఉపాధ్యా యులు లేకపోవడం వల్ల 15 మంది విద్యార్థులు ప్రతిరోజు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాజెక్టు నగర్ కు వెళ్లి రావలసి వస్తుందని రహదారిలో ఎలాంటి ప్రమాదాలు జరుగుతాయన్న భయం వెంటాడు తుందని తల్లిదండ్రులు తెలిపారు. పాఠశాలకు ఉపాధ్యాయుని వెంటనే ఏర్పాటు చేయాలని అంగన్వాడీ సెంటర్ ను కూడా కొత్తగా ఇవ్వాలని కోరారు. చెరువు తూములు దెబ్బతిన్న కొత్త తూములు ఏర్పాటు చేసి నీటి నిలువ ఉండి సాగునీరు అందే విధంగా చూడాలని కోరారు. పై సమస్యలపై సృజన్ కుమార్ తాసిల్దార్ మాట్లాడుతూ, వీలయినంత త్వరగా ఉన్నతాధికారులకు నివేదించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురుసం సుశీల కార్యదర్శి సృజన జి పిఒ బొప్ప సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి

మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్ రావు.

**మల్లంపల్లి, ప్రభాతవార్త:** గ్రామంలోని ప్రజలు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి,వాటిని కాపాడుకోవాలని మల్లంపల్లి సర్పంచ్ ల్యాద శ్యామ్‌రావు అన్నారు. ఈ మేరకు శనివారం మల్లంపల్లి గ్రామ పంచాయతీలో కార్యదర్శి పోలు రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్ శ్యామ్ రావు పాల్గొని మాట్లాడారు. తల్లిదండ్రులు ప్రతి విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన, మంచి విద్యావంతులైన ఉపాధ్యాయులు ఉన్నారని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల పురోగతిపై తల్లిదండ్రులు స్వయంగా సమీక్ష చేయాలని కోరారు. గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లు అద్దె భవనాల్లో నిర్వహించడం ఇబ్బందిగా మారిందని, మధ్యలో ఆగిపోయిన భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సర్పంచ్ ని కోరగ,స్పందించిన సర్పంచ్ త్వరలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకస్తామని అన్నారు.రైతు బీమా జూలై నెలలో అప్డేట్ అవుతుందని, కొత్త రైతులు నమోదు చేసుకోవాలని సూచించారు. మండలం కొత్తగా ఏర్పడి నందున పరిపాలన భవనాలను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మల్లంపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నామని, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంకం సురేష్,వార్డు సభ్యులు,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.




# నేషనల్ సైన్స్ డే ..

విశ్వ జ్యోతి స్కూల్లో విజ్ఞాన ప్రదర్శ విద్యార్థుల ప్రతిభకు
తల్లిదండ్రుల ప్రశంసలు



**వెంకటాపురం ప్రభాతవారనత** విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించే విధంగా బోధన జరగాలని విశ్వ జ్యోతి పాఠశాల ప్రధానో పాధ్యాయులు రామకృష్ణ అన్నారు. వెంకటాపురం (నూగురు) మండలంలోని విశ్వ జ్యోతి స్కూల్లో నేషనల్ సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు తరగతుల వారీగా వివిధ అంశాలపై రూపొందించిన సైన్స్ ప్రాజెక్టు వర్క్‌లతో ప్రత్యేక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.ఈ విజ్ఞాన ప్రదర్శనకు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, సీనియర్ పాత్రికేయులు హాజరయ్యారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల పనితీరు, ప్రయోజనాలు, శాస్త్రీయ విశేషాలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు ఆసక్తికరంగా వివరించారు.విశ్వ జ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మాట్లాడారు.పిల్లలకు ఇచ్చిన ప్రాజెక్టు వర్క్‌ను ఎంతో నిబద్ధతతో పూర్తి చేసి, దానిని ఆత్మవిశ్వాసంతో ప్రదర్శన చేయడం చాలా ఆనందంగా ఉందనారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలి” అని తెలిపారు. విద్యార్థులతో కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు. విశ్వ జ్యోతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి, విద్యార్థులు చేసిన ప్రాజెక్టుల ప్రాముఖ్యతను వివరించారు.తల్లిదండ్రులు పిల్లలు ఇంత మంచి ప్రాజెక్టులు చేస్తారని మేమెప్పుడూ ఊహించలేదని ఆనందం వ్యక్తీ చేశారు.ఇలాంటి విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మేడారంకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

## సర్పంచ్ పిరీల భారతి వెంకన్న



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(తాడ్వాయి)ప్రభాతవార్త** మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకోవడం కోసం ప్రతి రోజు భక్తుల తాకిడి ఉంటుందని మేడారం సర్పంచ్ పిరీల భారతి వెంకన్న అన్నారు .భక్తులు దర్శనానికి వచ్చి మేడారం పరిసర ప్రాంతాల్లో విడిది చేసి ఎక్కడ పడితే అక్కడ వ్యర్థ పదార్థాలు విడిచి వెళ్ళడం తో గ్రామం చుట్టు పక్కల దోమల ఈగలతో మేడారం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మేడారం రోడ్లు వెడల్పు అయి పారిశుద్ధ్య పేరుకు పోతుందని ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ సిబ్బంది తక్కువ గా ఉన్నారని గ్రామ నికి ఎక్కువ నిధులు కేటాయిస్తే మరింత పరిశుభ్రత చూపిస్తామని అధికారులను కోరారు. భక్తులు విడిచి వెళ్లిన వ్యర్ధ లతో స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క మేడారం పంచాయతీ కి ప్రత్యేక నిధులు కేటాయించాలని సర్పంచ్ పిరీల భారతి వెంకన్న మంత్రి సీతక్క ను కోరారు.

# తెలంగాణ మోడల్ స్కూల్ చల్వాయిలో సైన్స్ దినోత్సవ వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త. ఫిబ్రవరి 28



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ మోడల్ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా ఉపాధ్యా యులు పిల్లలందరితో కలిసి సర్. సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. శనివారం నాడు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సైన్స్ రంగోలి మరియు పిల్లలు తయారు చేసిన సైన్స్ ఎగ్జిబిట్లు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు విద్యార్థులకు సైన్స్ క్విజ్ కాంపిటీషన్ కూడా నిర్వహించడం జరిగింది. ఇందులో బహుమతి గెలుపొందిన, విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు పిల్లలు తయారు చేసిన ఎగ్జిబిట్లను వీక్షించుటకు దగ్గరలో ఉన్న ప్రైమరీ స్కూల్ విద్యార్థులందరూ వచ్చి సైన్స్ పట్ల అవగాహన పెంచుకున్నారని, ప్రైమరీ హెడ్మాస్టర్ విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గండు కుమార్, సైన్సు ఉపాధ్యా యులు , పాఠశాలలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నదుల్లో సృజనాత్మకత వెలికి తీయడం అనేది సైన్స్ లాబరేటరీంచే మొదలవుతుందని, దాన్ని విద్యార్థులకు చిన్న క్లాస్ నుంచి అబ్బే విధంగా ఉపాధ్యాయులు కూడా కృషి చేయాలని కోరారు.

# అంగన్వాడి సెంటర్లో బుర్రకథ కళా ప్రదర్శన

**గోవిందరావుపేట ప్రభాతవార్త.**



మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపలగూడెం గ్రామం లోని అంగన్వాడీ వన్ సెంటర్లో శనివారం ఈసీసీ డే సందర్భంగా బుర్రకథ కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సి.హెచ్. దీప మాట్లాడుతూ, ఈ.సి.సి.ఈ.డే. సందర్భంగా ఫిబ్రవరి నెలలో నిర్వహించిన ప్రీ స్కూల్ యాక్టివిటీస్ పిల్లలు తల్లిదండ్రులతో చేయించడమైనది అన్నారు. అదేవిధంగా కళా ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రత్యేక ఆకర్షణగా ఈరోజు ప్రదర్శించడం జరిగిందన్నారు. గ్రామానికి చెందిన కళాకారుడు తండ ముత్తయ్య బుర్రకథ ఒగ్గు కథ గొల్ల కథ డోలు తబలా వాయిద్యాల మధ్య కళ లను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు బాలింతలు పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు స్వప్న,పద్మ,జోష్ణ,దీపిక, తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని ఉల్లంఘిస్తున్న కేంద్రం

### కూలీల గొంతు నొక్కేందుకే విబి గ్రామ్ జీ బిల్లు

**ఆత్మకూరు ప్రభాత వార్త ఫిబ్రవరి 28**

బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని అడుగడున ఉల్లంఘిస్తూ కూలీల గొంతు నొక్కుతుందని, ఉపాధి హామీ కూలీల హక్కులను హరించేందుకు వీబీ గ్రామ్ జీ బిల్లు 2025 ను తీసుకువస్తుందని, బిల్లు రద్దుకై ఉపాధి హామీ కూలీలు ఐక్యంగా ఉద్యమించి, ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షి ంచుకోవాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుంచు రాజేందర్, ప్రజా సంఘాల జెఎసి చైర్మన్ మాదాసి సురేష్ కూలీలకు పిలుపునిచ్చారు. శనివారం నాడు ఆత్మకూర్ మండలం నాగయ్యపల్లి గ్రామంలోని నాగయ్య చెరువులో ఉపాధి హామీ పనుచేస్తున్న కూలీలను కలిసి చట్టానికి జరిగే నష్టాలను వివరిస్తూ చట్టాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ




కార్యక్రమంలో ప్రజా సంఘాల జెఏసి జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, ఉపాధి హామీ కూలీలు మాశనివారం నాడు ఆత్మకూర్ మండలం నాగయ్యపల్లి గ్రామంలోని నాగయ్య చెరువులో ఉపాధి హామీ పనుచేస్తున్న కూలీలను కలిసి చట్టానికి జరిగే నష్టాలను వివరిస్తూ చట్టాన్ని కాపాడుకోవాలని కోరారు. దాసి బిక్షపతి, గిన్నారపు మస్తాన్, మాదాసి సూరయ్య, గుండాల మల్లస్వామి, గిన్నారపు బాబు, వనమాల, సుజాత, హైమ, భూలక్ష్మి తదితరులు




## రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లో స్థానికులకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



**కాజీపేట్ ఫిబ్రవరి 28(ప్రభాత వార్త)**

కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ లో స్థానికులకే 80 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే డిమాండ్, కాజీపేట రైల్వే స్టేషన్ ను రైల్వే డివిజన్ చేయాలని, రైల్వేలో వ్యాపార అవకాశాల్లో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని, కోచ్ ఫ్యాక్టరీ కోసం భూములు ఇచ్చిన కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలనే డిమాండ్ తో కాజీపేట చౌరస్తా వద్ద నిర్వహించిన కొలువుల కోసం కొట్లాట. ధర్నా కార్యక్రమంలో బి.ఆర్.ఎస్.ఎల్.పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి, తన్నీరు.హరీష్ రావు తో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### కాజీపేట్ తాసిల్దార్, సిహెచ్.రాజు

**కాజీపేట్ ఫిబ్రవరి28(ప్రభాతవార్త)**

పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా కాజీపేట మండలం, తాసిల్దార్, సిహెచ్.రాజ్ ఆధ్వర్యంలో రాంపురం గ్రామంలోప్రజలకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులు కుల వివక్ష నిర్మూలన అంటరాని తనంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సామాజిక సమానత్వం, న్యాయం, చట్టపరమైన రక్షణను అంటరాని తనాన్ని నిరోధిస్తూ అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ చట్టపరమైన అవగాహన కల్పించడం. రాజ్యాంగం ద్వారా లభించిహక్కులు రక్షణల పై ప్రజలకు వివరించారు. పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని రెవెన్యూఅధికారి, సిహెచ్.రాజ్ అన్నారు. రాంపూర్ గ్రామంలో చట్టాలు, పౌర హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. బడి, గుడి అందరికీ సమానమేనని, వాటిల్లోకి ఎవరైనా పోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో




డీ.ఎం.హెచ్.ఓ, రాంపూర్ స్కూల్ హెచ్.ఎం, కాజీపేట మండల అగ్రికల్చర్ ఆఫీసర్, జి.డబ్ల్యూ.ఎం.సి, అసిస్టెంట్ కమిషనర్, కాజీపేట్ మండల్ రెవెన్యూ, ఆర్.ఐ లు, కృష్ణారావు, శివ, గ్రామస్తులు, పాల్గొన్నారు

## రాయపర్తి గురుకులంలో ఘనంగా సైన్స్ డే వేడుకలు

**రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి 28**

ఆకట్టుకున్న విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనల ,వ్యాసరచన, వక్తృత్వపోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం. రాయపర్తి: జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా రాయపర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో సైన్స్ దినోత్సవ ఉత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వాటితో ఏర్పాటు చేసిన ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత మాట్లాడుతూ సైన్స్ అనేది నిత్యజీవితంలో చాలా అవసరం అని విద్యార్థులలో సైన్స్ పట్ల శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థులు కొత్త ఆలోచనలను, ప్రయోగాత్మకంగా రూపకల్పన చేస్తూ నూతన ఆవిష్కరణలకు బాటలు వేసేలా ప్రయత్నాలు కొనసాగాలని సూచించారు. గొప్ప శాస్త్రవేత్తల జీవిత చరిత్రల పుస్తకాలను చదవాలని, వారి ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో కొత్త ఆవిష్కరణను శ్రీకారం చుట్టేలా బోధన అభ్యాసన ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా



విద్యార్థులు సరికొత్త ఆలోచనతో ముందుకు సాగాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు ప్రయోగాలను ప్రదర్శించడం జరిగింది. అందులో ముఖ్యంగా డ్రోన్, సోలార్ పవర్ స్ట్రీట్ లైట్, జ్ఞానేంద్రియాల నమూనా మరియు సోలార్ సిస్టం, నమూనా డీఎన్ఏ, టెలిస్కోప్ ప్రదర్శన, సైన్స్ మ్యాగజైన్స్, వివిధ శాస్త్రవేత్తల జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను ప్రదర్శించడం జరిగింది. సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో విజేతలుగా నిలిచిన పలువురు విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ ఎస్ సరిత బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ దంపతులకు శుభాకాంక్షలు వెల్లువ

**..నడికుడ, ఫిబ్రవరి 28(ప్రభత వార్త ):**

కౌకొండ గ్రామ సర్పంచ్ ఒడెల శ్రీలత భాస్కర్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తులుప్రజాప్రతినిధులు సర్పంచ్ దంపతులకు ఘనంగా పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. సర్పంచ్ దంపతుల దాంపత్య జీవితం కలకాలం సుఖసంతోషాలతోఆయురారోగ్యాలతో సాగాలని గ్రామస్తులు కోరుకుంటూపూలబొకేలు అందించి అభినందనలు తెలిపారు. ఈ వేడుకలు గ్రామస్తులువార్డు సభ్యులు మండల నాయకులు సర్పంచ్ నివాసానికి చేరుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. "మీ దాంపత్య జీవితం సుఖ సంతోషాలతో సాగిపోవాలని మనస్ఫూర్తిగా గ్రామ అభివృద్ధిలో చురుకుగా పాల్గొనే సర్పంచ్ వ్యక్తిగత జీవితంలో ఈ ప్రత్యేక దినాన్ని గ్రామస్తులు సంతోషంగా జరుపుకున్నారు. సర్పంచ్ దంపతులను ఆశీర్వదించిన గ్రామస్తులకుశ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ ఎర్రగట్టు వెంకన్న పై ఎమ్మెల్యేకు కోపం ఎందుకు

### ఎలాంటి అభివృద్ధికి నోచుకోని జాతర ప్రాంగణం ,మూడేళ్లుగా తూతూ మంత్రంగా బ్రహ్మోత్సవాలు .ఉత్సవ కమిటీ పైనే ఉత్సాహం ఎందుకు

**?హసన్ పర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త.**

హసన్ పర్తి మండల కేంద్రంలో ఎంతో వైభవంగా నిర్వహించుకోబడుతున్న శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు దినదినం భక్తుల ఆదరణను కోల్పోతున్నాయ నే ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ ఆరోపణలకు బలం చేకూర్చే విధంగా గత మూడేళ్లుగా బ్రహ్మోత్సవాలు జరిగే శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి ప్రాంగణంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగకపోవడం, భక్తులకు కల్పించే కనీస సౌకర్యాలు ఏమాత్రం మెరుగు పడకపోవడం ,స్థానిక ఎమ్మెల్యే బ్రహ్మోత్సవాలను పట్టించుకోకపోవడం వారి ఆరోపణలకు నిదర్శనంగా కనిపిస్తున్నాయి. వర్ధన్నపేట ఎమ్మెల్యే ఎన్నికైనప్పటినుంచి మూడు పర్యాయాలు శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించబడ్డాయి. మొదటి సంవత్సరంలో సమయం లేనందున జాతర ఉత్సవ కమిటీ తో నిర్వహించినప్పటికీ, తర్వాత రెండు సంవత్సరాలు సమయం ఉన్నప్పటికీ శాశ్వత కమిటీని వేయకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తుంది. స్థానిక ఎమ్మెల్యే కు శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి పైన కోపం ఉండడం వలన జాతర పనులను, కమిటీ విషయాలను పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెలువడుతున్నాయి. రెండేళ్ల పాటు శాశ్వత కమిటీని వేసినట్లయితే కమిటీ సభ్యులు తమ శక్తి మేరకు జాతర ప్రాంగణంలో అభివృద్ధి పనులు చేపట్టేవారేమోన నే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. శాశ్వత కమిటీని నియమించకపోవడం వలన ఎవరు పట్టించుకోవడం లేదనే చర్చ బహిర్గతంగానే జరుగుతుంది. జాతర ఉత్సవ కమిటీ సభ్యులు ఐదు రోజులపాటు జాతర ప్రాంగణంలో నిలబడి జాతర ముగిసిన తర్వాత తమ పని అయిపోయిందనే భావనతో ఉండడం శ్రీ ఎర్రగట్టు వెంకన్న అభివృద్ధి కి అవరోధంగా మారుతుందని వెంకన్న భక్తులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు మరో మూడు రోజుల్లో జరగనున్న ఇప్పటికీ కమిటీలను ప్రకటించకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందు జరగనున్న బ్రహ్మోత్సవాలను హసన్ పర్తి, భీమారం గ్రామాల తాత్కాలిక పాలకవర్గం సమన్వయంతో నిర్వహించి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్త వహించాలని వెంకన్న భక్తులు కోరుకుంటున్నారు.



# వర్ధన్నపేట మైనారిటీ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిర్మలా గీతాం

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 28 ప్రభాత వార్త**




వర్ధన్నపేటలోని మైనారిటీ బాయ్స్-1 పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ శ్రీమతి నిర్మలా గీతాంబ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ ప్రాజెక్టులను అతిథులు ఆసక్తిగా తిలకించారు. విద్యార్థుల సృజనాత్మకతను అభినందిస్తూ, విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తి పెంచుకుని నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని వారు కోరారు. ముఖ్య అతిథి నిర్మలా గీతాంబ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల గురించి, పౌరుల బాధ్యతల గురించి వివరించారు. ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండి, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని, యువతను పట్టి పీడిస్తున్న మత్తు పదార్థాల వినియోగంపై ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సరదాగా మొదలయ్యే అలవాటు ప్రాణాంతక వ్యసనంగా మారుతుందని , మత్తు పదార్థాల వల్ల శారీరక, మానసిక అనారోగ్యాలు కలగడమే కాకుండా, తీవ్రమైన నేరాలకు దారితీస్తాయని, డ్రగ్స్, మద్యం సేవించడం చట్టరీత్యా నేరమని, విద్యార్థులు వీటికి దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించు కోవాలని విద్యార్థు లకు వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వస్కుల రాజు మాట్లాడుతూ, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని చదువులో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. సాయికుమార్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధీర్ కుమార్, ఎంపీడీఓ వెంకట రమణ, సైకాలజిస్ట్ డాక్టర్ భరత్, సీఐ శ్రీనివాసులు, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్. సురేష్ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ వార్త

## అరబిందో పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 28 ప్రభాత వార్త**



వర్ధన్నపేట పట్టణం కేంద్రంలోని శ్రీ అరబిందో ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, తాము తయారు చేసిన వివిధ రకాల సైన్స్ నమూనాలను ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ దిలీప్ సింగ్ ఠాకూర్ మాట్లాడుతూ సమాజంలో పాతుకుపోయిన మూఢనమ్మకాలను విడనాడాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని, మన దైనందిన జీవితంలో సైన్స్ పోషిస్తున్న కీలక పాత్రను ఆయన వివరించారు. విద్యార్థుల ప్రతిభను చూసి అటు ఉపాధ్యాయులు, ఇటు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. సైన్స్ పట్ల చిన్నతనం నుంచే ఆసక్తి పెంచుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయ బృంద శ్రీధర్ పాఠశాల చైర్మన్, శ్రీవిద్య డైరెక్టర్, పద్మాకర్ (ఏబీఎం), శివ కోఆర్డినేటర్, వీరన్న అకాడమిక్ డీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎండాకాలంలో నీటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 28 ప్రభాత వార్త**



ఇల్లంద గ్రామంలోని 2,3 వార్డుల్లో రానున్న వేసవి కాలానికి అనుగుణంగా ప్రజలకు నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు ముందస్తు గా 3వార్డులో ఉన్న బోరు ని మరమ్మతు చేసి ట్రయల్ రన్ చేస్తున్న 3వ వార్డు సభ్యులు జోగుల అనూష, 2వ వార్డు సభ్యులు తుల్లా శైలజ. తదనంతరం కాలనిలో మిషన్ భగీరథ నీటి సరఫరా పై అధికారులతో మాట్లాడి ఎండాకాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా సకాలంలో స్పందించి మరమ్మత్తులు చేసి ప్రజలకు అందుబాటు ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది వేణు, వెంకటరమణ, అమరవాది రాజు తదితరులు పాల్గొన్నారు.

## మంచాల రాజశేఖర్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేష్, పెద్ది సుదర్శన్ రెడ్డి పరామర్శ

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 28 ప్రభాత వార్త**

దమ్మన్నపేట గ్రామ యువజన నాయకులు మంచాల రాజశేఖర్ తాతగారు చిన్నాల రంగయ్య అనారోగ్యంతో మృతి చెందగా, మాజీ ఎమ్మెల్యేలు అరూరి రమేష్, పెద్ది సుదర్శన్ రెడ్డి వారి భౌతికదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫర్టిలైజర్ రాష్ట్ర చైర్మన్ సభ్యులు నాగూర్ల వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు తుళ్ళ కుమారస్వామి, మాజీ సర్పంచ్ అర్జున మంగా తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ నూనె బిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు సమ్మయ్య, సీనియర్ నాయకులు తుమ్మల యాకయ్య, పిట్టల రాజు, గడ్డం రాజు, గడ్డం అశోక్, రాజశేఖర్, మాజీ సర్పంచులు రాజాలు, మహేశ్వరం వేణు, అంకేశ్వరపు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



## మహమ్మద్ రంజాన్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 28 ప్రభాత వార్త**



వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అక్బర్ తండ్రి మహమ్మద్ రంజాన్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు శనివారం కట్యాల గ్రామంలోని అక్బర్ నివాసానికి చేరుకుని రంజాన్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మార్కెట్ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య, మున్సిపల్ ఛైర్మన్ పాలకుర్తి సారంగపాణి, గ్రామ ఉపసర్పంచ్ నాంపెల్లి రవి, కాంగ్రెస్ నాయకులు చోటే వలి, రాయపురం సాంబయ్య, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**బయ్యారం, ప్రభాత వార్త, ఫిబ్రవరి 28.**




బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల సరళిని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును స్వయంగా, సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, త్రాగునీరు అందించాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా నిత్యం గమనిస్తూ ఉండాలన్నారు. ప్రతీ కేంద్రానికి చీఫ్ సూపరిండెంట్, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, పరీక్ష జరిగే సమయాలలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించడంలో యంత్రాంగం పూర్తిస్థాయిలో ముందుకు సాగుతుందని ఆమె తెలిపారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సిహెచ్. మదర్, తహసిల్దార్ నాగరాజు, సంబంధిత సిబ్బంది ఉన్నారు.

## ఇల్లంద జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

**వర్ధన్నపేట/ఫిబ్రవరి 28 ప్రభాత వార్త**

వర్ధన్నపేట మండలం ఇల్లంద ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమలోని సృజనాత్మకతను చాటారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాల సైన్స్ నమూనాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. నిత్యజీవితంలో సైన్స్ ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు వారి మేధస్సుకు నిదర్శనంగా నిలిచాయి. వివిధ పోటీల నిర్వహ సైన్స్ టీచర్లు కె. సుజాత, కె. శోభారాణి పర్యవేక్షణలో డ్రాయింగ్ మరియు పెయింటింగ్ వ్యాసరచన పోటీలు సైన్స్ క్విజ్, ఉపన్యాస, సైన్స్ పాటల పోటీలు, బహుమతుల ప్రదానం వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం చేతుల మీదుగా బహుమతులను అందజేసిన అనంతరం హెడ్ మాస్టర్ కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలని, నిరంతరం కొత్త విషయాలను అన్వేషించాలని తెలిపారు.



# ప్రైవేటు ఆస్పత్రులపై దాడులను అరికట్టాలి

## - డీసీపీకి వినతిపత్రం అందచేసిన ఐఎంఏ సభ్యులు

**జనగామ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

ప్రైవేట్ ఆసుపత్రులు, వైద్యులు, వైద్య సిబ్బందిపై జరుగుతున్న దాడులను తక్షణమే అరికట్టాలని కోరుతూ శనివారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జనగామ శాఖ సభ్యులు జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ బి.రాజమహేంద్రనాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల బండ్లగూడ జాగీర్, రాజేంద్రనగర్‌లోని క్రేయాన్స్ హాస్పిటల్, ట్విన్ సిటీస్లోని బటర్ప్లై హాస్పిటల్లో చోటుచేసుకున్న దాడులు వైద్యులలో భయాందోళనలు సృష్టించాయని, ప్రజలకు నిరంతర వైద్యసేవలు



అందించడంలో అంతరాయం కలిగిస్తున్నాయని ఐఎంఏ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి దాడులు వైద్యుల ప్రాణాలకు ముప్పు కలిగించడమే కాకుండా అత్యవసర వైద్యసేవలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఐఎంఏ నాయకులు మాట్లాడుతూ వైద్యులపై, వైద్య సిబ్బందిపై, వైద్య సంస్థలపై దాడుల విషయంలో తెలంగాణ మెడికల్ సర్వీస్ పర్సనల్ అండ్ మెడికల్ సర్వీస్ ఇన్‌స్టిట్యూషన్స్ చట్టం ప్రకారం వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, దాడులకు పాల్పడిన నిందితులపై చట్టప్రకారం 3నుండి 7సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించేలా కఠినచర్యలు తీసుకోవాలని పోలీసుశాఖ హామీ ఇవ్వాలని కోరారు. సమాజహితం దృష్ట్యా వైద్యులకు భద్రత కల్పించడం అత్యవసరమని, ప్రజలకు నిరాటంకంగా వైద్యసేవలు అందేలా చట్టపరమైన రక్షణను అమలు చేయాలని ఐఎంఏ ప్రతినిధులు డీసీపీని కోరారు. కార్యక్రమంలో ఐఎంఏ జనగామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ జె.బాలాజీ, కార్యదర్శి డాక్టర్ శ్రీకాంత్, మాజీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.లవకుమార్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డాక్టర్ రంజిత్ కుమార్, డాక్టర్ స్వప్న రాథోడ్, డాక్టర్ విఘ్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## నాల్గవరోజు ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

### - పరీక్షలకు 77మంది విద్యార్థుల గైర్హాజరు

**జనగామ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

జనగామ జిల్లావ్యాప్తంగా నాల్గవరోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన 16 పరీక్షా కేంద్రాలలో నాల్గవరోజు రెండవ సంవత్సరం జనరల్ 3040మంది విద్యార్థులకు గాను 38మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 3002 (98.96శాతం) విద్యార్థులు హాజరయ్యారన్నారు. అదేవిధంగా ఒకేషనల్ గ్రూపుకు సంబంధించి మొత్తం 907మంది విద్యార్థుల హాజరుకు గాను 39మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 868 (95.70శాతం)మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. జనరల్, ఒకేషనల్ మొత్తం విద్యార్థులు 3947మంది విద్యార్థులకు గాను 77మంది విద్యార్థులు గైర్హాజరు కాగా మొత్తం 3870 (98.04శాతం)మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని డీఐఈవో తెలిపారు. జనగామలోని పలు పరీక్షా కేంద్రాలను డీఐఈఓ కె.జితేందర్ సందర్శించి పరిశీలించగా, డెక్ సభ్యులు కె.సునంద వి.శేఖర్ నర్మెటలోని పరీక్ష కేంద్రంను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ జిల్లా వ్యాప్తంగా పలు సెంటర్లు సందర్శించారు. బోర్డ్ అబ్జర్వర్లు స్టేషన్‌ఘన్‌పూర్‌లోని కొన్ని పరీక్షాకేంద్రాలను సందర్శించి రెండవ సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని డీఐఈవో తెలిపారు.

## వైభవంగా బుగులు వెంకన్నస్వామి కల్యాణం

**చిల్పూర్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలకేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం నిర్వహించిన స్వామి వారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీకి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్యాణోత్సవ కార్యక్రమాలను తిలకిస్తూ భక్తులతో కలిసి భక్తిసేవలో పాల్గొన్నారు. అనంతరం ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆరోగ్యవంతంగా ఉండాలని ఆకాంక్షించారు. చిల్పూర్ గుట్ట ఆలయం ప్రాంత ప్రజలకే కాకుండా పరిసర జిల్లాల భక్తులకు కూడా ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న, మాజీ దేవస్థాన చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్త మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, అర్చకులు ఆలయ సిబ్బంది, అధికారులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చట్టాలు మన రక్షణ కవచాలు

**కొడకండ్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**



భారత రాజ్యాంగం ద్వారా ఏర్పాటు చేసుకున్న చట్టాలు భారత ప్రజలందరికీ రక్షణ కవచాలు అని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ అన్నారు. కొడకండ్ల మండలకేంద్రంలోని ఎస్సీకాలనీలో ఎస్సీలకు చట్టాలపై అవగాహన సదస్సులో ఆమె రెవెన్యూ అధికారులతో కలిసి పాల్గొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ మన రాజ్యాంగం ప్రతీపౌరుడికి సమాన హక్కులు ఇచ్చిందన్నారు. గ్రామంలో ఎలాంటి వివక్ష లేకుండా ప్రజాపాలన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కించపరిచే విధంగా ఎవరు ప్రవర్తించినా పోలీసులకు ఫిర్యాదు చేయాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్దిదారులకు చేరేలా చూడాలన్నారు. మనగ్రామం వివక్షలేని, సమానత్వంతో కూడిన గ్రామంగా అందరం కలిసికట్టుగా పనిచేస్తేనే ఇదిసాధ్యం అన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



**కొడకండ్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

కొడకండ్ల మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు అనేక రకరకాలైన యంత్రాలను స్వంతంగా తయారుచేసి ప్రదర్శించారు. ప్రధానోపాధ్యాయులు దోర్నం ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులుగా మనం కూడా చిన్న చిన్న ప్రయోగాలు చేసి కొత్త విషయాలు నేర్చుకోవాలని, భవిష్యత్తులో మనలో నుండే గొప్ప శాస్త్రవేత్తలు పుట్టాలని చివరిగా, విజ్ఞానాన్ని ప్రేమిద్దాం, శాస్త్రవేత్తలను గౌరవిద్దాం, కొత్త ఆవిష్కరణల కోసం కృషి చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమేష్, వేణు, కవిత, వెంకటయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర నుంచి కొలనుపాక వరకు మహాపాదయాత్ర



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

మహారాష్ట్ర నుండి ప్రతి ఏడాది సనాతన హిందూధర్మ జాగృతి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం యాదాద్రి జిల్లా కొలనుపాక కు మహాపాదయాత్ర ద్వారా వందలాదిమంది భక్తులు చేరుకుని మొక్కులు చెల్లించుకుంటారు. శనివారం మహారాష్ట్ర నుంచి పాదయాత్ర ద్వారా వచ్చిన భక్తులు బచ్చన్నపేట మండలం పోచన్నపేటలో చెట్లకింద గంట సేపు సేద తీర్చుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్‌స్వామి మాట్లాడుతూ సనాతన హిందూధర్మంను ఆచరిస్తూ అన్ని కులమతాల గురువు జగద్గురు రేణుక చార్యులు, కొలనుపాక పుణ్యక్షేత్రంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు. కొలనుపాకలో సోమనాథ స్వయంభు లింగదర్శనం, ఉత్సవాలు జరుపుకొని తిరిగి మళ్లీ మహారాష్ట్రకు పాదయాత్ర ద్వారా చేరుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు శివకుమార్, రామేశ్వర్, రాజలింగస్వామి, బసవరాజ్ స్వామి, మల్లయ్య, సిద్దేశ్వర్, అనిల్, శివ, స్వామి, గురులింగ, సాయినాథ, లక్ష్మణ్, పార్వతి, సిద్దేశ్వర్, మహాదేవ్, రాజయ్య, శివలింగయ్య, స్వాములతో పాటు వందలాదిమంది భక్తులు పాదయాత్రలో పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం రోజున వాణి హై స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు చేసి ప్రదర్శించారు. ఇందులో విద్యార్థులు తయారు చేసిన రోబోలు పలువురిని ఆకర్షించగా, కృత్రిమ వాషింగ్ మిషన్, బయోగ్యాస్ ప్లాంట్ తదితర 50రకాల సైన్స్‌ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు. స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత మాట్లాడుతూ విజ్ఞానం అంటే కేవలం తరగతి గదిలో చదివే విషయం మాత్రమే కాదు,అది ఆలోచించే విధానం, ప్రశ్నించే స్వభావం,పరిశీలించే అలవాటు, సత్యాన్ని అన్వేషించే ప్రక్రియ అన్నారు. కార్యక్రమంలో పాఠశాలసైన్స్ ఉపాధ్యాయురాళ్లు స్వాతి, మోనిక,ఉపాధ్యాయులు షారూక్, బాబు, వినయ్, శశికళ, సంధ్య, పర్వీన్, స్వప్న, శ్రీలత, శ్వేత, హైమవతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు


**జనగామ రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**




జనగామ మండలం చౌడారం గ్రామంలోని ఆదర్శపాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. సర్ సి.వి. రామన్ "రామన్ ఎఫెక్ట్ కనుగొన్న రోజును పురస్కరించుకుని విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాన ఆకర్షణగా సైన్స్ ప్రదర్శనశ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ నమూనాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, సౌర శక్తి వినియోగం వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులు వారి సృజనాత్మకతకు అద్దంపట్టాయి. బహుమతుల ప్రధానం గతవారం రోజులుగా సైన్స్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ క్రింది పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముఖ్య అతిథులు బహుమతులు అందజేశారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

**జనగామ టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**



జనగామలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం సైన్స్ ఫేర్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వివిధ శాస్త్రీయ ప్రయోగాలను ప్రదర్శించారు. ప్రతి విద్యార్థి తన ప్రాజెక్ట్‌ను స్పష్టంగా వివరిస్తూ శాస్త్ర విజ్ఞానంపై తమ అవగాహనను చూపించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనల్లో జె.ప్రదీప్ ప్రథమ బహుమతి, ఈ. మనేశ్ ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.లచ్చిరాం మాట్లాడుతూ నిత్య జీవితంలో శాస్త్ర విజ్ఞానం ఎంతో ఉపయోగపడుతుందని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ముందుకు సాగాలని సూచించారు. స్టాఫ్ సెక్రటరీ బి. జయరామ్, సైన్స్ ఉపాధ్యాయులు ఎల్. పరమేశ్వర్, బి.స్వరూప విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ సైన్స్ ఎగ్జిబిషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇతర ఉపాధ్యాయులు రాములు, రాజయ్య, కవిత, ఉపేందర్, శత్రు, సారయ్య తదితరులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. పాఠశాల తరఫున విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.




# త్రాగునీటి సమస్యను పరిష్కరించడమే ధ్యేయం: దొంతి

**నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణానికి త్రాగునీటి ఎద్దడిని తీర్చేందుకు గత ఐదు రోజుల క్రితం ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సర్వేలు నిర్వహించి 30 కోట్ల రూపాయలతో అంచనాలను నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని కలిసి నివేదికను అందించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో చర్చించి మిషన్ భగీరథ నీటిని గ్రామాలకు మాత్రమే పరిమితం చేస్తూ నర్సంపేట మున్సిపాలిటీ పట్టణంలో 70 వేల మంది ప్రజలు 45000 ఓటర్లు కలిగిన పట్టణ ప్రజలకు పెద్ద మొత్తంలో నీటి సౌకర్యం కల్పించేందుకు 24/7 త్రాగునీరు అందించాలని సంకల్పంతో ముఖ్యమంత్రిని కోరగా వారు



సానుకూలంగా స్పందించి వెంటనే నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తలాపున సముద్రం పెట్టుకొని చాప దూపకు ఏడ్చినట్లుగా నీటి వనరులు ఉన్నప్పటికీ పట్టణంలో ప్రజలకు త్రాగునీరు సమస్యగా మారిందని అటి సమస్యను పాకాల వాగు, దూ సముద్రం చెరువుల ద్వారా డీ ఫ్లోరైడ్ ప్రాజెక్టుకు అనుసంధానం కల్పిస్తూ పట్టణ ప్రజలకు రాబోయే 30 సంవత్సరాల వరకు ఎలాంటి త్రాగునీటి సమస్య లేకుండా పరిష్కరించడానికి దృఢ సంకల్పంతో పనిచేస్తున్నామని రాబోయే 3 నెలలు పూర్తి సమస్యలు పరిష్కరించి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, ఇండస్ట్రియలిస్ట్ పడదెల నవీన్ రావు, గుర్లపాడు సర్పంచ్ కదారి,కట్టయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండెం రతన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

## -చైర్ పర్సన్ పెండెం

**నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో శనివారం స్థానిక కౌన్సిలరు పొన్నాల మనీషాప్రకాష్ ఆధ్వర్యంలో న నర్సంపేట మున్సిపాలిటీ చైర్ పర్సన్ పెండెం లక్ష్మీరామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తాలు పర్యటించి పలు సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణం తోపాటు వార్డుల సమగ్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు సకాలంలో అందించడమే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. వార్డు పర్యటనలో భాగంగా వార్డులోని ఎస్టీ హాస్టల్ ను సందర్శించి విద్యార్థుల బాగోగులు తెలుసుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా ఇటీవల వార్డులో ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగింది. స్థానిక కౌన్సిలర్ మనీషా ప్రకాష్ వార్డు పర్యటనలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు అదనంగా ఇవ్వాలని కోరారని, వార్డులో సైడ్ కాలువలతో పాటు సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని మా దృష్టికి నేడు తీసుకురావడం జరిగిందని, త్వరలోనే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లి వార్డుకు అవసరమైన ఇంద్రమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, సైడ్ కాలువలు నిర్మాణాలు చేపట్టి వార్డు ప్రజల సమస్యను తీరుస్తామన్నారు. మున్సిపల్ అధికారులు, సిబ్బంది సహకారంతో పారిశుధ్య సమస్య లేకుండా చేసి మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నిరంతరము వార్డులో వార్డు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఎమ్మెల్యే మాధవరెడ్డి



సహకారంతో పార్టీలకు అతీతంగా వార్డులను అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, సానిటేషన్ ఎస్సై శ్యామ్, 22వ వార్డు కౌన్సిలర్ బాణాల ప్రసన్నశ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, మాజీ ఎంపీటీసీ దారంగుల కొమురయ్య, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాను స్వామి, వరంగంటి కుమార్, విష్ణు, జగదీశ్వర్, సురేందర్, తొండల శ్రీను, నాగరాజు, జన్ను శ్రవణ్, నమైండ్ల రమేష్, దండుగుల విజయ్, అశోక్ , జంగా సాయి, వార్డు ఆఫీసర్లు, వార్డు జవాన్లు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి

**నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మార్చి 3, 4వ తేదీలలో జరుగు పీడీఎస్‌యు జాతీయ ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని పీడీఎస్‌యు జిల్లా అధయక్షులు కొమ్ముక రవి అన్నారు. శనివారం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ జాతీయ మహాసభల్లో దేశంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలపై, విద్యార్థుల హక్కులకై అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం 2020 విద్యను వ్యాపార సరుకుగా మార్చివేసి వ్యాపారీకరణ, కాషాయికారణ, కార్పోరేటీ కరణను పెంచే విధంగా ఉందని దేశంలోని ప్రభుత్వ యూనివర్సిటీల్లో కులం పేరుతో, మతం పేరుతో విద్యార్థుల మధ్య వివక్ష లను పెంచి పోషించే విధంగా విధానాలను ప్రకటిస్తున్నారని, యూజీసీ లాంటి రాజ్యాంగ



సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని నిర్వీర్యపరుస్తున్నారని అన్నారు. యూజీసీ, ఏఐసిటి ఈఎన్ సీ ఈ అర్ టి లను రద్దు చేసి భారత ఉన్నత విద్యా కమిషన్ క్రింతకు తీసుకురావడం మొత్తం విద్యారంగాన్ని కేంద్రం తమ గుప్పిట్లో పెట్టుకోవడమేనని విమర్శించారు. దేశంలోకి విచ్చలవిడిగా విదేశీ ప్రైవేట్ యూనివర్సిటీలను అనుమతులు ఇస్తూ పేద వర్గాలకు ఉన్నత విద్యను దూరం చేస్తున్నారని అన్నారు. లక్షలాది మంది విద్యార్థులు తమ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకుని ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం బయటకు వస్తుంటే వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాల విఫలమయ్యారని అన్నారు. విద్యలో శాస్త్రీయ సాంకేతిక అంశాలను చేర్చకుండా కర్మకాండ సిద్ధాంతం, జ్యోతిష్య శాస్త్రం, ఇతిహాసాలు, పుక్కిటి పురాణాలను చేర్చడం వలన భారతదేశాన్ని మూఢత్వం వైపు నడిపిస్తున్నారని అని అన్నారు. ఇంకా ఈ జాతీయ మహాసభల్లో విద్యారంగంలో ఉన్నటువంటి మేధావులు వివిధ విద్యా అంశాలపై చర్చించి భవిష్యత్తు విద్యార్థి ఉద్యమ కార్యాచరణను బలోపేతం చేయడానికి, వేలాదిగా విద్యార్థులు ఈ మహాసభల్లో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. ఈ డివిజన్ నాయకులు భరత్. రాజు. శివ. సంతోష. సాయిరాం రమేష్ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# నాగరాజుపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనుల ప్రారంభం

**నల్లబెల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మండలంలోని నాగరాజుపల్లి గ్రామంలో సీసీ రోడ్లను శనివారం గ్రామ సర్పంచ్ ఎరుకల లలిత రఘు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సీసీ రోడ్డు నిర్మాణం వల్ల 5వ వార్డు ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు గ్రామ అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ప్రజల సహకారం, నాయకుల కృషి కలిసి వస్తే అభివృద్ధి సాధ్యమవుతుందనే దానికి ఇది మంచి ఉదాహరణ అన్నారు. గ్రామం మరింత అభివృద్ధి పథంలో



ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి విష్ణు, 5వ వార్డు సభ్యులు, మద్దిమేడారం ట్రస్ట్ చైర్మన్ పబ్బు రాజేష్ గౌడ్, 6వ వార్డు సభ్యులు ఊటుకూరి కృష్ణగౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు బైరి వెంకటేశ్వర్లు, వొళ్లె పైడి, క్లస్టర్ ఇంచార్జి ఏడాకుల సంపత్ రెడ్డి, చిట్యాల ఉపేందర్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు ఆకుల సతీష్, శేఖర్, సన్నీ, రఘుపతి, సంపత్, రవి, వీరస్వామి, ఎల్లయ్య, మల్లయ్య, భిక్షపతి, రాజు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా టైలర్స్ డే వేడుకలు

**నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



పట్టణంలో టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గట్ల శ్రీనివాస్ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ టైలర్స్ డే కుట్టు కళకు గౌరవం తెలిపే ప్రత్యేక దినోత్సవం మన రోజువారీ జీవితంలో దుస్తులు ఎంత అవసరమో చెప్పనక్కర్లేదన్నారు. కానీ ఆ దుస్తులు మనకు అందంగా, సౌకర్యంగా తయారయ్యే వెనుక ఉన్న శ్రమను మనం చాలాసార్లు గమనించమన్నారు. ఆ శ్రమకు ప్రతీకగా నిలిచే వ్యక్తి టైలర్ అని, కుట్టు కళను వృత్తిగా చేసుకుంటూ, మన అవసరాలకు తగినట్లుగా దుస్తులను రూపొందించే టైలర్లకు తెలపడానికి జరుపుకునే ప్రత్యేక దినమే టైలర్స్ డే అన్నారు. ఈ కార్యక్రమంలో టైలర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రామగిరి రవి,ఫైతర్ వెంకటేష్,ప్రధాన కార్యదర్శులు న్యాతిని రవి, కోశాధికారి రామగిరి రవి, కార్యవర్గ సభ్యులు ప్రకాష్, కమిటీ సభ్యులు కర్ర కృష్ణ, మధు, సంగ సత్యనారాయణ, సాయి బాబా, గట్ల రాంచందర్, సందీప్ పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యాన్ని రక్షించండి

**నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించిన కారణంగా, నర్సంపేట పట్టణం లో ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్లను నియంత్రించి, ప్రజా ఆరోగ్యాన్ని రక్షించాలని మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్ కు డివిజన్ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు వినతి పత్రమును అందజేశారు.నర్సంపేట పట్టణ ఫంక్షన్ హాల్స్, హోటల్స్ ,టిఫిన్ సెంటర్స్, టి సెంటర్స్ లలో ప్రజలు ఎక్కువగా అతి పలుచటి ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్స్ లను వాడుతూ, అనారోగ్య బారిన( క్యాన్సర్) పడుతున్నారు. ఇందులో భాగంగా మున్సిపల్ కమిషనర్ ఫంక్షన్ హాల్స్,టెంట్ హౌస్,హోటల్స్, టి సెంటర్స్ యజమానులని పిలిపించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వినియోగించకుండా వారికి అవగాహన కల్పించి,ప్రజా ఆరోగ్యాన్ని రక్షించే చర్యలు తీసుకోవాలని డివిజన్ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు కోరారు. దీనికి కమిషనర్ స్పందించి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిర్మూలన కొరకు తగిన కార్యాచరణ రూపొందించి,ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుటకు అన్ని వర్గాల ప్రజల సహకారంతో నియంత్రించుకుంటూ, ప్రజా ఆరోగ్యాన్ని రక్షిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్అర్ సేవా స్వచ్ఛం దసంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్,ప్రతిభ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గిరిగాని సుదర్శన్,స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, సంస్థల సభ్యులు వెంకటస్వామి, తంగెళ్ల రవికాంత్ లు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి

**నర్సంపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



విద్యార్థులు చిన్ననాటి నుండి సైన్స్ పై ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా ఉత్తమ ఫలితాలు పొందు తారని డీఎంహెచ్‌వో సాంబశివా రావు అన్నారు. శనివారం కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల మేరకు మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్( బాలికల) నర్సంపేటలో నేడు స్ఫూర్తి కార్యక్రమం సైన్స్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభించి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భారతదేశానికి భావి భారత పౌరులు కాబట్టి వారికి తెలువవలసిన కొన్ని మెళుకువలు అందులో ప్రధానంగా శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన ఆరోగ్య ము పౌష్టికాహారము అలవర్చుకున్నట్లయితే మంచి పౌరులుగా తయారవు తారని తెలిపినారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వా రిపై సానుభూతి, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీపాల, ఉపాధ్యాయులు, సిసి నాగరాజు, పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు డిజిటల్ ఎంప్లాయిమెంట్ ద్వారా ఉపాధి అవకాశాలు

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**

డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ , ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు వైఎస్ కే ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వివిధ కోర్సులలో నిరుద్యోగ యువకులకు ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ అధికారి జిఎం సిద్ధార్థ ప్రకటనలో తెలిపారు.. స్టాప్ స్కిల్ కస్టమర్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్ బిజినెస్ ప్రాసెస్ మేనేజ్మెంట్, బ్యాంకింగ్, ఫైనాన్సియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ వంటి అంశాలపై ఉపాధి అవకాశాలు కల్పించినట్లు ఆయన తెలిపారు శిక్షణ అనంతరం ఉపాధి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఉచిత శిక్షణకు కావాల్సిన ఆధార్, పాన్ కార్డు, విద్యార్హత సర్టిఫికెట్లు జిరాక్స్ పత్రాలతో టాస్క్ కార్యాలయం ఐటి టవర్ కరీంనగర్ నందు మార్చి 2 నుండి 22వ తేదీ వరకు ఆసక్తి గల అభ్యర్థులు ఈఆర్ కోడ్ స్కాన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు.

## సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో జిల్లా టాపర్ గా నిలిచిన బావుసింగ్ పల్లి విద్యార్థి గౌతమ్

**చిట్యాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**



మండలంలోని బావుసింగ్ పల్లి గ్రామానికి చెందిన చిందం గౌతమ్ ఆల్ ఇండియా సైనిక్ స్కూల్స్ ఎంట్రన్స్ టెస్టు 2026 ఫలితాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచారు. 9వ తరగతి ప్రవేశాల కోసం నిర్వహించిన ఈ జాతీయ స్థాయి పరీక్షలో గౌతమ్ రికార్డు స్థాయి ర్యాంకులతో జిల్లా టాపర్ గా నిలిచి జిల్లా, మండల, గ్రామ ఖ్యాతిని చాటారు. అతని ప్రతిభకుమూడు అగ్రశ్రేణి ర్యాంకులు సాధించడం విశేషం. కాటారం మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో విద్యనభ్యసిస్తున్న గౌతమ్ అత్యంత ప్రతిభావంతుడిగా క్లాసులో మొదటి ర్యాంకు సాధించేవాడని పాఠశాల యాజమాన్యం తెలిపారు. జిల్లా టాపర్ తో పాటు, స్టేట్ ఫోర్త్ ర్యాంకు, ఆల్ ఇండియా లేవల్ ల్లో 240 ర్యాంకు సాధించారు. గ్రామానికి చెందిన చింతం హాసిని, భాస్కర్ దంపతుల కుమారుడైన గౌతమ్ ను కాటారం మండలంలోని ఆదర్శ హై స్కూల్లో 8వ తరగతి చదువుతున్నట్లు చెప్పారు. గౌతమ్ సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించడం పట్ల కరస్పాండెంట్ కార్తీక్, గ్రామస్తులు, తల్లిదండ్రులతో పాటు, గౌతమ్ కు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ పొగడ్తలతో ముంచెత్తారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:**



జాతీయ విజ్ఞాన దినోత్సవ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఇందులో దాదాపు 150 ప్రదర్శనలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ సైన్స్ రిసోర్స్ పర్సన్ స్వామి, డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కవిత హాజరై ఆసక్తిగా ప్రదర్శనలను చూస్తూ, విద్యార్థులను పలు ప్రశ్నలు అడుగుతూ వారి నుండి సమాధానాలు వింటూ ఉత్తమమైన వాటిని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి ప్రసాద్, శ్రీ చైతన్య పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఎజిఎం పద్మాకర్, కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొనీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంగన్వాడీలోనే నాణ్యమైన పౌష్టికాహారం

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త:**



అంగన్వాడీ కేంద్రాల్లోనే నాణ్యమైన పౌష్టికాహారం చిన్నారులకు లభిస్తుందని స్థానిక సర్పంచ్ చాట్ల విజయ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో ఎర్లీ చైల్డ్ హుడ్కర్ అండ్ ఎడ్యుకేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక గ్రామ సర్పంచ్ చాట్ల విజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో మెరుగైన విద్యుతో పాటు నాణ్యమైన పౌష్టికాహారం పిల్లలకు అందించడం జరుగుతుందని ప్రభుత్వం బాలింతలకు, గర్భిణి స్త్రీలతో పాటు మూడేళ్ల చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నారని, తల్లిదండ్రుల ప్రమేయంతో తమ పిల్లల అభివృద్ధి పురోగతి గురించి చర్చించడానికి ప్రారంభవిద్య యొక్క ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడానికి అంగన్వాడీ కేంద్రం చక్కటి వేదికని అన్నారు. విద్యార్థులకు ఆట పాట కథ పూర్వ గణిత భావన సృజనాత్మక శాస్త్రీయ పరిజ్ఞానంతో కూడిన విద్యను మరియు ఆటపాటలతో అందించిన విద్య వల్ల పిల్లలు శారీరకంగా మానసికంగా అభివృద్ధి చెందుతారని ఆమె అన్నారు. అంగన్వాడీటీచర్ అనిత, ఉపసర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు, వార్డు సభ్యులు గుడిమల్ల జయసుధ రమేష్, అర్షం మహేష్, బాలింతలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## మార్చి 3న కాళేశ్వరం ఆలయం మూత

### కేతగ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా నిర్ణయం

**మహాదేవపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం మార్చి 3వ తేదీన మూసివేయబడుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ ) శనివారం ప్రకటనలో తెలిపారు. కేతగ్రస్త చంద్రగ్రహణం కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వచ్చే మంగళవారం (మార్చి 3, 2026) కేతగ్రస్త చంద్రగ్రహణం సంభవించనుంది. ఈ నేపథ్యంలో శాస్త్రోక్తంగా దేవాలయ ద్వార బంధనం చేయనున్నారు. మంగళవారం ఉదయం 6:30 గంటల నుండి ఆలయ తలుపులు మూసివేస్తారు. పునఃప్రారంభం మరుసటి రోజు బుధవారం (మార్చి 4, 2026) ఉదయం ఆలయ శుద్ధి, సంప్రోక్షణ మరియు ఇతర ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. భక్తుల దర్శనం బుధవారం ఉదయం 7:00 గంటల నుండి భక్తులను యథావిధిగా దర్శనానికి అనుమతిస్తారు. గ్రహణ కాలంలో ఆలయంలో ఎలాంటి అర్చనలు, అభిషేకాలు నిర్వహించబడవని, భక్తులు మరియు యాత్రికులు ఈ మార్పును గమనించి సహకరించాలని కార్యనిర్వహణాధికారి కోరారు.






## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ జెడ్పిటిసి తిరుపతిరెడ్డి

**చిట్యాల,ప్రభాతవార్త ఫిబ్రవరి 28 :**



మండలంలోని, నవాబ్‌పేట గ్రామానికి చెందిన, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, భార్య కసిరెడ్డి రమ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న టేకుమట్ల మాజీ జెడ్పీటీసీ పులి తిరుపతి రెడ్డి శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నవాబ్‌పేట మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయిసుధ రత్నాకర్ రెడ్డి , సర్పంచ్ పర్లపల్లి రవి , కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు సాయికృష్ణ , గ్రామ సీనియర్ నాయకులు చింతనిప్పుల మధు, తదితరులు పాల్గొన్నారు .

## విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### చిట్యాల సబ్ డివిజన్ ఏడిఈ సుందర కుమార్

**చిట్యాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:**



విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పని చిట్యాల సబ్ డివిజన్ ఏడిఈ సుందర కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు శనివారం మండలంలోని వరికోలుపల్లి, కుమ్మరిపల్లి గ్రామాలలో ట్రాన్స్ కో ఏఈ చంద్రశేఖర్, సర్పంచ్ పుష్పలత, ఉపసర్పంచ్ సుధాకర్, హెడ్ కానిస్టేబుల్ చంద్రమోళి, విద్యుత్ సిబ్బంది, రైతులతో కలిసి గ్రామాన్ని సందర్శించారు. కొంతమంది రైతులు అక్రమంగా విద్యుత్ వైర్లకు సర్వీస్ వైర్లను తగిలించి పంట పొలాలకు , జంతువుల వేటకు ఫెన్సింగ్ వేస్తున్నట్లు గుర్తించినట్లు చెప్పారు. దీంతో వినియోగదారులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. విద్యుత్తు సౌర్యానికి పాల్పడుతున్న విద్యుత్ వైర్లను తొలగించినట్లు ఏడిఈ తెలిపారు. ఇకమీదట ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట రైతులు ప్రభాకర్, రమేష్, సర్వేశ్వరం, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ కార్మికుడికి సన్మానం

**భూపాలపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఫైవ్ ఇంక్లైన్ గని ఆవరణంలో సింగరేణి లో 61 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకుని పదవి విరమణ పొందుతున్న పల్లె కొమురయ్య ట్రామర్ ను ఏఐటీయూసీ ఆధ్వర్యంలో బ్రాంచి కమిటీ సభ్యులు రవికుమార్, వి మల్లికార్జున్ రావు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఫిట్ సెక్రటరీ దోర్నాల తిరుపతి మాట్లాడుతూ వారి శేష జీవితం సుఖశాంతులతో గడపాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి నారాయణమూర్తి, నాగేంద్రబాబు, రాజేందర్, తిరుపతి రెడ్డి, ప్రకాష్, కొండపల్లి శ్రీనివాసరావు, జొన్న రాజు, కత్తెర శాల, బిల్లం శ్రీనివాస్, సమ్మిరెడ్డి, అసన్, సాంబయ్య, రాజేందర్, రఘు రాజు, ప్రవీణ్, చందు, జాకీర్, రవి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

### అలరించిన విద్యార్థుల ప్రయోగాలు

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త:**



మండలంలోని కోర్కిశాల మోడల్ స్కూల్ తో పాటు మండలంలోని పలు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులు, మోడల్స్, పోస్టర్ ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ తాళ్లపెల్లి రాకేష్ మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానశాస్త్రంపై ఆసక్తి పెంచుకుని భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. శాస్త్రం మన జీవితాన్ని అభివృద్ధి చేసే శక్తివంతమైన సాధనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సైన్స్ ఉపాధ్యాయులు, రామకోటేశ్వర్, శ్రీకాంత్, వినయ్ కుమార్, రాజ్ కుమార్, రమలు క్విజ్ పోటీలు, సైన్స్ ఎగ్జిబిషన్, ప్రయోగాల ప్రదర్శనలు నిర్వహించగా విద్యార్థులు రంగోలిలో ఉత్సాహంగా పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..

# ఆరోగ్య తెలంగాణ 100రోజుల యాక్షన్ ప్లాన్‌పై అవగాహన

**-జిల్లా వైద్యశాఖ అధికారి**

**డాక్టర్ బి.రవిరాథోడ్**

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి28(ప్రభాతవార్త):

ఆరోగ్య తెలంగాణ 100రోజుల యాక్షన్ ప్లాన్ గురించి జిల్లాలోని రాష్ట్రీయ బాల స్వస్థ వైద్యాధికారులకు, జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ సిబ్బందికి జిల్లా వైద్యా అధికారి రవిరాథోడ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డియంహెచ్‌వో రవిరాథోడ్ మాట్లాడుతూ మార్చి 4నుండి ఈ కార్యక్రమం



ప్రారంభమవుతుందని 6-18సంవత్సరాల పిల్లలందరికి ప్రభుత్వ రెసిడెన్సి స్కూల్ పిల్లలను స్క్రీనింగ్ చేయడం, పిల్లల్లో న్యూట్రిషన్ డెఫిషియన్సీ గుర్తించడం, రక్తహీనత ఉన్న పిల్లలను గుర్తించడం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం, మానసిక రుగ్మతలను గుర్తించడం, ఒత్తిడి నివారణకు యోగా కౌన్సిలింగ్ నిర్వహించడం లాంటి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లక్ష్మినారాయణ, డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ ప్రత్యూష, కె.వి రాజు, స్వామి, అనిల్, కవిత, ఆర్‌బిఎస్‌కె బృందాలు, సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలకు తరలిరావాలి

**-కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ వీరన్ననాయక్**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:





శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకొని నేడు మరిపెడ ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించే జయంతి ఉత్సవాలకు బంజారాలు అధిక సంఖ్యలో తరలిరావాలని కురవి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ధరావత్ వీరన్ననాయక్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా నేడు ఉదయం 9గంటలకు కురవి నుండి మరిపెడ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోత్ రామచంద్రునాయక్ హాజరై బోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గ బంజారా సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## సేవాలాల్ జయంతి ముగింపు వేడుకలో పాల్గొన్న నాయకులు

బయ్యారం,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:



శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ముగింపు వేడుకలకు ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచన మేరకు బయ్యారం మండలం సింగారం సర్పంచ్ సపావత్ సరస్వతి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో గ్రామ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు లాల్య, భద్రు, సెట్రాం, వెంకటేష్, మహేష్, రమేష్, సురేష్, వీరన్న, హరీష్, బాబు, రమేష్, సంతోష్, నవీన్, నరేందర్, వంశీ, బావ్‌సింగ్, శంకర్, గోపి, భారత్, శేఖర్, వంశీ, సిద్దు, సాయి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రు మరణం బాధాకరం

బయ్యారం,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:



మండలంలోని లక్ష్మినర్సింహపురం గ్రామ సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసి గ్రామ కమిటీ సీనియర్ నాయకులు మడిపెద్ది రామచంద్రు గుండెపోటుతో మరణించారు. విషయం తెలుసుకున్న సిపిఐ(ఎం.ఎల్) జిల్లా నాయకులు చింత వెంకన్న, గుజ్జు దేవేందర్, హలావత్ లింగ్యా, రామచంద్రుల మురళి, మెంగు భగవాన్, గుండెబోయిన లింగమల్లు ఎర్రజెండాను కప్పి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. రామచంద్రు పార్టీలో చేరిన నాటి నుండి అనేక ప్రజా పోరాటాల్లో కీలకపాత్ర పోషించారన్నారు. వారి మరణం బాధాకరమని వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహ్మద్, రవి, ఐలయ్య, లింగమూర్తి, వెంకన్న, శ్రీశైలం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల బకాయిలు చెల్లించాలి

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:



విశ్రాంత ఉద్యోగుల పెండింగ్ బకాయిలను ఏకకాలంలో చెల్లించాలని రేవా జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ, గౌరవ అధ్యక్షులు సోమ గోవర్ధన్‌లు కోరారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మార్చి 2లోగా విశ్రాంత ఉద్యోగుల బకాయిలను ఏకకాలంలో చెల్లించాలని లేనియెడల ధర్నాచౌక్ వద్ద ఆమరణ నిరాహారదీక్ష చేపడుతానని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ప్రకటించారని ఈ దీక్షలో అధికసంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. మురళీధరస్వామి, వెంకటేశ్వర్లు, నిరంజన్‌రెడ్డి, ఉమాదేవి, పద్మ, బిక్షం, చంద్రమౌళి, దర్గయ్య, విజయ్‌కుమార్, ఏసురత్నం, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన బయ్యారం సర్పంచ్

బయ్యారం,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రంలోని అంగన్వాడి కేంద్రాన్ని బయ్యారం సర్పంచ్ గుగులోతు శాంతికిషన్‌నాయక్, ఉపసర్పంచ్ ఏనుగుల ఉమా సందర్శించారు. పిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న పాలు, గుడ్లు, బాలామృతం పిల్లలను తల్లులను అడిగి తెలుసుకున్నారు. కాకతీయ నగర్‌లో మంచినీటి పైప్‌లైన్ పగలడంతో మంచినీరు రాక కాలనీవాసుల ఇబ్బంది చూసిన సర్పంచ్ గ్రామపంచాయతీ నిధులతో పైప్‌లైన్ మరామత్తులు చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బానోత్ సునిత, అజయ్, లతీఫ్, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## గార్ల బాలికల పాఠశాలలో సైన్స్ సంబురాలు

గార్ల,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:



సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గార్ల ప్రభుత్వ బాలికల పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవులపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ సైన్స్‌కు, మానవ జీవితానికి విడదీయలేని సంబంధం ఉందన్నారు. నేడు మానవుడు అనుభవిస్తున్న అనేక సదుపాయాలకు సైన్స్ మూలమని కొనియాడారు. అనంతరం సివి రామన్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఎర్ల అప్పయ్య, సల్మా, సుందర్ కుమార్, వెంకటిరెడ్డి, సురేందర్ రెడ్డి, అబ్బుల్ ఖదీర్, రజిని, అశ్విని, బాలయ్య, నర్సింహస్వామి, నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిని కలసిన రాంచందర్‌రావు

మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మహబూబాబాద్ జిల్లా టిడిపి పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల అంబేద్కర్ కోనసీమ వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయ బోర్డు సభ్యునిగా తెలంగాణ నుండి నియమించినందున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కొండపల్లి రామచంద్రమ్మ, టిడిపి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్ చంద్వ్యాస్, నాగేశ్వర్‌రావు, మనీష తదితరులు ఉన్నారు.



## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

చిన్నగూడూరు,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని పగిడిపల్లి సర్పంచ్ సుగుణమ్మ అన్నారు. శనివారం మండలంలోని పగిడిపల్లి గ్రామంలో జెసిబి సహాయంతో పిచ్చి మొక్కలను తొలగింపజేశారు. ప్రతి ఒక్కరు తమ ఇంటి చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, బిక్కు, కిరణ్, వెంకన్న, యాకన్న, పంచాయతీ అధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## జగ్గుతండా పాఠశాలలో సైన్ దినోత్సవం

బయ్యారం,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:



మండలంలోని జగ్గుతండా పంచాయతీ ఎంపి యుపిఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బొల్లి జయంతివెంకటకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సివి రామన్ సైన్స్ రంగంలో చేసిన అద్భుతమైన విజయాలను విద్యార్థిని విద్యార్థులకు గుర్తుచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుంజ వీరస్వామి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# పాకాలేరులో ఇసుక తోడేళ్లు.పగలు ఇసుక డంపులు

## రాత్రి యథేచ్ఛగా తొలకాలు

**బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 28.**



బయ్యారం మండలంలో జగ్గుతండ గ్రామ శివారు పాకలేటిలో ఇసుకాసురులు రోజురోజుకు రెచ్చిపోతున్నారు.ధనార్జనే ధ్యేయంగా హద్దు మీరి ఇసుక తోడేళ్ల అవతారమెత్తారు.విచ్చలవిడిగా పగలు,రాత్రి అనే లేకుండా ఇసుకను తరలిస్తున్నారు.ఈ క్రమంలో ఇసుక మాఫియాకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది.దమ్ముంటే పట్టుకోండి అనే విధంగా రాత్రిళ్లు ఇసుక రవాణా చేస్తున్నారు.అధికార యంత్రాంగం నిఘా పెట్టిన ఇసుక మాఫియా ఆగడం లేదు.ప్రభుత్వం నిబంధనలు తమకేం పట్టవన్నట్లు రెచ్చిపోతూ సహజ సంపదను విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారు.పగలు ఇసుక పాకాలేరు నుండి ఒడ్డుకు డంప్ చేసి రాత్రి అవ్వగానే తొలకాలు సాగిస్తున్నారు.బయ్యారం మండల కేంద్రంతోపాటు మండలంలోని పాకాలేరు, ఆలిగేరు పరీవాహక ప్రాంతంలోని అక్రమ ఇసుక మాఫియా రెచ్చిపోతున్నారు.ఇష్టం వచ్చినట్లు వాగులు, వంకలను తోడేస్తున్నారు .ప్రభుత్వం నిబంధనలు తమకేం పట్టవన్నట్లు రెచ్చిపోతూ సహజ సంపదను విక్రయిస్తూ జేబులు నింపుకుంటున్నారు.ఈ విషయంపై తహశీల్దార్ నాగరాజును వివరణ కోరగా మండలంలో అనుమతులు లేకుండా అక్రమ ఇసుక డంప్ చేసిన,రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకొని వాహనాలు సిజ్ చెయ్యడం జరుగుతుందన్నారు.

---

## తొర్రూరు వార్త

# బయ్యారంలో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం

## గార్ల బయ్యారం సీఐ రవీందర్

**బయ్యారం,ప్రభాత వార్త,ఫిబ్రవరి 28**



బయ్యారం మండల కేంద్రంలో జిల్లా ఎస్పి డా.శబరిష్ ఆదేశాలమేరకు బయ్యారం పోలీస్ శాఖ,సూర్య కంటి ఆసుపత్రి వారి సహకారంతో అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా బయ్యారం రైతు వేదికలో శనివారం డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.డ్రైవర్లకు కంటి చూపు ద్వారానే రహదారిపై అవగాహన ఉంటుందని,వాహనాలను నడిపే ప్రతి డ్రైవర్‌కు స్పష్టమైన కంటిచూపు అత్యంత అవసరమని,కంటిచూపు లోపాలు రోడ్డు ప్రమాదాలకు ఒక ప్రధాన కారణమని,డ్రైవర్ల కంటి చూపు సరిచేసే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు సీఐ రవీందర్ తెలిపారు.సూర్య కంటి ఆసుపత్రి డాక్టర్ ఉస్మాన్ అలీ బృందం బయ్యారానికి చెందిన సుమారు 120 మంది డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగు సూచనలు చేసి,ఐ డ్రాప్స్,మందులు అందించారు.డ్రైవర్ నారాయణకు కంటి ఆపరేషన్ చేశారు.ఈ కార్యక్రమం ద్వారా రహదారి భద్రతపై డ్రైవర్లలో చైతన్యం కల్గించదని సీఐ రవీందర్ తెలిపారు. ఎస్ఐలు తిరుపతి, సాయికుమార్,మైబూబీ,సూర్య కంటి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మాధవరావు,నందిని, జాన్సీ,శైలజ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి సైన్స్ విజ్ఞానంపై ఆధారపడి ఉంటుంది

## తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంఈఓ రఘుపతి

**చిట్యాల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**



దేశాల అభివృద్ధి సైన్స్ విజ్ఞానంపై ఆధారపడి ఉంటుందని తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్, ఎంఈఓ కోడెపాక రఘుపతి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా మండలంలోని హై స్కూల్, మోడల్ స్కూల్, కాకతీయ హై స్కూల్, ఒడితల వివేకానంద హై స్కూల్ , సాంఘిక సంక్షేమ ఆశ్రమ పాఠశాల ల్లో ఎగ్జిబిషన్ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. హైస్కూల్లో ఎంఈఓ రఘుపతి, కాకతీయ హైస్కూల్లో తహసిల్దార్ ఇమామ్ బాబా షేక్ లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు . విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానం పట్ల ఆసక్తి చూపాలని కోరారు. కార్యక్రమాలలో సాంఘిక సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల/ కళాశాల ప్రిన్సిపల్ గోల్కొండ బిక్షపతి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, హై స్కూల్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయుడు బొమ్మ రాజమోళి, కాకతీయ హై స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్, వివేకానంద హై స్కూల్ కరస్పాండెంట్ గోళ్ళ సతీష్, ఉపాధ్యాయులు, నీలిమారెడ్డి, బుర్ర సదయ్య, రామ్ నారాయణ, ఉస్మాన్ అలీ, శంకర్, సుజాత, బుజ్జమ్మ, రవీందర్, గోపగాని భాస్కర్, చిట్టి భాస్కర్, వందన, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్

**వరంగల్ సిటి ఫిబ్రవరి28 ప్రభాతవార్త**




తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి కార్పొరేషన్ విధానం అమలు చేయకపోతే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ప్రత్యక్ష పోరాటాలు తప్పవని ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్ స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్ హెచ్చరించారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర నాలుగోవ మహాసభలు వరంగల్ జిల్లా కేంద్రంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వరంగల్ సీకేఎం ఆసుపత్రి నుండి పెద్ద ఎత్తున కార్మికులు కదం తొక్కారు. మహాసభల ను రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసఫ్ ప్రారంభించారు.కార్మిక ఉద్యమంలో అశువులు బాసిన అమరవీరుల స్మారక స్థూపం సాక్షి గా నివాళులర్పించారు.ఎండి యూసుఫ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ సూపర్వైజర్ కార్మికులు ప్రాణాలకు తెగించి పని చేస్తున్న వేతనాలకు నోచుకోవడం లేదన్నారు.కేవలం ఏజెన్సీ జేబుల్లోకి ప్రభుత్వ సంపద వెళుతుందని మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్మికులకు ఉద్యోగ భద్రతకు నోచుకోకుండా దినదిన గండంగా జీవనం సాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ సెక్యూరిటీ పేషెంట్ కర్ సూపర్వైజర్ కార్మికుల జీతభత్యాలు చెల్లింపులకై రాష్ట్రం ప్రభుత్వం అమలు చేస్తున్న ఏజెన్సీ విధానం పూర్తిగా లోప భుష్టమైనదని దీని ఆసరాగా చేసుకొని కాంట్రాక్టర్లు అవినీతి అధికారులు లబ్ధి పొందుతున్నారు.జీవోలు ఆదేశాల ప్రకారం మాత్రం వేతనాలు పిఎఫ్ ఈఎస్ఐలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.కాలం చెల్లిన పాత ఏజెన్సీలను రద్దుచేసి కార్మికుల 26వేల కనీస వేతనం అమలు చేయాలని లేదంటే పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ నాయకులు,కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# జర్నలిజం సమాజాన్ని ప్రతి బింబిస్తుంది

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

ప్రస్తుత సమాజాన్ని జర్నలిజం ప్రతిబింబిస్తుందని కాకతీయ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగం అధిపతి, పాలకమండలి సభ్యులు, దూరవిద్య కేంద్రం సంచాలకులు, ప్రొఫెసర్ బి. సురేష్‌లాల్ తెలిపారు. 2025-26, జర్నలిజం విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ విభాగ అధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ప్రొఫెసర్ సురేష్ లాల్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జర్నలిజం విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు సృజనాత్మక శక్తిని కలిగి ఉండాలన్నారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల డైరెక్టర్ ప్రొఫెసర్ కుంట ఐలయ్య మాట్లాడుతూ జర్నలిజం విద్యార్థులు, జర్నలిస్టులు కాలంతో పాటు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జర్నలిజం విభాగ అధ్యాపకులు నరసింహా రాములు, డాక్టర్ వంగాల సుధాకర్, డాక్టర్ డి. శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ ఎ. సంపత్ కుమార్, నీలం ప్రనూప్ కుమార్, రాజ్ కుమార్, నందిని, అనిల్, మోనిక, ప్రశాంత్, కుమారస్వామి, శివాంజి, కావ్య, సారిక కృష్ణవేణి, గణేష్, రాజు, మోనిక, రాహుల్, పవన్ కళ్యాణ్, స్వామి, నాగేంద్ర, రచన, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# పరిష్కరించాలి ఘనంగా ఖివరల్డ్ టైలర్స్ డేఖి టైలర్ల సమస్యలు పరిష్కరించాలి

**ఇనుగుర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన ఇనుగుర్తిలో ప్రపంచ టైలర్స్ డే వేడుకలను మండల టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షులు రామగిరి యాదగిరి సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాత్రింబవళ్లు కష్టపడి సమాజానికి అందాన్ని ఇచ్చే టైలర్ల జీవితాల్లో మాత్రం చీకట్లు అలముకున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టైలర్ల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. వృత్తిని నమ్ముకున్న వారికి సబ్సిడీపై కుట్టు మిషన్లు, తక్కువ వడ్డీకే రుణాలు మంజూరు చేయాలన్నారు. టైలర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు, ఇనుగుర్తి, చిన్నముప్పారం గ్రామాల ప్రతినిధులు సమ్మయ్య, సూర్యనారాయణ, కేదారి, కుమార్, శ్రీరంగం, మరాఠి చంద్రయ్య, రాజు, చందర్, చంద్రమోళి, ప్రభాకర్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల జీతాల పై మాట్లాడడం సరికాదు

**తొర్రూరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**



తెలంగాణ విద్యా కమీషన్ రిపోర్టులో ఉపాధ్యాయులకు ఎక్కువ జీతాలు ఉన్నాయని పేర్కొనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ధరావత్ కిషన్ నాయక్, బోడా రమేష్ లు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమీషన్ రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి తెలంగాణలోని విద్యా వ్యవస్థను క్షుణ్ణంగా పరిశీలించి నేటి పరిస్థితులకు అనుగుణంగా తెలంగాణ విద్యా వ్యవస్థలో తీసుకురావాల్సి న మార్పులను సూచించాలంటే కమీషన్ మాత్రం ఉపాధ్యాయుల జీతాలు ఎక్కువగా ఉన్నాయని వాటిని కుదించి విద్యా వ్యవస్థకి నిధులు మళ్లించాలనే విధంగా జీతాలపై మాట్లాడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, తరగతి గదికి ఒక ఉపాధ్యాయున్ని నియమిస్తేనే నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు.ఆటోమేటిక్ అడ్వాన్స్ మెంట్ స్కీమ్ ని నిలిపివేయాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు దాదాపు 20 నుండి 25 సంవత్సరాలు పనిచేసిన ఒక్క ప్రమోషనుకు నోచుకోకుండా ఎంతో మంది రిటైర్డ్ అయ్యారని,ఉన్నత పాఠశాల హెచ్ఎంల విషయంలో కూడా పదోన్నతులు 50 శాతం మాత్రమే కల్పించాలని కోరడం అక్షేపనీయమని,ప్రస్తుతం లాగే హెడ్మాస్టర్ల పదోన్నతులు ఉండాలని కోరారు.ప్రీ ప్రైమరీ నుండి 12వ తరగతి వరకు కేవలం ఇంగ్లీష్ మీడియాలోనే బోధన చేయాలనే సిఫారసును పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని, ఒకటి నుండి ఐదవ తరగతి వరకు మాతృభాషలోనే ఉండాలని కోరారు.ఉపాధ్యాయుల జీతభత్యాల విషయం పిఆర్సి పరిధిలో ఉంటుంది కాబట్టి ఈ విషయాన్ని వెంటనే విద్యా కమీషన్ రిపోర్టులో నుండి తొలగించాలని డిమాండ్ చేశారు.

## రాములోరి కళ్యాణానికి గోటి తలంబ్రాలు

**గూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మరి కొద్దిరోజుల్లో జరుపుకోనున్న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా నిర్వహించే శ్రీసీతారాముల కళ్యాణోత్సవానికి మహిళా భక్తులు గోటి తలంబ్రాలు సిద్ధం చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడి మహిళా భక్తులు స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి దేవస్థానంలో గోటి తలంబ్రాలు సిద్ధం చేసి భద్రాచలం రామాలయంలో అందజేసేవారు. కాగా రెండు సంవత్సరాలుగా గోటి తలంబ్రాలను గూడూరులో జరిగే కళ్యాణోత్సవానికే సమర్పిస్తున్నారు. ఈనెల 27న శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని లక్ష్మీనారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీసీతారామ కళ్యాణోత్సవాన్ని నిర్వహించనున్నారు. కళ్యాణోత్సవం సందర్భంగా తయారు చేసే తలంబ్రాల బియ్యంలో ఈ సంవత్సరం కూడా గోటి తలంబ్రాలు కలిపేందుకు నిర్ణయించారు. ఈ క్రమంలో లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో స్వామి వారి భక్తులు చిన్న పిల్లలు, మహిళలతో సహా గోటితో ధాన్యాన్ని



వలిచి బియ్యం తీసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భద్రాచల రాములవారికి గోటి తలంబ్రాలు అందించే సమయం లేనందున గూడూరులో జరిగే కళ్యాణానికి వీటిని సిద్ధం చేస్తున్నట్లు భక్తులు తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 6.30 గంటల నుండి గంట పాటు భగవన్నామ స్మరణ చేస్తూ, భజన పాటలు ఆలపిస్తూ గోటి తలంబ్రాలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా భక్తులు ఈ మహాత్కార్యంలో పాల్గొనాలని కోరారు.

## ఘనంగా సైన్స్ డే వేడుకలు

**. కే సముద్రం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.**

...కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో శనివారం జాతీయ సైన్స్ డే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల శాస్త్రీయ ఆవిష్కరణలతో కళకళలాడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి (ఎంఈఓ) శ్రీ కాలేరు యాదగిరి, భారత ప్రముఖ శాస్త్రవేత్త ది. జు. మరియు మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త తి. శి. రి. ట్టి చిత్రపటాలకు పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, సైన్స్ మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. శాస్త్రీయ దృక్పథం విద్యార్థుల్లో పెంపొందితేనే దేశం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతుందని అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో సమాజంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే పరిశోధనా దృక్పథం అలవరచుకుని కొత్త ఆవిష్కరణలకు దారితీయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన సుమారు 300 ఎగ్జిబిట్లను ఆయన పరిశీలించారు. పర్యావరణ పరిరక్షణ, నూతన శక్తి వనరులు, సాంకేతిక ఆవిష్కరణలు వంటి అంశాలపై విద్యార్థులు రూపొందించిన నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, ఇలాంటి ప్రదర్శనలు



వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని పేర్కొన్నారు. శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో చదవడం విద్యార్థుల అదృష్టమని ప్రశంసించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ చిర యాకాంతం గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి మరియు సృజనాత్మకత పెంపొందించేందుకు పాఠశాల ఎప్పటికప్పుడు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. జాతీయ సైన్స్ డే యొక్క ప్రాముఖ్యతను వివరించి, శాస్త్రవేత్తల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి అందరినీ ఆకట్టుకుంది.

## మద్యపానం సేవించి వాహనాలు నడపరాదు

**కేసముద్రం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త..**




అతివేగంగా వాహనాలు నడపరాదు జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్....వాహనాలను నడిపే ప్రతి డ్రైవర్‌కు స్పష్టమైన కంటిచూపు అత్యంత అవసరమని, కంటిచూపు లోపాలు రోడ్డు ప్రమాదాలకు ఒక ప్రధాన కారణమని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ తెలిపారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని హరిహర గార్డెన్‌లో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష ్యంగా పోలీస్ శాఖ చేపట్టిన"అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా అగర్వాల్ హాస్పిటల్ సౌజన్యంతో లారీ, ఆటో, డీసీఎం, గ్రామపంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షా శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ డా. శబరీష్ కంటి పరీక్ష శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, డ్రైవర్లు తమ కంటి చూపును తరచుగా పరీక్షి ంచించుకోవడం ద్వారా కంటి సమస్యలను ముందుగానే గుర్తించి తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. వాహనాలను నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, అధిక వేగం, నిరక్ష ్యప్పు మరియు ర్యాష్ డ్రైవింగ్‌ను పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. అలాగే వాహనాలలో అధిక లోడ్‌తో ప్రయాణించడం ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు.

అనంతరం జిల్లా ఎస్పీ జర్నలిస్టులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ అడ్మిన్ గంద్రతి మోహన్, కేసముద్రం సీఐ సత్యనారాయణ, ఎస్ఐలు క్రాంతి కిరణ్, రమేష్ బాబు, కరుణాకర్, నరేష్ మరియు పోలీస్ సిబ్బంది, డా. అగర్వాల్స్ వైద్య సిబ్బంది, డ్రైవర్లు పాల్గొన్నారు.

## రగ్బీలో జాతీయస్థాయి పోటీకి ఎంపికైన రిత్విక్ చంద్ర

**కొత్తగూడ, ఫిబ్రవరి 28 ప్రభాత వార్త**




: మండ లంలోని కోనాపురం గ్రామానికి చెందిన బొల్లం రిత్విక్ చంద్ర 9 గ్రేడ్ రగ్బీ క్రీడలో జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక య్యాడు. కోనాపురం గ్రామానికి చెందిన బొల్లం శ్రీధర్ కుమారుడు రిత్విక్ చంద్ర హైదరాబాద్లో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. మహారాష్ట్రలో నిర్వహించన్ను జాతీ య స్థాయి పోటీల్లో రిత్విక్ చంద్ర పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా ఆయనను మండల ప్రజలు అభినందించారు.

## డాక్టరేట్ అందుకున్న కేరళ ఆచార్యన్ బ్రహ్మశ్రీ కుసుమ ప్రదీప్ కుమార్

**కొత్తగూడ ఫిబ్రవరి 28 ప్రభాత వార్త :**

తాంత్రిక, విధాన్ ఆస్ట్రాలజీ జ్యోతిష్య, దివ్య శాస్త్ర విశిష్ట సేవలకు గాను అంతర్జాతీయ సంస్థ ( ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ) నుండి డాక్టరేట్ ఎక్సలెన్స్ అచీవ్మెంట్ అవార్డు అందుకున్నారు గాను తగిన గుర్తింపని శ్రీ ఉదారి దర్శనం గురుస్వామి, యాదాద్రి శ్రీనివాస్ గురు స్వామి, ఇబ్రహీంపట్నం విఘ్నేశ్వర శాస్త్రి గురుస్వామి శ్రీ సుదగాని రాజు గురుస్వామి, శ్రీ సాయి కుమార్ రెడ్డి గురుస్వామి వారి ఆనందాన్ని వ్యక్తం చేశారు. కేరళ తాంత్రిక ఆచార్యన్ బ్రహ్మ శ్రీ డాక్టర్ కుసుమ ప్రదీప్ కుమార్ తంత్రి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు కలిగిన ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ అనుబంధ సంస్థ అయిన ఆసియ ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో తాంత్రిక విధాన్ ఆస్ట్రాలజీ డివినిటీ విభాగంలో ఫిబ్రవరి 28.2026 న తమిళనాడులోని హోసూర్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గౌరవ డాక్టరేట్ అందుకున్నారు






## పేదలకు చేదోడు సిఎంఆర్ఎఫ్



**గూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

ఖరీదైన కార్పోరేట్ వైద్యం చేయించుకున్న పేదలకు సిఎం సహాయనిధి నుండి అందే ఆర్థికసాయం ఎంతో భరోసానిస్తున్నదని మండలంలోని అప్పరాజుపల్లి సర్పంచ్ అజ్మీర భరత్‌నాయక్ అన్నారు. గ్రామానికి చెందిన రామగిరి శ్రీను, పైండ్ల మానసలు ఇటీవల అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకొని సిఎం సహాయనిధి నుండి ఆర్థికసాయం కొరకు ధరఖాస్తు చేసుకోగా శ్రీనుకు రూ.48 వేలు, మానసకు రూ.24 వేలు మంజూరయ్యాయన్నారు. సదరు చెక్కులను శనివారం గ్రామపంచాయతి కార్యాలయం వద్ద సంబంధిత లబ్దిదారులకు అందజేసారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్ర కుమార్, మాదవపెద్ది అమరేందర్‌రెడ్డి, వార్డు సభ్యులు మహేందర్, పి రమ్య, సిహెచ్ వెంకన్న, బి వెంకన్న, ఎం రమేష్, జి ఆంజనేయులు, జి వెంకన్న, ఎం శంకర్, ఇ శ్రీను పాల్గొన్నారు.

## పాఠశాలల్లో సైన్స్ దినోత్సవ సందడి

**గూడూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల్లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ సందడి కొనసాగింది. ఈ సందర్భంగా పాఠశాలల్లో సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలు పాఠశాలల ప్రాంగణాల్లో విద్యార్థులు సైన్స్ విజ్ఞాన సంబంధమైన అంశాలతో కూడిన రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. పలు సైన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. రకరకాల సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి వాంకుడోతు కొమ్మాలు ప్రత్యేకాహ్వానితుడిగా పాల్గొన్నారు. సైన్స్ దినోత్సవ వేడుకల్లో ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవాం

**కొత్తగూడ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ఎంపీ యుపిఎస్ మరియు జెడ్పిఎస్ఎస్ పోగుల్లపల్లి పాఠశాలల లో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సైన్స్ రంగోలి, సైన్స్ ఎగ్జిబిట్స్ ప్రదర్శన, క్విజ్, ఉపన్యాస పోటీలు నిర్వహించడంతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, సునిషిత పరిశీలల ద్వారా కొత్త ఆవిష్కరణలు చేయాలని కోరుతూ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గుమ్మడి లలిత, ఉపాధ్యాయులు సరస్వతి, తీగల రమేష్, నామాల మోహన్, బేబీ మేడం, కల్తీ రాధిక, ఆలూరు శంకర్ ,కే భరత్ తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే నేషనల్ సైన్స్ డే ఉద్దేశం

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**హనుమకొండ టౌన్ ప్రభాతవార్త**

శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే నేషనల్ సైన్స్ డే ప్రధాన ఉద్దేశమని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు.పాల్గొన్నారు. కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన నేషనల్ సైన్స్ డే కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి గారితో కలిసి వరంగల్







పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, విజ్ఞానశాస్త్రమే దేశ అభివృద్ధికి పునాది అని అన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే నేషనల్ సైన్స్ డే ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పరిశోధన, ఆవిష్కరణల ద్వారానే యువత దేశ భవిష్యత్తును నిర్మించగలరని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యా-వైద్య, సాంకేతిక రంగాలకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. హైదరాబాద్ తరువాత రెండో రాజధానిగా వరంగల్ నగర అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పెద్ద కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునే దిశగా కృషి చేయాలని విద్యార్థులకు ఎంపీ సూచించారు. శాస్త్ర రంగంలో మహిళా శాస్త్రవేత్తల పాత్ర కీలకమని, ఈ వేదికపై ఉన్న విద్యార్థుల్లో అనేక మంది భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఎంపీ ఆకాంక్షి ంచారు. కఠిన శ్రమను నమ్ముకుని ముందుకు సాగితే విజయం తప్పక సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యార్థులను అన్ని విధాలా ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, పరిశోధన, ఆవిష్కరణలకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్,ఇస్రో సైంటిస్ట్ డాక్టర్ శేషగిరిరావు, ఎన్ఐటీడబ్ల్యూ ప్రొఫెసర్ ఆంజనేయులు, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఈవి శ్రీనివాస్ ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ శాఖ నేర సమీక్ష సమావేశం

## -జిల్లా ఎస్పి శబరీష్

**మహబూబాబాద్ క్రైమ్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ పోలీస్ స్టేషన్‌లో జిల్లా ఎస్పి డాక్టర్ శబరీష్ ఆధ్వర్యంలో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న హత్యకేసులు, దొంగతన కేసులు, ఇతర ఆస్తి సంబందిత కేసులపై సమీక్షించి పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, నేరస్థులను త్వరితగతిన పట్టకొని కేసుల విచారణలో నాణ్యతను పెంచి శిక్షా శాతం మరింత మెరుగుపరుచాలన్నారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలను



పోలీసులు విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది కృషిని అభినందించారు. జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాల పాటింపు, ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. విజిబుల్ పోలీసింగ్, కమ్యూనిటి పోలీసింగ్ వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టిసారించి ప్రజలకు పోలీసులపై నమ్మకం పెంచే విధంగా పనిచేయాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వివిధ కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా చేసి మంచి పనితీరు, కనబర్చిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పి ప్రశంసించి రివార్డులు అందజేశారు. జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేసి జిల్లాను నేరరహితంగా మార్చేందుకు కృషిచేయాలని జిల్లా ఎస్పి శబరీష్ తెలిపారు.

### జిల్లాను ఆదర్శ ప్రాయస్థితికి తీసుకెళ్లేందుకు

# అధికారులు సమన్వయంతో కృషి చేయాలి

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాను ఆకాంక్షి త స్థితి నుండి ఆదర్శప్రాయ స్థితికి తీసుకెళ్లేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ




సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీతి ఆయోగ్ నిర్దేశించిన విద్యా, వైద్య, సంక్షేమ, వ్యవసాయ, పశు సంవర్ధక వంటి ఐదు అంశాలలో జిల్లాలో నూరు శాతం ప్రగతి సాధించేలా కార్యాచరణ రూపొందించి కచ్చితమైన అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రతి సూచికలో స్థిరమైన పురోగతి సాధించేందుకు శాఖల వారీగా లక్ష్యాలను నిర్ణయించి, నిరంతర సమీక్షల ద్వారా ఫలితాలను సాధించాలని తెలిపారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సమన్వయం పెంపొందించి, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతను మెరుగు పరచాలని సూచించారు.కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమానికి నోడల్ అధికారిగా వ్యవహరించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమం అమలు, సమీక్ష, నివేదికల సమర్పణలో సమగ్ర పర్యవేక్షణ చేపట్టాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంపూర్ణత అభియాన్ ప్రత్యేక అధికారి కృష్ణ కదు, సీపీఓ జవహర్ విద్యా, వైద్య, సంక్షేమ, వ్యవసాయ, పశుసంవర్ధక శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాధ భీమా కేసులను పరిష్కరించాలి

## -జిల్లా జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫి

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి28,ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాద భీమా కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించాలని జిల్లా జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫి తెలిపారు. శనివారం భీమా కంపెనీ న్యాయవాదులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్జి మాట్లాడుతూ మార్చి 28న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో రోడ్డుప్రమాద కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించాలన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు భీమా అనేది సంక్షేమ చట్టంలో భాగమని, భీమా కంపెనీలు లోక్ అదాలత్ బాధితులకు సత్వర పరిష్కారం అందించడంలో సహకరించాలన్నారు. బాధితుల తరుపు న్యాయవాదులు రాజీకి ముందుకు వచ్చినట్లైతే తాము పరిశీలిస్తామని భీమా కంపెనీ న్యాయవాదులు న్యాయమూర్తి దృష్టికి తీసుకరావడంతో బాధితులకు సత్వర పరిహారం అందించే విధంగా బాధితుల తరుపు న్యాయవాదులు లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలని కోరారు. లోక్ అదాలత్ వలన ఉభయ పక్షాలకు ప్రయోజనం చేకూర్చడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఆర్ట్స్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**



ఆర్ట్స్ కళాశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం శాస్త్రీయ ఆలోచన, పరిశోధనా దృక్పథం, విద్యార్థుల్లో విజ్ఞాన చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో సాగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సంకర జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విజ్ఞానం సమాజ ప్రగతికి పునాది అని, శాస్త్రీయ దృక్పథం ప్రతి విద్యార్థి ఆలోచనా విధానంలో స్థిరపడాలని ఆమె సూచించారు. 1928లో భారత భౌతిక శాస్త్రవేత్త రామన్ ప్రభావాన్ని ప్రకటించిన రోజును స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. శాస్త్రం కేవలం పాఠ్యాంశంగా కాక, జీవన విధానంగా మారాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. వైస్ ప్రిన్సిపాల్ రెహమాన్ మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధనాత్మక దృక్పథంతో ముందుకు సాగితేనే దేశాభివృద్ధికి తోడ్పడగలరని తెలిపారు. డాక్టర్ అంజన్నరావు శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం సాధించిన పురోగతిని వివరించారు. డాక్టర్ ఆశీర్వాదం శాస్త్రీయ ప్రయోగాలు, ఆవిష్కరణలు యువతలో సృజనాత్మకతను పెంపొందిస్తాయని చెప్పారు. కార్యక్రమాలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బొట్ల మహర్షి రచించిన పుస్తకం యువతకు మార్గదర్శకం

## -కేయూ రిజిస్ట్రార్ ప్రొ.వి.రామచంద్రం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :**

ప్రముఖ రచయిత, సామాజికవేత్త బొట్ల మహర్షి రచించిన పుస్తకం యువతకు చక్కని మార్గదర్శకంగా నేరుస్తుందని కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రన్ అన్నారు. శనివారం కాకతీయ యూనివర్సిటీ పరిపాలన భవనంలో బొట్ల మహర్షి రచించిన కాకతీయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం చేతుల మీదుగా బొట్ల మహర్షి రచించిన"ది ఏజ్ ఆఫ్ 14 టు 25" ప్రొటెక్ట్ యువర్ లైఫ్ అనే పుస్తకం ఆవిష్కరించారు అఖిలభారత యూనివర్సిటీల సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్ల శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. బొట్ల మహర్షి రచించిన పుస్తకం యువతకు మార్గదర్శకం అని సూచించారు. డాక్టర్ పుల్లా శ్రీనివాస్, డాక్టర్ సంగాల ఎఫ్రాయ్ రాజ్, బొల్లెపాక ప్రభాకర్, డాక్టర్ జెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సర్పంచ్, వార్డు సభ్యుల 5 రోజుల శిక్షణ విజయవంతం

**జిల్లా కేంద్రం లో సర్పంచ్ లు, మండల కేంద్రం లో వార్డు సభ్యుల హాజరు...**

**శిక్షణ కార్యక్రమంలో టీఓటీలదే కీలక పాత్ర...**

**పాటలతో మారుమోగిన శిక్షణ ప్రాంగణం...**

పలిమెల, ఫిబ్రవరి28, ప్రభాత వార్త

భూపాలపల్లిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. గ్రామ పంచాయతీ పరిపాలనలో సమర్థత పెంపొందించడం, ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత సాధించడం, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థంగా నిర్వహించడం లక్ష్యంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణలో భాగంగా గ్రామ పంచాయతీ చట్టాలు, ఆర్థిక వ్యవహారాల నిర్వహణ, పన్నుల వసూలు విధానం, గ్రామ సభల నిర్వహణ, శుచిత్వ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పర్యవేక్షణ వంటి అంశాలపై నిపుణులు వివరంగా అవగాహన కల్పించారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల అమలు విధానం, ప్రజలతో సమన్వయం, పారదర్శకత మరియు బాధ్యతాయుత పరిపాలనపై ప్రత్యేకంగా చర్చించారు. అధికారులు మాట్లాడుతూ... సర్పంచ్‌లు గ్రామ అభివృద్ధికి నాయకత్వం వహించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని గ్రామాల అభివృద్ధికి వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల స్థాయి అధికారులు, శిక్షణ నిపుణులు, పలిమెల నూతన సర్పంచ్‌లు పాల్గొన్నారు. శిక్షణ ముగింపు సందర్భంగా సర్టిఫికెట్లు అందజేశారు.



నూతన వార్డు సభ్యుల అయిదు రోజుల శిక్షణ విజయవంతం...మండల కేంద్రంలో 24 నుండి 28వరకు నిర్వహించిన నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మండల పరిధిలోని గ్రామ పంచాయతీలకు చెందిన వార్డ్ సభ్యులు ఈ శిక్షణలో ఉత్సాహంగా పాల్గొని తమ బాధ్యతలపై స్పష్టమైన అవగాహన పొందారు. గ్రామస్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వ పథకాలను గ్రామ ప్రజలకు చేరవేయడం వంటి కీలక అంశాలపై సభ్యులకు సవివరంగా మార్గనిర్దేశం చేశారు. ముఖ్యంగా తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 లోని నిబంధనలు, గ్రామపంచాయతీల అధికారాలు, వార్డ్ సభ్యుల పాత్ర, బాధ్యతలు, హక్కులు వంటి అంశాలపై సమగ్రంగా వివరణ ఇచ్చారు. అలాగే గ్రామపంచాయతీ నిధుల సక్రమ వినియోగం, బడ్జెట్ తయారీ విధానం, గ్రామసభల నిర్వహణ, తీర్మానాల రూపకల్పన, అభివృద్ధి పనుల ప్రాధాన్యత క్రమం నిర్ణయించడం వంటి అంశాలపై ప్రాక్టికల్ ఉదాహరణలతో శిక్షణ అందించారు. గ్రామసభలు ప్రజాస్వామ్యానికి పునాది అన్న దృష్టితో, గ్రామస్థుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో టీఓటీ లుగా పాల్గొన్న బి. రాంబాబు, కె. నరేష్, డి. శ్రీధర్ మరియు బి వినయ్ కృష్ణారావు సభ్యులకు అంశాలను సులభంగా అర్థమయ్యే విధంగా వివరించి, సందేహాలను నివృత్తి చేశారు. శిక్షణ సమయంలో ప్రశ్నోత్తర కార్యక్రమం నిర్వహించడంతో సభ్యులు తమ అనుభవాలను పంచుకుని మరింత స్పష్టత పొందారు. శిక్షణ ముగింపు సందర్భంగా పాల్గొన్న ప్రతి వార్డ్ సభ్యునికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. శిక్షణలో నేర్చుకున్న విషయాలను గ్రామస్థాయిలో అమలు చేసి, పారదర్శకతతో పని చేస్తే గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం వార్డ్ సభ్యుల్లో సేవాభావం, బాధ్యతాయుత వైఖరి మరియు పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించిందని అధికారులు తెలిపారు. గ్రామాల అభివృద్ధి దిశగా ఈ శిక్షణ ఒక కొత్త దిశానిర్దేశంగా నిలిచిందని మండల ప్రజలు అభిప్రాయపడ్డారు. పాటలతో మారుమోగిన శిక్షణ ప్రాంగణం..రైతువేదిక నందు నిర్వహిస్తున్న నూతన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. శిక్షణకు హాజరైన వార్డు సభ్యులు పాటలు పాడుతూ, తమ గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేసుకుంటూ ప్రాంగణాన్ని మారుమోగించారు. ఈ సందర్భంగా పలువురు వార్డు సభ్యులు మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ అభివృద్ధిలో ప్రజాప్రతినిధులతో పాటు గ్రామ సిబ్బంది, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇతర ఉద్యోగులు కూడా సమానంగా కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. గ్రామాల్లో చేపట్టిన శుభ్రత కార్యక్రమాలు, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, అభివృద్ధి పనులు వంటి అంశాలను స్మరించుకుంటూ ఉద్యోగుల సేవలను కొనియాడారు. శిక్షణ కార్యక్రమం కేవలం విధులు, నిబంధనలు నేర్చుకునే వేదిక మాత్రమే కాకుండా, ప్రజాసేవ పట్ల నిబద్ధతను పెంపొందించే అవకాశమని పాల్గొన్న వార్డు సభ్యులు అభిప్రాయపడ్డారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు పరస్పర సహకారంతో ముందుకు సాగితేనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు. శిక్షణ కార్యక్రమంలో గివీగి లదే కీలక పాత్ర..గ్రామపంచాయతీల సమర్థవంతమైన పరిపాలనకు నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులు మరియు సర్పంచ్‌లకు శిక్షణ కార్యక్రమాలు అత్యంత కీలకం. ఈ శిక్షణల్లో ట్రైనర్స్ ఆఫ్ ట్రైనింగ్ ముఖ్య భూమిక పోషిస్తున్నారు. శిక్షణ కార్యక్రమాల్లో టీఓటీ లు నూతన ప్రజాప్రతినిధులకు పంచాయతీ రాజ్ చట్టాలు, గ్రామ అభివృద్ధి ప్రణాళికలు, నిధుల వినియోగం, గ్రామ సభల నిర్వహణ, పారదర్శకత మరియు బాధ్యతాయుత పాలన వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామ స్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎలా పరిష్కరించాలి, ప్రభుత్వ పథకాలను ఎలా సమర్థంగా అమలు చేయాలి అనే విషయాల్లో అవగాహన కల్పించారు. నూతన వార్డ్ సభ్యులకు శిక్షణ అందించిన అధికారులకు ఘన సన్మానం...మండల పరిధిలో నూతనంగా ఎన్నికైన వార్డ్ సభ్యులకు సమగ్ర శిక్షణ మరియు అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించిన అధికారులకు మండల పరిషత్ సిబ్బంది ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా బి. రాంబాబు, కె. నరేష్, డి. శ్రీధర్ మరియు బి. వినయ్ కృష్ణా రావులు నూతన ప్రజాప్రతినిధులకు గ్రామాభివృద్ధి, పంచాయతీ పరిపాలన, నిధుల వినియోగం, సంక్షేమ పథకాల అమలు, గ్రామ సభల నిర్వహణ తదితర కీలక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించినందుకు ప్రశంసలు అందుకున్నారు. శిక్షణా కార్యక్రమాల ద్వారా వార్డ్ సభ్యులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించేలా మార్గనిర్దేశనం చేయడంలో వీరి పాత్ర ప్రశంసనీయం అని మండల పరిషత్ అధికారులు తెలిపారు. ప్రజా సేవలో నిబద్ధతతో పనిచేస్తున్న అధికారులను శాలువా, పుష్పగుచ్ఛాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### సంత సేవాలాల్ ఆశయ

# సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాలులో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లాలో పలు కీలక శాఖల్లో గిరిజన జాతి అధికారులు సేవలందించడం గర్వకారణమని పేర్కొన్నారు. జాతికి సేవ చేయడం ప్రతి ఒక్కరికి దక్కే అదృష్టమని అన్నారు. జిల్లా కేంద్రంలో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారా భవనం మంజూరు చేసినట్లు తెలిపారు. అవసరమైతే అదనపు నిధులు మంజూరు చేసి నిర్మాణ పనులు పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంత్ సేవాలాల్ జయంతిని ప్రభుత్వ పరంగా నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు అభినందనలు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..ఆ రోజుల్లోనే బంజారా జాతికి విద్యా, విజ్ఞాన పరంగా దిశానిర్దేశం చేసిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గిరిజన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని సమగ్ర అభివృద్ధి



సాధించాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎఎస్పీ నరేష్ కుమార్, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, గిరిజన సంక్షేమ అధికారి నాగ సాగర్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు సంతోష్ కుమార్, కమిటీ సభ్యులు దేవన్, కౌన్సిలర్లు, గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### డిఎల్ పీఓతో పాటు శిక్షకుల ను సన్మానించిన పలిమెల సర్పంచులు

పలిమెల, ఫిబ్రవరి28, ప్రభాత వార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. గ్రామ పంచాయతీల సమర్థ నిర్వహణ, పారదర్శక పరిపాలన, నిధుల వినియోగం, పంచాయతీ రాజ్ చట్టం2018 అంశాలు, గ్రామాభివృద్ధి ప్రణాళికలు వంటి పలు కీలక అంశాలపై ఈ శిక్షణ కార్యక్రమంలో విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలిమెల మండలానికి చెందిన సర్పంచ్‌లు శిక్షణ అందించిన ట్రైనర్లను ఘనంగా సన్మానించారు. శిక్షణ ద్వారా తమకు ఎన్నో కొత్త విషయాలు తెలిసాయని, గ్రామాభివృద్ధికి ఉపయోగపడే అనేక సూచనలు అందాయని పలిమెల సర్పంచ్ జవ్వాజి పుష్పలతతిరుపతి తెలిపారు. ఈ ఐదు రోజుల శిక్షణ తమ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వర్తించేందుకు దోహదపడిందని ఆమె అభిప్రాయపడ్డారు. గ్రామ ప్రజల సంక్షేమం కోసం సర్పంచ్‌లు చట్టపరమైన అవగాహనతో పాటు పరిపాలనా నైపుణ్యాలు కలిగి ఉండాల్సిన అవసరం ఉందని శిక్షకులు వివరించారు. శిక్షణ ముగింపు సందర్భంగా పాల్గొన్న సర్పంచ్‌లకు ధృవపత్రాలు అందజేశారు. ఈ శిబిరం ద్వారా సర్పంచ్‌లలో కొత్త ఉత్సాహం, బాధ్యతాభావం పెరిగిందని, గ్రామాభివృద్ధి పనుల్లో మరింత చురుకుగా పాల్గొనేందుకు ఈ శిక్షణ దోహదం చేస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# కాటారం కేజీబీవీలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

## శాస్త్రీయ దృక్పథంతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు

## కాటారం కస్తూరిభా ప్రిన్సిపాల్ చల్ల సునీ

## విద్యార్థినుల ప్రయోగాలు, ప్రదర్శనలు అమోఘం

కాటారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



కాటారం మండలకేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ)లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చల్ల సునీత నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థినులు రూపొందించిన వివిధ రకాల సైన్స్ నమూనాలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యార్థినులు స్వయంగా తయారు చేసిన సేఫ్టీ బ్రేస్‌లెట్ మరియు రక్తప్రసరణ వ్యవస్థ వర్కింగ్ మోడల్స్ గురించి వారు వివరించిన తీరు ప్రతిభావంతంగా ఉంది. వీటితో పాటు పలు ప్రయోగపూర్వక ప్రాజెక్టులను విద్యార్థినులు ప్రదర్శించారు. ఉత్సాహంగా పోటీల నిర్వహణ... సైన్స్ డే సందర్భంగా విద్యార్థినులకు సైన్స్ క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన మరియు వక్తృత్వ పోటీలతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినులు అత్యంత ఉత్సాహంతో పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. శాస్త్రీయ దృక్పథం పెంపొందించుకోవాలి... ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చల్ల సునీత మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, ప్రశ్నల ద్వారానే కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని తెలిపారు. విద్యార్థినులు సైన్స్ పట్ల మక్కువ పెంచుకుని భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు విజయ, నళిని, శిరీష, అరుణ, సుజాత, మణిమాల, రాజమణి, కవిత, సరిత, స్వప్న, మోనిక, లక్షి ్మ, రాజేశ్వరి, శ్రావ్య, రిబ్కా మరియు విద్యార్థినీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గిరిజన గురుకుల కళాశాలలో రామన్ ఎఫెక్ట్ స్ఫూర్తితో సైన్స్ డే

కాటారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



నోబెల్ గ్రహీత సర్ సి.వి.రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్‌ను పురస్కరించుకొని జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా గిరిజన గురుకుల బాలుర కళాశాలలో సైన్స్ డే ఘనంగా జరిగింది. కళాశాల ప్రిన్సిపల్ ఆసనాడ మాధవి ఆధ్వర్యంలో సైన్స్ ఫ్యాకల్టీ ఉపాధ్యాయులు పాఠశాల స్థాయిలో సైన్స్ ఎగ్జిబిషన్‌ను అద్భుతంగా నిర్వహించారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ ప్రయోగాలు, మోడల్స్ ప్రదర్శనలో పాల్గొన్నారు. వీటిలో చంద్రయాన్3 మోడల్ ప్రత్యేక ఆకర్షణగా మారి, ఉపాధ్యాయులు, విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలు విద్యార్థుల సృజనాత్మకత, విజ్ఞాన ఆసక్తిని తెలియజేశాయి. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సైన్స్ ఉపాధ్యాయులు రాజయ్య, వెంకటరామ్ రెడ్డి, శ్రావణ్ కుమార్, రజిత, గోపాలకృష్ణ, సంతోష్, నాగమణిలకు కళాశాల ప్రిన్సిపల్ ఆసనాడ మాధవి, విద్యార్థులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎం.వెంకటయ్య, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ డి.బలరాములు, డిప్యూటీ వార్డెన్ రాజబాబు, కళాశాల ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, కృష్ణమాచారి, భూక్య రాజు, ఆర్ట్ టీచర్ రజినీకాంత్, పిడి. మహేందర్, పి.ఈ.టి. శ్రీనివాస్, కోచ్ వెంకటేష్ లు పాల్గొని అభినందనలు తెలిపారు.

# మహాముత్తారంలో డ్రైనేజీ పనులకు శ్రీకారం

## మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో అభివృద్ధి పనులు ప్రారంభం

మహాముత్తారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలకేంద్రమైన మహాముత్తారంలో నెలకొన్న మురుగునీటి సమస్య పరిష్కారానికి అడుగులు పడ్డాయి. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు, జిల్లా పరిషత్ నిధులతో మంజూరైన డ్రైనేజీ నిర్మాణ పనులను శనివారం అధికారికంగా ప్రారంభించారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొండ గొర్ల బాపు ఈ పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రధాన వీధుల్లో మురుగునీరు నిలవకుండా శాశ్వత పరిష్కారం చూపాలన్న మంత్రి ఆలోచన మేరకు ఈ నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. నాణ్యతతో, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టరును కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, ఉపసర్పంచ్ రామినేని పూజిత కృష్ణం రాజు, 1వ వార్డు మెంబర్లు నాగిడి మాంతక్క, పెర్మల్ల రాజేందర్, రాజయ్య, కొండ నితిన్, బచ్చల లక్ష ్మణ్ పాల్గొన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ నాయకులు ఎల్. దుర్గయ్య, తాటి లచ్చయ్య గౌడ్, పుట్టల మల్లయ్య, మల్లేష్, లింగయ్య, లక్ష ్మణ్, రాజేందర్, కాంట్రాక్టర్ చీమల రాజు తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. మంత్రి చొరవతో తమ గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతం కావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# వార్డు సభ్యులు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

## మహాముత్తారం మండలంలో శిక్షణా తరగతుల ముగింపు..

మహాముత్తారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మహాముత్తారం మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం శనివారంతో విజయవంతంగా ముగిసింది. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ ముగింపు వేడుకలో మండల స్థాయి అధికారులు పాల్గొని వార్డు సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న సభ్యులందరికీ తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం2018 పై రూపొందించిన ప్రత్యేక కరదీపికలను అందజేశారు. ఈ పుస్తకంలో వార్డు సభ్యుల విధులు, బాధ్యతలు, గ్రామసభల నిర్వహణ, మరియు గ్రామాభివృద్ధిలో వారి పాత్ర గురించి సమగ్ర సమాచారం ఉందని అధికారులు వివరించారు. వార్డు సభ్యులు తమ పరిధిలోని సమస్యలను గుర్తించి, గ్రామ పంచాయతీ తీర్మానాల్లో వాటిని చేర్చాలని సూచించార్జు. ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామసభలు నిర్వహించి ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని కోరారు. పంచాయతీ నిధుల వినియోగం మరియు ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని అధికారుల ద్వారా అవగాహన కల్పించారు. శిక్షణ ముగింపు సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. వార్డు సభ్యులు కేవలం పేరుకే కాకుండా, గ్రామాల్లో పారిశుధ్యం, వీధి దీపాలు, మరియు తాగునీటి సరఫరా వంటి కనీస సౌకర్యాల పర్యవేక్షణలో చురుకైన పాత్ర పోషించాలన్నారు. ప్రభుత్వ చట్టాలపై అవగాహన పెంచుకుని ఆదర్శ గ్రామాల నిర్మాణానికి కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి, పంచాయతీ కార్యదర్శులు మరియు మండలంలోని వివిధ గ్రామాల వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం పాఠశాల విద్యార్థుల స్పేస్ స్టేషన్ ప్రాజెక్ట్‌కు ప్రశంసలు

మహదేవపూర్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సోహం అకాడమీ హైదరాబాద్ వారు మినీ శిల్పరామం హాల్‌లో రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ పేరిట వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రోబోటిక్స్‌పై అవగాహన కల్పించే లక్ష ్యంతో ఈ కార్యక్రమం జరిగింది. ప్రాజెక్టుల రూపకల్పనలో శిక్షణ అందించి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రదర్శనలో పాల్గొనే అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఆధునిక సాంకేతికతలతో పరిచయం కావడం జరిగింది. కాళేశ్వరం పాఠశాల విద్యార్థుల స్పేస్ స్టేషన్ ప్రాజెక్ట్ విజయవంతంప్రదర్శనలో పీఎం శ్రీ జెడ్పి హెచ్ ఎస్ కాళేశ్వరం పాఠశాల 9వ తరగతి విద్యార్థినులు మాడుగుల వరేణ్య సుమహిత, మహ్మద్ సనా స్పేస్ స్టేషన్ ప్రాజెక్టును అద్భుతంగా ప్రదర్శించారు. వీరికి మార్గదర్శకత్వం ఐనా ఉపాధ్యాయుడు దొనికల రాజేందర్ అందించారు. ఈ ప్రాజెక్ట్ ఆకర్షణీయంగా, సైన్స్ ఆధారితంగా ఉండటంతో పరిశీలకుల నుంచి మంచి ప్రతిస్పందన అందుకుంది. ఈ అవకాశాన్ని కల్పించిన సోహమ్ అకాడమీ హైదరాబాద్ వారికి, శిక్షణ అందించిన వాలంటీర్లకు మరియు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాసిరి అన్నపూర్ణ శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత పాఠశాలల విద్యార్థుల అభివృద్ధికి దోహదపడతాయని వారు పేర్కొన్నారు.

# విద్యార్థి స్థాయి నుండే ప్రతి ఒక్కరు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి...

## ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు ఆకట్టుకున్న ఆదర్శ సైన్స్ ఎక్స్‌పో2026

## జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా విద్యార్థుల నూతన ఆవిష్కరణలు...

కాటారం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన సైన్స్ ఎక్స్‌పో2026 అందరినీ ఆకర్షించింది. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థుల నూతన ఆవిష్కరణలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నూతన ఆవిష్కరణలు, సైన్స్ ఎగ్జిబిట్లు, సాంస్కృతిక కార్యక్రమాలు పలువురినీ మెత్తగా చేశాయి. ప్లాస్టిక్‌కు నో చెప్పండి, పర్యావరణాన్ని కాపాడండి... నేటి విద్యార్థి రేపటి శాస్త్రవేత్త... జాతీయ సైన్స్ దినోత్సవం వర్ధిల్లాలి వంటి నినాదాలతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. చైర్మన్ కరుణాకర్ రావు మాట్లాడుతూ...విద్యార్థి స్థాయి నుంచే ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని, శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని మంచి పనులకు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ జనగామ కృష్ణిత, సైన్స్ ఉపాధ్యాయులు బి.ఏ.రావు, అక్బర్, జ్యోతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## భౌతికయానికి నివాళులర్పించిన 47వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల.విజయ్ కుమార్

కాజీపేట్ ఫిబ్రవరి28(ప్రభాతవార్త)



పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ బాబుజి నగర్ కు చెందిన,కంకణాల.అజయ్ భాస్కర్,తల్లి కంకణాల. పద్మ రెడ్డి అనారోగ్యంతో మరణించారని తెలుసుకొని వారి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన 47 వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందెల. విజయ్ కుమార్ వారితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్ కాసర్ల నాగేష్,గంగుల రాజిరెడ్డి,అశోక్, వీరబాబు, సంజీవ,చింటూ,తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేటలో ఘనంగా టైలర్స్ డే

కాజీపేట్ ఫిబ్రవరి28(ప్రభాతవార్త)



కాజీపేట పట్టణంలో శనివారం టైలర్స్ డే సందర్భంగా మిషన్ల సృష్టికర్త అయిన విలియమ్ హో చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కాజీపేట మాస్టర్స్ టైలర్స్ అసోసియేషన్ నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఆధిమూలం యాదగిరి జెండా ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమ వెంకటేశ్ మాట్లాడుతూ, రెడీమేడ్ వ్యాపారం విస్తరించడంతో దర్జీలకు గిరాకీ తగ్గిందని, అనేక మంది దర్జీలు తమ కుటుంబాలను పోషించుకునే స్థితిలో కూడా లేరని తెలిపారు. దర్జీ కుటుంబాలను ప్రభుత్వ పథకాల ద్వారా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.అనంతరం టైలర్ వృత్తి ప్రోత్సాహంలో కొనసాగుతున్న రామగిరి సత్యంను శాలువాతో సన్మానించారు. అలాగే కాజీపేట సోమిడికి చెందిన దామరుపుల మొగిలి, 15 జనవరి 2025న ఛత్తీస్‌గఢ్‌లో మరియు 17 జనవరి 2026న హరిద్వార్‌లో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఐరన్ క్లబ్ జిమ్ రామగిరి, కాజీపేట, హన్మకొండ జిల్లా, తెలంగాణ తరపున పాల్గొని రెండు పోటీలలో రెండు బంగారు పతకాలను సాధించారు. ఈ సందర్భంగా మొగిలిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట్ టైలర్స్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించిన సీఈవో



హసన్ పర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త.

హనుమకొండ జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ( సీఈవో) శేషాద్రి శనివారం హసన్ పర్తి మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశాడు. మండల పరిధిలో నిర్వహిస్తున్నటువంటి అభివృద్ధి పనులతో పాటు ఉపాధి హామీ పనులపై ఆరా తీశాడు. మండలంలో జరుగుతున్న పనుల పురాభివృద్ధిని, బిల్లుల చెల్లింపులు, సంక్షేమ పథకాల అమలు తీరుపై పూర్తి సమాచారాన్ని తీసుకున్నాడు. గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్నటువంటి ఎలాంటి అభివృద్ధి పనులైన, సంక్షేమ పథకాలైన నిబంధనలకు లోబడి ఉండాలని అధికారులకు సూచించాడు.

## కార్మికుల పక్షాన పోరాటం అంటున్న మీరు గత 10 ఏళ్లలో ఏమీ చేశారు

కాజీపేట్ ఫిబ్రవరి28(ప్రభాత వార్త)



కాజీపేట పర్యటనలకు వస్తున్న హరీశ్ రావు 10 ఏళ్ల బీజేపీ,బీ.ఆర్.ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ గుర్తుకు రాలేదా.మీ హయాంలో కాజీపేటకు చేసింది శూన్యం.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పొన్నాల లక్ష్మయ్య, మంత్రిగా ఉన్నప్పుడు 20 కోట్ల రూపాయలు మంజూరు చేసి 54 ఎకరాల స్థలాన్ని కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం తీసుకోవడం జరిగింది.సీనియర్ శాసన సభ్యునిగా ఉన్న హరీశ్ రావు కూడా దుష్ప్రచారాలు చేయడం సబబు కాదు అన్నారు. వరంగల్ ప్రజలను ఇంక ఎన్ని సార్లు మోసం చేస్తారు.పర్యటనలో చేరుతో 10 ఏళ్ళు పబ్బం గడించింది మీరే కదా.15 ఏళ్ళు ఇక్కడ ఎమ్మెల్యే ఉన్న మాజీలు అందరూ కాజీపేటకు చేసింది ఎంటో చెప్పండి.పేదల ప్రజల పాలిట శాపంగా తెచ్చిన ఎన్నో పనులకు కేంద్రంతో కలిసి నడించింది మీరే కదా.నోట్ల రద్దు, జిఎస్టి పన్ను,వ్యవసాయ చట్టాలకు దేశంలో మొదటగా అసెంబ్లీలో తీర్మానాలు చేసింది మీరే కదా.విభజనకు చట్టంలో సోనియా గాంధీ పొందు పరిచిన హామీలను ఎందుకు అమలు చేయలేదు.కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ,బయ్యారం ఉక్కు కర్మాగారం,ట్రైబల్ యూనివర్సిటీ లను 10 ఏళ్లలో ఒక్కరోజైనా కేంద్రంతో మాట్లాడారా.కాజీపేటకు 30 పడకల దవాఖానా ఆవశ్యకత ఉన్నప్పటికీ కనీసం ప్రయత్నాలు చేయని దద్దమ్మలు మీరు.కాజీపేట రైల్వే ఉద్యోగులకు స్థానికత క్రమంలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని స్థానికంగా మేము,అన్ని వర్గాల వారు డిమాండ్ చేస్తున్నాం.కానీ కొత్తగా మీరు వచ్చి ఆ పోరాటం చేస్తుంటే హాస్యాస్పదం.చేసే అవకాశం ఉండి చేయకుండా కాలయాపన చేసిన నేతలు మీరు కాదా.వరంగల్ ప్రజలు మీ పర్యటనలు,ధర్నాలు చేస్తుంటే నవ్వుకుంటున్నారు.వరంగల్ ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తుంది కాంగ్రెస్ పార్టీ.మా హయాంలో కాజీపేటకు బస్ స్టాండ్ నిర్మాణం కోసం స్థలాన్ని ఏర్పాటు చేస్తూ,మధ్యలో ఆగిన కాజీపేట ఆర్ఓబి పూర్తి చేయడం,నగరని మాస్టర్ ప్లాన్,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,విమానాశ్రయం నిర్మాణం వంటి పనులను చేపట్టడం జరిగింది.12 లో 11 సీట్లు ఉమ్మడి జిల్లాల్లో మాకు ప్రజలు ఇచ్చారు. అంటే మిమ్మల్ని ప్రజలు ఎక్కడ ఉంచారో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోండి. అని విమర్శించారు.

## పులిగిల్ల పాఠశాలలో జాతీయ విజ్ఞాన ఉత్సవ వేడుకలు

నడికుడ,ఫిబ్రవరి 28 (ప్రభత వార్త )



:పులిగిల్ల పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం భారతీయ గొప్ప శాస్త్రవేత్త సి.వి. రామన్ నోబెల్ బహుమతి పొందిన తేదీని పురస్కరించుకుని నిర్వహించబడింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్యాల సంపత్ రెడ్డి మాట్లాడుతూ, విజ్ఞానం మన నిత్య జీవితంలో కీలకమైన పాత్ర పోషిస్తుందని, విద్యార్థుల్లో చిన్న వయస్సు నుంచే శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలని సూచించారు.సీనియర్ ఉపాధ్యాయులు కటుకోజ్వల సతీష్ మాట్లాడుతూ, సైన్స్ అనేది కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నిత్య జీవితంలో ప్రతి చిన్న విషయానికి సంబంధించినదని వివరించారు. చిన్న చిన్న ప్రయోగాల ద్వారా విజ్ఞానాన్ని సులభంగా అర్థం చేసుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా పద్మ, కవిత, ప్రదీప నిరోష రమేష్ అటెండర్ సూరమ్మ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ప్రయోగాలు, నమూనాలు, ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎంపిక చేసిన అత్యుత్తమ ప్రదర్శనలకు బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు చురుకుగా పాల్గొని జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని విజయవంతంగా ముగించారు. సివి రామన్ వేషధారణతో ఐదో తరగతి చదువుతున్న హనుమంతు పలువురిని ఆకట్టుకోవడం జరిగింది

## డీజిల్ కాలనీ అక్షర స్కూల్‌లో ఘనంగా సైన్ ఫేర్

కాజీపేట్ ఫిబ్రవరి28(ప్రభాత వార్త)



పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండలం 47వ డివిజన్ డీజిల్ కాలనీలోని అక్షర స్కూల్‌లో శనివారం నిర్వహించిన 'సైన్ ఫేర్' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్, సందెల.విజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ ప్రతిభను ప్రతిబింబించే అనేక సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రతి విద్యార్థి తన ప్రాజెక్ట్ గురించి ధైర్యంగా వివరించగా, సమాజ సమస్యలకు పరిష్కార మార్గాలను సూచించేలా రూపొందించిన పరికరాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని చిన్నారులు చేసిన ఆవిష్కరణలు అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాయి. ప్రాజెక్టులను పరిశీలించిన సందెల.విజయ్ కుమార్ మాట్లాడుతూ, సైన్స్ డే సందర్భంగా భారత దేశ గర్వకారణమైన మహా శాస్త్రవేత్త సి.వి.రామన్ ని స్మరించుకోవడం మనందరికీ గౌరవకరమన్నారు. ఆయన కనుగొన్న 'రామన్ ఎఫెక్ట్' ప్రపంచ విజ్ఞాన రంగంలో భారతదేశానికి అపారమైన ఖ్యాతిని తెచ్చిపెట్టిందని తెలిపారు. విజ్ఞానంపై అపారమైన ఆసక్తి, నిరంతర కృషి, పట్టుదలతో సాధించిన ఆయన విజయం ప్రతి విద్యార్థికి ప్రేరణగా నిలుస్తుందని చెప్పారు. చిన్న ప్రశ్నతో ప్రారంభమైన పరిశోధన కూడా ప్రపంచాన్ని మార్చగలదని ఆయన జీవిత గాథ మనకు చెబుతుందని వివరించారు.ఈ సైన్స్ డే సందర్భంగా ప్రతి విద్యార్థి లోనూ ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని వెలికితీసి, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలి. ఈ చిన్నారుల్లో కనిపిస్తున్న ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత దేశానికి వెలుగునిచ్చే శక్తి. ఇవాళ ఈ వేదికపై తమ ప్రతిభను చూపిస్తున్న పిల్లలు రేపటి శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, నాయకులు అవుతారు. కృషి, పట్టుదలతో ముందుకు సాగితే విజయమే లక్ష్యం"అని ప్రోత్సహించారు.విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించిన ప్రిన్సిపాల్ నవీన్ రెడ్డి ఉపాధ్యాయులను అభినందించారు. పిల్లల్లో ఆలోచనా శక్తిని పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, కాసర్ల నాగేష్, ఇమ్మడి బాబు, గంగుల రాజిరెడ్డి, అశోక్, దేవర రమేష్, జార్జ్, మేక రాజు, కుమారస్వామి, చింటూ తదితరులు పాల్గొన్నారు

## పేదింటి ఆడబిడ్డలకు అండగా ప్రజా ప్రభుత్వం

శాయంపేట, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):

పేదింటి ఆడబిడ్డలకు ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి -షాదీ ముబారక్ పథకాల కింద పలు గ్రామాలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు రూ.23,02,668 విలువైన చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందన్నారు.అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, స్థానిక సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ (బుజ్జన్న), పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, చిందం రవి, వినుగొండ శంకరాచారి, రేణుకుంట్ల సదయ్య, చిట్టి రెడ్డి రాజిరెడ్డి, నిమ్మల రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.



## విషాదంలో అండగా నిలిచిసహాయోగ్ ఫౌండేషన్

**కొత్తగూడ ఫిబ్రవరి 28 ప్రభాత వార్త :**



మండలంలోని ఎంచగూడెం గ్రామానికి చెందిన గుజ్జ కమలాకర్ ఇటీవల తన బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీకొనడంతో దురదృష్టవశాత్తు అక్కడికక్కడే మరణించారు. ఈ అకస్మాత్తు విషాదంతో వారి భార్య అని!!!తకూతురు రష్మిత మరియు కుటుంబ సభ్యులు తీవ్ర దుఃఖంలో మునిగిపోయారు. ఈ క్లిష్ట సమయంలో సహాయోగ్ ఫౌండేషన్ తరఫున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ముందుకు వచ్చిన సహాయోగ్ ఫౌండేషన్ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ధైర్యం కలగాలని ఆ దేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

## సెయింట్ మేరీస్ పాఠశాలలో సైన్స్ డే సంబరాలు



**.హసన్ పర్తి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త.**

శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటాము. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని హసన్ పర్తి మండల కేంద్రంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు వినూత్నమైన ఎగ్జిబిట్స్ నీ తయారుచేసి ప్రతిభను చాటుకున్నారు. ఎలాంటి ఖర్చు లేకుండా వేస్ట్ మెటీరియల్ తో బెస్ట్ ఎగ్జిబిట్స్ ని తయారు చేసి వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే పదార్థాలను వివరించారు. ముఖ్యంగా గాలి, నీరు, ఇంటి పరిసరాలలో లభించే వ్యర్థ పదార్థాల నుంచి మనవాళ్ళకి ఉపయోగపడే పదార్థాలను సృష్టించడం ఎలా అను పలువురు విద్యార్థులు వివరించి ఆకట్టుకున్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని ఇలాంటి సందర్భాలలో వెలికి తీయవచ్చు అని పాఠశాల ప్రిన్సిపల్ తిరుమలేశ్వర్ రెడ్డి పేర్కొన్నాడు. పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులతో పాటు ఇతర ఉపాధ్యాయుల సైతం ఎగ్జిబిట్స్ని తయారు చేపించి విద్యార్థుల్లో సైన్స్ పట్ల కల్పించారు. ఎగ్జిబిట్స్ తయారీలో తమ సూచనలు అందించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పాఠశాల యజమాన్యం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వెలిగేటి కల్పనా రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, ఎలుక రాజు సదానందం, పాఠశాల ఉపాధ్యాయులు జహంగీర్, రాజేంద్రప్రసాద్, అంజద్ ,సంపత్, విజయ రాణి ,ప్రియాంక, లలిత రాజపుత్, లత రెడ్డి, రజిని, అనురాధ, సంధ్యారాణి, సంధ్య , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శాయంపేట బాలికల గురుకులంలో సైన్స్ దినోత్సవ వేడుకలు

**శాయంపేట, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త):**



శాయంపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, భూపాలపల్లిలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా స్ఫూర్తి పెంపొందించేందుకు వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్, రంగోలి తదితర పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ సుభాషిని దేవి తెలిపారు. పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేసి అభినందించగా, పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గట్లనర్సింగాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రభంజనం

**భీమదేవరపల్లి: ఫిబ్రవరి 28(ప్రభాత వార్త)**

హనుమకొండ భీమదేవరపల్లి మండలం ఇటీవల విడుదలైన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ ఫలితాల్లో గట్లనర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రభంజనం సృష్టించారు. ఈ పోటీ పరీక్షలో పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు స్కాలర్షిప్కు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ప్రకటించారు. ఎంపికైనవిద్యార్థులురిషిత, నాగేశ్వరి, ప్ర ణవి, ఐ నాగేష, విన్సీ, అనుదీప్ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల నిరంతర కృషి, ఉపాధ్యాయుల సరైన మార్గదర్శకత్వం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. శ్రీనివాస్ రెడ్డి, అశోక్ కుమార్, స్రవంతి, షహనా, లక్ష్మణ్, నవీన్ కుమార్. గణిత ఉపాధ్యాయురాలు, కావేరి విజయలక్ష్మి ్మ, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి స్కాలర్షిప్కు ఎంపికవ్వడం పట్ల సీనియర్ ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి ్మ, కామరాపు శ్రీనివాస్, విజయ్ కుమార్, ఉమా, స్వర్ణలత, కవిత, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను, వారికి వెన్నుదన్నుగా నిలిచిన ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## వాగ్దేవిలో ఘనంగా సాంకేతిక సాంస్కృతిక ఉత్సవం ముగింపు



**మామునూరు, ప్రభాతవార్త**

గ్రేటర్ వరంగల్ పరిధి ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట సమీపంలో గల వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో ఎలక్ట్రిక ల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీ రింగ్ (ఈఈఈ) విభాగం వి ద్యు త్థాన్–2కె26 ను శనివా రం విజయవంతంగా నిర్వ హిం చారు. ముందుగా ఈనెల 23 నుండి 27 తేదీ వరకు జరిగిన ఐదు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక ఉత్స వం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పురష్కరించుకొ ని ఆరవ రోజు శనివారం ఐన వోలు 132/33 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ పరిశ్రమను విద్యా ర్థులతో కలిసి సందర్శించారు. ఈ కార్యక్రమం సాంకేతిక నైపుణ్యాలు, ఆవిష్కరణలు, ఉత్సాహభరిత విద్యార్థుల భాగస్వా మ్యాన్ని ప్రతిబింబించింది. ఈ ఉత్సవంలో దేశవ్యాప్తంగా వి విధ రాష్ట్రాల నుండి 250 కి పైగా రిజిస్ట్రేషన్లు వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జి. విష్ణు వర్ధన్, ఎం. శశిధర్, కె. మాన స, బి. సాత్విక తదితరులు విద్యార్థి కోఆర్డినేటర్లుగా వ్య వహరించారు. మొదటి రోజు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (తి౹) మరియు మెషిన్ లెర్నింగ్ (లీలి) పై వర్క్షాప్ నిర్వహించా రు. ఈ వర్క్షాప్ను ట్రైనింగ్ నిపు ణుడు శ్రీ నవాజ్ సయీద్ నిర్వహించారు. ఆయన తి౹–లీలి యొక్క మౌలిక సూత్రాలు, పరిశ్రమ అవస రాలు, రియల్ టైమ్ అప్లికేష న్లు, భవిష్యత్తు అవకాశాలపై వివరించారు. రెండో రోజు తి౹–లీలి పై మరింత ప్రాక్టికల్ అనుభవాన్ని పొందడానికి, విద్యార్థులకు హ్యాండ్స్ ఆన్ వర్క్షాప్ నిర్వహించారు. ఇందు లో మోడల్ డెవలప్మెంట్, డేటా అనాలసిస్ గురించి వివరించా రు. మూడో రోజు, హ్యాకథాన్, ఐడియాథాన్, ప్రాజెక్ట్ ఎక్స్పో నిర్వహించారు. ఇవి విద్యా ర్థులకు సృజనాత్మక ఆలోచన లు, సాంకేతిక పరిష్కారాలను ప్రదర్శించడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. నాలుగో రోజు టెక్నికల్ క్విజ్, పోస్టర్ ప్రెజెంటేషన్, పేపర్ ప్రెజెంటేషన్, సర్క్యూట్ డీబగ్గింగ్ ఛాలెంజ్ వంటి కార్య క్రమాలు చేపట్టారు. ఇవి పాల్గొ నే విద్యార్థుల సాంకేతిక జ్ఞానం సమస్యలను పరిష్కరించే సా మర్థ్యాలను పరీక్షి ంచి నట్టు తెలిపారు. ఐదో రోజు స్పోర్ట్స్ ఈవెంట్స్, సాంస్కృతిక, కోకరిక్యులర్ కార్య కలాపాలు నిర్వహించారు. ఉత్సవానికి చక్కటి రంగులు, ఉత్సాహం కలిగించాయి. ఐదు రోజుల ఉత్సవం డీజే నైట్ తో ముగిసింది. దీని ద్వారా కళాశాల లో సంగీతం, ఉత్సాహం అలముకుంది. ఈ కార్యక్రమం ముగింపు సభకు ప్రిన్సిపల్ డా. కె. ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ డా. కె. తిరుపతి రా వు, అకాడమిక్ డీన్ డా. పి. శ్రీనివాసులు, ఈఈఈ విభా గాధిపతి శ్రీ పి. పూర్ణచందర్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డా. సిహెచ్. వాణి దేవి, శ్రీ సిహెచ్. విశ్వంభర రెడ్డి రోహితా రెడ్డి హాజరై ప్రముఖు లు ఈ కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించడాన్ని అభినందించారు. విభాగం ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ శ్రీ బి. నాగరాజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి సహాయం చేసిన సమస్త వ్యక్తులకు వారి మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. విభాగ అధ్యాప కులు, విద్యార్థులు యాజ మాన్యం యొక్క సమిష్టి కృషితో విద్యుత్థాన్–2కె26 ముగింపు సభ విజయవం తంగా పూర్తయింది.

## కౌలు భూమి వివాదం

**భీమదేవరపల్లి/ఎల్కతుర్తి: ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త)**

అన్నదమ్ముల వర్గాల మధ్య తీవ్ర ఘర్షణకు దారితీసింది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జగన్నాథపురం గ్రామానికి చెందిన కస్తూరి రాజయ్య, కస్తూరి కొమురయ్య అనే అన్నదమ్ముల మధ్య సుమారు నాలుగు ఎకరాల కౌలు భూమి సాగు విషయంలో గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ భూమిని ఎవరు సాగు చేయాలన్న అంశంపై పలుమార్లు అన్న దమ్ముల మధ్య తగాదాలు జరుగుతున్న క్రమంలో శుక్రవారం రాత్రి వివాదం తీవ్రరూపం దాల్చింది. ఒక వర్గానికి చెందిన వారు మరో వర్గం ఇంటి వద్దకు వెళ్లి వాగ్వాదానికి దిగడంతో పరిస్థితి ఉద్రిక్తమైంది. ఈ క్రమంలో రాజయ్య కుటుంబ సభ్యుల ఇంటిపై దాడి చేసి, కారంపొడి చల్లి కర్రలతో పరస్పరం దాడి చేసుకున్నట్లు బాధితులు ఆరోపించారు. ఘటనలో రాజయ్య కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు. కొందరికి తల, చేతులు, శరీర భాగాల్లో గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు వెంటనే స్పందించి వారిని వరంగల్లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. దాడి ఘటనపై కస్తూరి రాజయ్య కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి, ఇరువర్గాల వివరాలు సేకరించారు. ప్రాథమిక సమాచారం ఆధారంగా కేసు నమోదు చేసి, ఘర్షణకు గల కారణాలు, పాల్గొన్న వ్యక్తులపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో మళ్లీ ఉద్రిక్తతలు తలెత్తకుండా పోలీసులు జాగ్రత్త చర్యలు చేపట్టారు.

## నీరుకుళ్ళ పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు

**ఆత్మకూర్, ప్రభాతవార్త, ఫిబ్రవరి 28**

:మండలంలోని నీరుకుళ్ళ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో జాతీయ సైన్స్ డే సందర్భంగావేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నీరజ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ నమూనాలను సర్పంచ్ ఆసక్తిగా పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. చిన్నప్పటి నుంచే విజ్ఞానంపై ఆసక్తి పెంపొందించుకోవడం ఎంతో అవసరమని, కష్టపడి చదివితే శాస్త్ర సాంకేతిక రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ఆయన సూచించారు. సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆలోచనా శక్తి, పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను తరచుగా నిర్వహిస్తూ విద్యార్థులను ప్రోత్సహించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నిర్మల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్షణాత్మక డ్రైవింగ్ ను అలవారుచుకోవాలి

**కాజీపేట్ ఫిబ్రవరి28(ప్రభాత వార్త)**

తెలంగాణ డిజిపి శివదర్ రెడ్డి ఐపీఎస్ ఆదేశాల మేరకు వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ సూచనలప్రకారం మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్, పుల్యాల. కిషన్ రహదారి భద్రతకు సంబంధించి డిజిపి శివదర్ రెడ్డి ప్రవేశపెట్టిన అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్ 2వ విడతలో 5 వరోజు దినచర్య లో భాగంగా మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో టీ.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్.జె.సి మడికొండ కాలేజీ నందు సుమారు 300 మంది విద్యార్థులకు రక్షణాత్మక డ్రైవింగ్ ను గురించి వివరించడం జరిగింది. ఇందులో భాగంగా మడికొండ ఇన్స్పెక్టర్, పుల్యాల. కిషన్ మాట్లడుతూ తెలంగాణ పోలీస్ డిజిపి ఒక చక్కని ఉద్దేశ్యంతో అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్ రూపొందిచారు. రక్షణాత్మక డ్రైవింగ్ ముఖ్య ఉద్దేశ్యం మనల్ని మనం రోడ్డుప్రమాదాలనుండి కాపాడుకోవడం కోసం అని తెలిపి డ్రైవింగ్ చేసేటప్పుడు చుట్టూ పరిసరాలను జాగ్రత్తగా గమనిస్తూ డ్రైవ్ చేయాలనీ, ఏదైనా అనుకోని ప్రమాదం సంభవిస్తే చూసుకుని ఆగాలని ఎదురుగా వచ్చే వ్యక్తి ఎలా డ్రైవ్ చేస్తున్నాడో గమనించాలని మెయిన్ రోడ్డు నుండి గల్లీల్లోకి పోయే రోడ్ల మీద జాగ్రత్తగా ఉండాలని, యు టర్న్ చేసేటపుడు ఇండికేటర్ వాడాలని పెద్ద లోడ్ వాహనాలు వెళ్తున్నప్పుడు దూరంగా వెళ్లాలని తెలిపారు. డిఫెన్స్ డ్రైవింగ్ ముఖ్య ఉద్దేశం మనం ఎంత జాగ్రత్తగా వెళ్లిన ఎదురు వచ్చేవాడు చేసిన తప్పులనుండి మనల్ని మనం కాపాడుకుంటూ గమ్యస్థానం చేరాలని తెలిపారు.

## సివిల్ రైట్స్ డే గురించి అవగాహన సదస్సు

**దామెర ఫిబ్రవరి 28, ప్రభాత వార్త)**

దామెర మండల కేంద్రంలో శనివారం ఎమ్మార్వో జ్యోతివరలక్ష్మి ్మ ఆధ్వర్యంలో సివిల్ రైట్స్ డే గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలకు ఉన్న ప్రత్యేక హక్కులు వాటి వినియోగం గురించి వివరించడం జరిగింది. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగలు ప్రతి ఒక్కరూ ఎలా వినియోగించుకోవాలో వారి హక్కులేమిటో వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, హౌసింగ్ ఏఈ, గర్దవర్, పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

## ఘనంగా మేధా ఉన్నత పాఠశాల 3వ వార్షిక దినోత్సవ వేడుకలు

**కాజీపేట్ ఫిబ్రవరి28(ప్రభాత వార్త)**

మేధా ఉన్నపాఠశాల,కాజీపేట్,రహమత్ నగర్,లో పాఠశాల వార్షిక దినోత్సవ 3వ మహోత్సవ కార్యక్రమం మేధా హైస్కూల్ చైర్మన్, డా.వి.మధుకర్ రెడ్డి, దివ్య శృతి రెడ్డి, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వార్షిక మహోత్సవానికి,హన్మకొండ జిల్లా,ఇండస్ట్రీస్,జిఎం,ముఖ్య అతిథి,బక్కి.నవీన్ కుమార్, అతిథి,హడుప్సా హనుమకొండ జిల్లా అధ్యక్షుడు,తక్కలపల్లి.బుచ్చి బాబు,అతిథులు, హడుప్సా హనుమకొండ జిల్లా చీఫ్ అడ్వైజర్, వర్ధమాన్.జనార్ధన్,సెక్రటరీ,కరస్పాండెంట్, బాపూజీ హై స్కూల్,మైదం.సతీష్ కుమార్, ప్రత్యేక ఆహ్వానితులు,చైర్మన్,నాగేశ్వరరావు హైస్కూల్. పేరబోయిన.రాజేంద్ర కుమార్, బిజినెస్ మ్యాన్,బజ్జూరి.వైకుంఠం వార్షిక మహోత్సవంలో పాల్గొన్నారు.మేధా హైస్కూల్ చైర్మన్, డా.వి.మధుకర్ రెడ్డి, మాట్లాడుతూ పాఠశాల వార్షికోత్సవం అనేది విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే ఒక వేడుక, ఇక్కడ సాంస్కృతికార్యక్రమాలు(నృత్యం, నాటకాలు),ఇది,విద్యార్థులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులను ఏకం చేస్తుంది, జ్ఞాపకాలను పంచుకునేలా, విజయాలను జరుపుకునేలా చేస్తుంది. అన్నారు. పాఠశాల వార్షిక నివేదికను సంవత్సర విజయాలను, ప్రగతిని వివరించారు. మేధా హైస్కూల్ విద్యార్థి విద్యార్థులు, కూచిపూడి, జానపద నృత్యాలు,మూగ,అభినయం ఇంగ్లీష్,హిందీ నాటకాలు,బృందగానం వంటి ప్రదర్శనలు ప్రదర్శించారు.చదువు, క్రీడలు,ఆత్మ రక్షణ కోసం కరాటే రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తారు.థీమ్స్ అంతరిక్షం కాలయాత్ర లేదా సాంస్కృతిక వారసత్వం వంటి థీమ్‌లపై ప్రదర్శనలు ఆధునిక కాలంలో ఆకట్టుకున్నాయి.స్టేజ్ డెకరేషన్ థీమ్‌కు తగినట్లుగా ఆకర్షణీయమైన అలంకరవిద్యార్థులు నెలల తరబడి కష్టపడి,ప్రదర్శనలను ప్రదర్శించారు.తల్లిదండ్రులు మొబైల్స్ నిశ్శబ్దంగా ఉంచి వేదిక వద్దకు రాకుండా ఆసక్తిగా చూస్తూ నిమగ్నమయ్యారు,ఈ వేడుకలు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, సృజనాత్మకతను,పెంపొందించడానికి సహాయపడతాయి.మేధా హైస్కూల్ చైర్మన్, డా.వి.మధుకర్ రెడ్డి అన్నారు.ఈ వార్షికోత్సవ వేడుకలలో స్కూల్ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పిల్లలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మోడల్ రాకెట్ ప్రయోగం వరంగల్ కు గర్వకారణం

**ఫిబ్రవరి 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:భద్రకాళి బండ్ వద్ద రాకెట్ లాంచింగ్ ప్రోగ్రాం నిర్వహించడం వరంగల్ కు గర్వకారణమని, జిల్లాకు ఎంతో ఖ్యాతిని తీసుకొచ్చిందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఖగోళ శాస్త్రం, అంతరిక్ష ఆవిష్కరణలు, ఏటిడిఆర్ఎల్ రూపొందించిన రుద్రమ రాకెట్ ప్రయోగం తదితర అంశాలపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొని ప్రసంగించారు. ఈ సంవత్సరపు థీమ్“ ఉమెన్ ఇన్ సైన్స్ క్యాటాలజీ బిల్డ్ ఇన్ భారత్” కావడం ఆనందదాయకమని, శాస్త్ర సాంకేతిక రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. భద్రకాళి బండ్ వద్ద రాకెట్ లాంచ్ కార్యక్రమం నిర్వహించడం వరంగల్‌కు గర్వకారణమని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం వంటి రంగాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నట్లు, అదే విధంగా వరంగల్‌ను సమగ్రంగా అభివృద్ధి చేయడానికి కృషి జరుగుతోందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతరిక్ష రంగంలో భారత్ ముందంజలో ఉందని, ఇందులో విద్యార్థుల భవిష్యత్తు దాగి ఉందన్నారు.విద్యార్థులు ఇలాంటి శాస్త్రీయ కార్యక్రమాల్లో పాల్గొని తమ ఆసక్తులు, లక్ష్యాలను గుర్తించి కష్టపడి చదివి ముందుకు సాగాలని సూచించారు. అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని హామీ ఇచ్చారు. రాకెట్ లాంచ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన శశాంక్ ను అభినందిస్తూ, విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు కలగాలని ఆకాంక్షి ంచారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా, విజ్ఞానం ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు తదితర అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.మార్చి 10 లేదా 11 తేదీల్లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ జిల్లా పర్యటనకు రానున్నారని తెలిపారు. హంటర్ రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్ పునరుద్ధరణపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, సుమారు రూ.10-12 కోట్ల వ్యయంతో ఆధునీకరణ చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మంత్రి రెండు రోజుల పాటు జిల్లాలోనే ఉండి ఆసుపత్రులు, సైన్స్ సెంటర్,




విద్యాసంస్థల అభివృద్ధిపై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు విజ్ఞానం చేరువ చేసే కార్యక్రమాలు నిర్వహించడం శ్లాఘనీయమని, భవిష్యత్ భారతదేశాన్ని నిర్మించేది విద్యార్థులేనని అన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నిట్ వరంగల్ డైరెక్టర్ మరియు ప్రొఫెసర్లు మొదటి రోజు నుంచే పూర్తి మద్దతు అందిస్తున్నారని తెలిపారు. అందరి దూరదృష్టి, సమన్వయంతోనే ఈ 10 రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించగలిగామని అన్నారు. స్పేస్ ఎడ్యుకేషన్‌ను ప్రజలకు మరింత చేరువ చేయడంలో కీలక పాత్ర పోషించిన ఏ టి డి ఆర్ ఎల్ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచన, ఆధారాలపై ఆధారపడి నిర్ణయాలు తీసుకునే సంస్కృతిని పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మన యువత నక్షత్రాలను కేవలం వీక్షి ంచడానికే కాకుండా, వాటిని చేరుకునే లక్ష ్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా ఏటిడిఆర్ఎల్ వ్యవస్థాపకుడు, మోడల్ రాకెట్ ‘రుద్రమ’ రూపకర్త శశాంక్ భూపతి మాట్లాడుతూ రాకెట్ ప్రయోగ విజన్‌కు అందించిన ప్రోత్సాహానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇది కేవలం సైన్స్ డే కార్యక్రమం మాత్రమే కాదని, భవిష్యత్ అంతరిక్ష ఎకోసిస్టమ్ నిర్మాణానికి దారితీసే దిశగా ప్రారంభమైన ఉద్యమమని పేర్కొన్నారు.వచ్చే 50-100 సంవత్సరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగుతున్నామని, ఈ రోజు చేసే ప్రతి చిన్న ప్రయత్నం ఒక గొప్ప ఆలోచనకు విత్తనమవుతుందని తెలిపారు.

## కాళోజీ కళాక్షేత్రం లో జాతీయ సైన్స్ దినోత్సవ సెమినాం

**ఫిబ్రవరి 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:శనివారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో ఖగోళ శాస్త్రం, అంతరిక్ష ఆవిష్కరణలు, ఏటిడిఆర్ఎల్ రూపొందించిన రుద్రమ మోడల్ రాకెట్ ప్రయోగం తదితర అంశాలపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమం వరంగల్‌కు గర్వకారణమని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సభకు ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి కడియం, జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్ పాయ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, విద్యా మరియు విజ్ఞానం ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు సహా అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధి కోసం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.మార్చి 10 లేదా 11 తేదీల్లో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ జిల్లా పర్యటనకు రానున్నారని వెల్లడించారు. హంటర్ రోడ్డులోని రీజినల్ సైన్స్ సెంటర్ పునరుద్ధరణపై ప్రత్యేక సమీక్ష నిర్వహించి, సుమారు రూ.10-12 కోట్ల వ్యయంతో ఆధునీకరణ చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. మంత్రి రెండు రోజుల పాటు జిల్లాలోనే ఉండి ఆసుపత్రులు, సైన్స్ సెంటర్, విద్యాసంస్థల అభివృద్ధిపై సమగ్ర సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు విజ్ఞానం చేరువ చేసే కార్యక్రమాలు నిర్వహించడం శ్లాఘనీయమని, భవిష్యత్ భారతదేశాన్ని నిర్మించేది విద్యార్థులేనని ఎమ్మెల్యే నాయిని అన్నారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి ఈసీ మెంబర్ ఈవీ శ్రీనివాస్ రావు, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈ ఈ భీమ్ రావు, ఏటిడిఆర్ఎల్ బృందం ప్రతినిధులు పాల్గొన్నారు. నగరవాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బాదితుడికి ఆర్థిక సహాయం

**ఫిబ్రవరి 28, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**



:జిల్లాకు చెందిన సేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమం ద్వారా బాధితుడు కుడికాల వేణు ప్రసాద్ కు 15000 వేల రూపాయల (అక్షరాల పదిహేను వేల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందించినట్లు సంస్థ వ్యవస్థాపకుడు జూపాక రత్న ప్రణయ్ ప్రదాన కార్యదర్శి అయిత ఉషాభాస్కర్ తెలిపారు. ఆరేపల్లి ఎన్ ఎస్ఆర్ అపోలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న లేబర్ కాలనీకి చెందిన కుడికాల వేణు ప్రసాద్ తలలో రక్తం గడ్డకట్టడంతో హాస్పిటల్ లో చేర్పించారు. ఆపరేషన్ కొరకు దాదాపు 20 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పారని బాదితుడి భార్య ఝాన్సీ సంస్థకు తెలపడంతో దాతల సహకారంతో ఈరోజు హాస్పిటల్ కి వెళ్ళి 15000 వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కుమ్మరి బాబురాజ్, ఉపాధ్యక్షుడు గండి ఆనందం కోశాధికారి దూలం సందీప్ కమిటీ సభ్యులు అల్లం నాగరాజారెడ్డి, రోకుల లక్షీ ్మ జగన్ సాయిరామ్ రెడ్డి,విజయ్ కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మర మల్లన్న జాతర ఘటనపై నీరుకుళ్ళలో భారీ నిరసన ర్యాలీ

**ఆత్మకూర్, ప్రభాతవార్త ఫిబ్రవరి 28**

:కుమ్మర మల్లన్న జాతరలో రెండు నెలల పసికందు మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేస్తూ ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో కుల సంఘాలు, మహిళా సంఘాలు, యువజన సంఘాలు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.గ్రామంలో కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టి చిన్నారి మృతికి న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఘటనకు బాధ్యులపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని వెంటనే అరెస్టులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నీరుకుళ్ళ సెంటర్‌లో చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. పోలీసులు సంఘటనపై సమగ్ర విచారణ చేపట్టి నిజాలను బయటపెట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.టీ ఆర్ ఎస్ వి వి జిల్లా నాయకుడు అర్షం మధుకర్ మాట్లాడుతూ, చిన్నారి మృతికి కారణమైన వారిని ఎవరైనా సరే వదిలిపెట్టకూడదని అన్నారు. ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే అరెస్టులు చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు.సామాజిక వేత్త మేడ ప్రవీణ్ ..మాట్లాడుతూ, ప్రజాస్వామ్యవాదులు, మేధావులు ఈ ఘటనపై స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పూలే ఉత్సవ కమిటీ అధ్యక్షులు పిట్టల రాజమౌళి,మాజీ సర్పంచ్ అర్షం బలరాం, రజక సంఘం నాయకులు దురిశెట్టి రాంబాబు ,శ్రావణ్, మాల మహానాడు నాయకులు పసుల లక్షీ ్మనారాయణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల రాజు, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు బలవత్తుల రాజు టిఆర్ఎస్ విద్యార్థి విభాగం జిల్లా నాయకులు అర్షం మధుకర్, పోనుగోటి సత్యనారాయణ మరియు వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

